తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 144, పేజీలు : 10+4 వెల : 6.50



Lalithaa
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

Lalithaa
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్



Lalithaa

## వజ్రాభరణాల వేడుక!


అన్ని షోరూంలలో

క్యారెట్‌కు
రూ.4000 తగ్గింపు
రూ.62000 రూ.58000

V.A. గ్రాముకు రూ.1500 మాత్రమే
ఈ సదావకాశం కొన్ని రోజులు మాత్రమే!

తయారీధరకే వజ్రాభరణాలు

మార్కెట్‌లోని ఇతర షోరూంలతో మా డిజైన్లను, ధరలను పోల్చిచూస్తే సంభ్రమాశ్చర్యానికి గురవుతారు! మునుపెన్నడూ చూడనిస్థాయిలో విస్తృతశ్రేణి వజ్రాభరణాల కలెక్షన్లు. హారం, నెక్లెస్, చోకర్లు, గాజులు, జుమ్కీలు, ఉంగరాలు.. ఇంకా ఎన్నెన్నో ప్రత్యేకమైన డిజైన్లు.



మా ధరలతో చెక్ చేయండి!
లలితాలో మార్కెట్‌లో కంటే క్యారెట్‌కు అతి తక్కువ ధర. ఇతర షోరూం మాదిరిగా తరుగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు. V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

### నాణ్యత సర్టిఫికెట్
షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

### కలర్ & క్లారిటీ
E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటీ వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

### ఎక్స్ఛేంజ్ పాలసి
వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్
బంగారం • వజ్రం • వెండి

KIRAN'S LIFE STORY
https://youtu.be/YxLdltxfQN4

# బంగారు నగలు కొనే విధానంలో మార్పు రావాలి!

మీరు కష్టపడి సంపాదించిన డబ్బుతో నగలు కొంటున్నారు. అందువల్ల తగిన సమయం కేటాయించి కొనండి.
లలితా జ్యువెల్లరిలో ఎస్టిమేట్ స్లిప్ మరియు మొబైల్ ఫోటో తీసుకుని నాలుగైదు షోరూంలలో పోల్చి చూడండి.
ఎక్కడ తక్కువ ధరకు లభిస్తుందో అక్కడ కొనండి. అధిక తరుగుకు, అధిక ధరలకు స్వస్తి పలకండి.

**చెయిన్, గాజులు, నెక్లస్, చోకర్స్, హారం, వంకీ, ఒడ్డాణం, ఉంగరాలు, కమ్మలు,
జుమ్కీలుతో పాటు పలురకాల నగలు లక్షలాది సంఖ్యలో మా కొత్త షోరూంలలో ఉన్నాయి.**

**11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!**

## ధన వందనం

### బంగారం ధర పెరిగినా మీకే లాభం, తగ్గినా మీకే లాభం

| ఏ నగ అయినా కానీ | ఒక నెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో |
|---|---|
| **50%** తరుగు (V.A.) లేదు | **50%** బోనస్ |

చిన్న వాయిదాలు: రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000 / రూ.10000

**అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్**

### ఖర్చు లేకుండా, ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!

## 100% V.A. లేదు!

5 నుంచి 11 నెలలలోపు ఎప్పుడైనా ఈ పథకాన్ని ముగించుకుని లబ్ధి పొందొచ్చు!

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.

పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!

## 99% వెండి వస్తువులకు తరుగు లేదు!



## లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

BIS 916 హాల్‌మార్క్ | లక్షలాది డిజైన్లు!

**వైజాగ్:** 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. **విజయవాడ:** 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133.
**గాజువాక:** 10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 91333 23009. **విజయనగరం:** ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 08922-256123.
**రాజమహేంద్రవరం:** 20-25-3, కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. **భీమవరం:** సండే మార్కెట్. ఫోన్: 08816-221799.
**కాకినాడ:** 21-9-16, బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. **తిరుపతి:** 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
**గుంటూరు:** లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123. **శ్రీకాకుళం:** 8-12-8, గొర్లెవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799.
**గోపాలపట్నం:** 2-122, బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550. **అనంతపురం:** 15/340, సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
**ఒంగోలు:** 37-1-175(1), కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224405. **నరసారావుపేట:** 9-1-93, రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123.
**చిత్తూరు:** 15-359, చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 91333 23018. **అనకాపల్లి:** 14-9-5, ట్రంక్ రోడ్. ఫోన్: 0892-4226678 / 79.
**సూళ్లూరుపేట:** 12-153, జీఎన్‌టీ రోడ్. ఫోన్: 9966100553 / 0862-3243244. **గూడూరు:** 1 & 3, హాస్పిటల్ రోడ్. ఫోన్: 9966100551 / 0862-4229699.
**నెల్లూరు:** 1490, మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్. ఫోన్: 9966100556 / 0861-2314233.

**హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్-** అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040 29334505.
**సోమాజిగూడ-** 6-3-883, SBR సాక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.
**కూకట్‌పల్లి-** 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040 - 2384 2277 / 2200 / 2299.
**చందానగర్ -** 2-132, ఇన్ఫినిటి మాల్ ఫోన్: 7799775815
**నిజామాబాద్:** ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

Lalithaa®

www.lalithaajewellery.com

Customer Care
90 99 999 916

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 144, పేజీలు : 10+4 వెల : 6.50

## 2050 నాటికి 130 కోట్ల మందికి డయాబెటిస్
9లో

## ఒడిశా దుర్ఘటన.. 5గురు అధికారులపై వేటు



అమెరికన్ కాంగ్రెస్ ఉభయసభల్లో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

# విభిన్న జాతుల విశిష్ట మాలిక.. అమెరికా

### భారతీయ మూలాలున్నవారు ఇక్కడ లక్షల్లో..

### చరిత్ర సృష్టించిన కమలా హ్యారిస్

### ఉభయసభల ప్రసంగంలో ప్రధాని మోడీ

### మోడీ ప్రసంగాన్ని ఉత్సుకతతో ఆలకించి చప్పట్లు చరిచిన చట్టసభల సభ్యులు

**వాషింగ్టన్‌డిసి:** అమెరికా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విభిన్న జాతులను అక్కున చేర్చుకుని సమానత్వం పాటించిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. అమెరికా కలల్లో వారిని భాగస్వాములు చేసిందన్నారు. భారతీయ మూలాలున్న లక్షలమంది అమెరికాలో ఉన్నారని, వారిలో కొందరు ఈసభలో ఉన్నారన్నారు. నావెనుక ఉన్న వ్యక్తి కమలా హ్యారిస్ చరిత్ర సృష్టించారని అన్నారు. అమెరికా కాంగ్రెస్ ఉభయసభల నుద్దేశించి ప్రధాని మోడీ గంటసేపుపైగా ప్రసంగించారు. ఆయన భిన్నమైన అంశాలను ప్రస్తావించారు. ప్రసంగంలో అనేకసార్లు సభ్యులు లేచి నిలబడి చప్పట్లు చరిచారు. రాజకీయ నాయకులుగా విభేదాలు ఉండవచ్చని కానీ దేశానికి సంబంధించి ఒకే స్వరంతో ఉండాలన్నారు. ఆలోచనలు ≫7

## బిజెపిపై సమర శంఖారావం



# 17 విపక్షాల ఉమ్మడి పోటీ

### మహాకూటమి తొలి భేటీ నిర్ణయం

### తదుపరి సమావేశం వచ్చేనెల సిమ్లాలో

### ఆర్డినెన్స్‌పై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలన్న ఆప్

### వేర్వేరు ప్రణాళికలతో సమైక్యంగా ముందుకు: ఖర్గే

### బిజెపిని గద్దె దించడమే మా ప్రణాళిక: మమత



శుక్రవారం పాట్నాలో జరిగిన విపక్ష కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, నితీష్, లాలూ యాదవ్

**పాట్నా, జూన్ 23:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసి ఓడించి మహాకూటమి ప్రభుత్వం ఏర్పాటుదిశగా ముందుకు సాగాలని విపక్ష ఐక్యకూటమి నిర్ణయించింది. శుక్రవారం పాట్నాలో జరిగిన 17 పార్టీల అధినేతల సమావేశంలో 2024 లోక్‌సభ ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొనాలని, బిజెపిని కట్టడిచేసేందుకు అభిప్రాయభేదాలను పక్కనపెట్టాలని సూచించారు. నాలుగు గంటలపాటు జరిగిన సమావేశంలో 17 పార్టీల నాయకులు వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేసారు. సమిష్టిపోరాటానికి స్పష్టమైన ప్రణాళికతో మరోసారి కూటమి సమావేశం జరుగుతుందని, సామరస్యవాతావరణంలో సమావేశం జరిగిందని, నేతలు మంచి అభిప్రాయాలు వ్యక్తంచేసారని బీహార్‌సిఎం నితీష్‌కుమార్ పేర్కొన్నారు. 17 పార్టీలు సమష్టిగా పోరాడి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని నిర్ణ ≫7

## అర్హులకు సంక్షేమ ఫలాల కోసమే

# జగనన్న సురక్ష

### లాంఛనంగా ప్రారంభించిన సిఎం జగన్

### 'జగనన్నకు చెబుదాం'కు అనుసరణే తాజా కార్యక్రమం

### 'నవరత్నాలు' ద్వారా రూ.2.16కోట్ల మందికి లబ్ధి

### జులై1 నుంచి సురక్ష క్యాంపులు: సిఎం జగన్



శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వర్చువల్‌గా జగనన్న సురక్షను ప్రారంభిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:**అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వచ్చినట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. రేషన్ కార్డులు, పెన్షన్లు కోసమే అందించగలుగుతున్నామన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని సీఎంజగన్ లాంఛనంగా ప్రారంభించారు. వర్చువల్ పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన తరువాత ఆయన వివిధ జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, ఎంఎల్‌ఎలతో ఈ సందర్భంగా ≫7

### కడపలో పట్టపగలే దారుణం.. కత్తులతో పొడిచి

## వైఎస్సార్సీ కార్యకర్త హత్య

### భూ తగాదాలు, సెటిల్‌మెంట్లే కారణమా?

**కడప క్రైం, జూన్ 23, ప్రభాతవార్త:** ఏపీ ముఖ్యమంత్రి సొంతజిల్లా అయిన వైఎస్ఆర్ జిల్లాలో శుక్రవారం ఉదయం దారుణం చోటు చేసుకుంది. పట్టపగలే కడప నగరం సంధ్యా సర్కిల్‌లో వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన చిన్న నాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి(42)ని గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాతకంగా కత్తులతో దాడి చేసి హత్య చేశారు. ఇతను రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు. ఈ ఘటన కడపలో తీవ్ర కలకలం రేపింది. పట్టపగలే నలుగురు వ్యక్తులు విచక్షణారహితంగా కత్తులతో దాడి చేయడంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. దాడి జరుగుతున్న సమయంలో ఏమి చేయాలో తెలియక భయంతో పరుగులు తీశారు. ఇటు స్థానికులు, అటు పోలీసులను ఒక్క సారి ఉలిక్కిపడేలా చేసింది. వివరాల్లోకి వెళ్తే.. వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డి పల్లెకు చెందిన చిన్ననాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి వైసీపీ కార్యకర్తగా పని చేస్తున్నాడు. ఇతను కడప నగరంలోని మారుతీనగర్‌లో గత 12 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. శ్రీనివాసులు రెడ్డికి మరో వర్గానికి చెందిన వారితో భూ తగా దాలో మనస్పర్థలున్నాయి. ≫7

# టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

### రాష్ట్ర వ్యాప్తంగా 63.10శాతం మంది ఉత్తీర్ణత

**విజయవాడ,జూన్23, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ టెన్త్‌అడ్వాన్స్‌డ్ సప్లిమెంటీ ఫరీక్షల ఫలితాలను విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. ఈనెల రెండు నుంచి 10వ తేదీవరకు ఈ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను కేవలం 12రోజుల వ్యవధిలో విడుదల చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.87 లక్షల మంది విద్యార్ధులుసప్లిమెంటరీ పరీక్షలురాసారు. వీళ్ళలో 118588మంది విద్యార్ధులు పరీక్షలు పాసయ్యారు. ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి ఈ విషయాన్ని తెలియజేసారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత శాతం 63.10శాతంఉంది. 110210మంది బాలురు పరీక్షలు రాయగా 65372 మంది ఉత్తీర్ణులయ్యారు. 77713మంది బాలికలు పరీక్షలు రాయగా వారిలో 53216 మంది పరీక్షలు పాసయ్యారు. ఈ పరీక్షలో బాలురకంటే 9.16శాతంమంది బాలికలు అధికంగా ఉత్తీర్ణత సాధించారు. మొత్తం ఫలితాల్లో అత్యధికంగా ప్రకాశంలో 91.21శాతంఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా కృష్ణాజిల్లాలో 40.56 శాతం ఉత్తీర్ణతను సాధించారు. టెన్త్‌అడ్వాన్స్‌డ్ సప్లిమెంటీ ఫరీక్షల ఫలితాలను సంబంధిత వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

### ప్రపంచ స్థాయిలో


# పాఠశాల విద్యార్థులు

### ఇటిఎస్‌తో సర్కార్ ఒప్పందం

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ స్థాయి విద్యా విధానాన్ని(గ్లోబల్ ఎడ్యుకేషన్) ప్రభుత్వ పాఠశాలల్లోకి అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహ నరెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యారంగంలో మరో విప్లవాత్మక అడుగుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ విద్యార్ధులకు టోఫెల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంలో శిక్షణ, నిర్వహణలకు ప్రముఖ అంతరాజతీయ సంస్ద ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్(ఈటీఎస్)తో రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్ సమక్షంతో ఒప్పందం చేసుకుంది. ఈటీఎస్ తరపున సీఆరోవో లీజో సామ్ ఓమెన్, సీనియర్ డైరెక్టర్ అలాన్ డామస్ ప్రభుత్వం తరపున సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావులు ఒప్పందంపై సంతకాలు చేసారు. ఈ సందర్భంగా సీఎం జగన మాట్లాడతూ ప్రభుత్వం పేద విద్యార్ధులకు అంతర్జాతీయ స్ధాయిలో విద్యా ప్రమాణాలు అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పూర్వ ప్రాథమిక వ్యవస్ద నుంచే అనుహ్యమైన మార్పులు తీసుకుని వచ్చామన్నారు. మూడవ తరగతి నుంచి విద్యార్ధులకు సబ్జెక్ట్ టీచర్లుతో బోధన చేయిస్తున్నట్లు తెలిపారు. విద్యార్ధులకు 8వ తరగతి నుంచి ట్యాబ్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. టోఫెల్‌తో ఒప్పందంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులకు అంతర్జాతీయ స్థాయి విద్య ≫7

# ఆలయ నిర్మాణాలకు రూ.120కోట్లు

### రూ.861కోట్ల విరాళాలు, రూ.603కోట్లు బ్యాంకుల్లో డిపాజిట్లు




### శ్రీవాణి ట్రస్ట్ విరాళాలపై శ్వేతపత్రం

### తిరుమలలో టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా నూతన ఆలయాల నిర్మాణం, పాడుబడిన ఆలయాల పునరుద్ధరణ కోసం ఏర్పాటుచేసిన "శ్రీవాణిట్రస్ట్"విరాళాలు, డిపాజిట్లు, వ్యయంచేసిన నిధులవివరాలపై సమగ్రంగా శ్వేతపత్రం విడుదల చేశారు. 2019వ సంవత్సరం నుంచి గత మేనెలాఖరు వరకు శ్రీవాణి ట్రస్ట్‌కు 861 కోట్ల రూపాయలు విరాళాల రూపంలో రాగా, ఇందులో 603కోట్లు రూపాయలు బ్యాంకుల్లో డిపాజిట్లు రూపంలో ఉన్నాయి. డిపాజిట్లపై 36కోట్ల రూపాయలు వడ్డీ లభించగా ఇందులో దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణానికి 120కోట్ల రూపాయలు వ్యయం చేశారు. శ్రీవాణిట్రస్ట్ విరాళాలపై, నిధుల వ్యయంపై రూపొందించిన శ్వేత పత్రాన్ని శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాకు విడుదలచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి తీర్మానం 388 ప్రకారం దేశవ్యాప్తంగా ఎస్‌సి, బిసి, గిరిజన, మత్స్యకారుల నివాసముంటున్న ప్రాంతాల్లో నూతన ఆలయాలు నిర్మించడం, పురాతన దేవాలయాల పునరుద్ధరణ, చిన్నఆల యాల (భజన మందిరాలు)నిర్మాణానికి తోడ్పాటు అందించే ప్రధాన లక్ష్యంతో శ్రీవాణికి 10వేల రూపాయలు విరాళమిచ్చిన దాతలకు ఒకసారి విఐపి బ్రేక్ దర్శనం కల్పించాలని, 500 రూపాయలు దర్శన టిక్కెట్ వసూలు చేయా లని నిర్ణయించిందన్నారు. 2019వ సంవత్సరం నుండి ట్రస్ట్ కార్యాచరణ ప్రారంభమైందన్నారు. ఈ ఏడాది మే నెల 31వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో భక్తులు 861కోట్లు రూపాయలుపఐగా విరాళాలు అందించారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా 8.25లక్షలమంది భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. 176 పురాతన ఆలయాల పునరుద్ధరణకు 93కోట్లు రూపాయలు మంజూరు చేశామన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఒక్కొక్కటి 10 లక్షల రూపాయలతో 2,273 ఆలయాల నిర్మాణానికి ఆమో దం తెలిపామన్నారు. వీటిలో 1,953 ఆలయాలను రాష్ట్ర దేవాదా యశాఖ, 320 ఆలయాలను సమరసత సేవా ఫౌండేషన్ నిర్మిస్తున్నాయని వివరించారు.

**పూర్తి పారదర్శకంగా శ్రీవాణిట్రస్ట్ నిర్వహణ:**హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన పూర్తి పారదర్శకంగా నడుస్తోందని, శ్రీవాణిట్రస్ట్‌ను కూడా పారదర్శకంగా నిర్వహిస్తున్నామనడానికి తార్కాణమో శ్వేతపత్రం విడుదల చేయడం జరిగిందని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పష్టం చేశారు. శ్రీవాణి నిధుల వినియోగంపై సందేహాలను నివృత్తి చేసేం దుకు తాము సిద్దంగా ఉన్నామని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కొందరు స్వార్థప్రయోజనాల కోసం చేస్తున్న నిరాధర ఆరోపణలపై నమ్మ వద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఆలయాల నిర్మాణానికి ,దళారీ వ్యవ స్థను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్‌లో దర్శన విధానాన్ని ప్రారంభిం చామన్నారు. 70మంది దళారులను అరెస్టుచేసి, దళారులపై 214 కేసులు నమోదు చేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కు భక్తులుఇచ్చిన విరాళాలకు రెండు రశీదులు ఇస్తున్నామని వివరించా ≫7



## టైటాన్ అన్వేషణ విషాదాంతమే

### ఐదుగురు సాహసయాత్రికులూ మృతి

9లో





శుక్రవారం పి.గన్నవరంలో అభిమానుల మధ్య పవన్

# అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం మారాలి

### అంబాజీపేట, పి.గన్నవరంలో పవన్

### వారాహి యాత్ర కొనసాగించిన జనసేనాని

**అంబాజీపేట (పి.గన్నవరం)జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని పాలించే నాయకుడు భాధ్యతగా లేకుంటే అవినీతి, అరాచకం రాజ్యమేలుతుందని, వైసీపీ ప్రభుత్వం కళ్ళకు గంతలు కట్టుకుని పాలన సాగిస్తూ అంతా మంచే జరుగుతుందని మురిసిపోతోందని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ తీవ్రంగా విమర్శించారు. ఈ నెల 14 నుండి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో చేపట్టిన వారాహి యాత్రలోభాగంగా అంబాజీపేట నుండి పి.గన్నవరం వరకూ శుక్రవారం రోడ్‌షో నిర్వహించారు. అడుగడుగునా వీర మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా పి.గన్నవరంలో జనసేనాని పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసారు. రాష్ట్రంలో అభివృద్ధిని విస్మరించి పాలన చేసిందని, గూండాలను, రౌడీ లను పోషిస్తూ అరాచకం సృష్టిస్తోందని దుయ్యబట్టారు. అంకుశంగా గుచ్చేవాడు ≫7

వార్త

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.

-ఎసెన్‌బర్గ్

# 'వ్యయం' మూరెడు..!


శక్తికి మించిన సహాయంకానీ, సహకారం కానీ, చివరకు కార్యక్రమాలు చేయడం అంత శ్రేయస్కరంకాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వచ్చే విషయం విస్మరించకూడదు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో ఎందరో పెద్దల విషయంలో ఇది రుజువైంది. ఏదోఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ అదేపనిగా, ధ్యేయంగా ఆర్థికపరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికానీ, సంస్థకు కానీ ప్రభుత్వానికి కానీ ఏదో ఒకనాటికి చేతులెత్తకతప్పదు. దివాలాపట్టే పరిస్థితులు ఏర్పడతాయి. ఇదేమీ కొత్తవిషయం కాదు. ఎన్నో సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలాకు సంకేతం ఆస్తులు కుదువబెట్టుకోవడం, అమ్ముకోవడం. అవి కూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిణమిస్తుంది. ఒకరకంగాసమాజ బహిష్కరణకు గురైనట్లే. ఆ పరిస్థితే ప్రభుత్వానికి వస్తే ఎలాఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. అంతెందుకు పొరుగునున్న శ్రీలంక పరిస్థితి ఏమైందో ప్రత్యక్షంగా చూశాం. దేశంలో అనేక రాష్ట్రాలు ఇష్టానుసారంగా అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నాయి. కార్యక్రమాలకుహద్దూపద్దు లేకుండా వెచ్చిస్తున్నారు. ఒకదశలో అప్పు పుట్టడమే విజయం సాధించినట్లు ఉత్సవాలు చేసుకుంటున్నారు. ఒకనాడు మిగులు నిధులతో ఉన్న తెలుగు రాష్ట్రాలతోసహా దేశంలోని అనేక రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీయే యేటా వేలాది కోట్ల రూపాయలు కడుతున్న రాష్ట్రాలు లేకపోలేదు. అటు కేంద్ర ప్రభుత్వం కూడా అప్పులు తేవడంలో ఏమాత్రం వెనుకబడి లేదనే విషయం పెరుగుతున్న అప్పులు వెల్లడిస్తున్నాయి. ఆ మాటకొస్తే ప్రపంచంలోని ఎన్నోదేశాలు అప్పుల బాటలోనే పయనిస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం కోసం అప్పులు చేశారంటే అర్థం చేసుకోవచ్చు. దానికి ఒక పరిమితి ఉంటుంది. కొన్ని పరిస్థితుల్లో ఖర్చు పెరిగిపోతుంది. ముఖ్యంగా కొవిడ్ సంక్షోభ సమయంలో దేశాలు, ఆదాయాలను మించి వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా రుణభారం పెరిగిపోయింది. రెండేళ్లలో వరుసగా మూడుసార్లు కరోనా రక్కసి విజృంభించడంతో దేశీయ, అంతర్జాతీయ రుణాలు పెరిగిపోయాయి. ప్రజారోగ్య సంరక్షణ, పేదల ఆర్థిక అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు ప్రకటించడంతో వ్యయం పెరిగిపోయింది. 2019 మార్చి నాటికి రాష్ట్రాలు చెల్లించాల్సిన అప్పులు 47.86 లక్షల కోట్లు కాగా, 2022 నాటికి అవి దాదాపు 70 లక్షల కోట్లకుపైగా చేరాయి. కొన్ని రాష్ట్రాలకు అప్పులు పుట్టని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక పన్నుల మీద పన్నులు వేసి ప్రజల నడ్డివిరుస్తూనే ఉన్నారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఆర్థిక పరిస్థితి అంతగా పట్టించుకున్నట్లు కన్పించడంలేదు. అయితేమనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది మంది నిరుపేద, బడుగు, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. అందులోమరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులెవరూ దీనిని వ్యతిరేకించరు. వ్యతిరేకించలేరుకూడా. కానీ పేరుపై జరుగుతున్న దోపిడీ మాటేమిటి? వారిని చూపి దోచుకుంటున్న వందలాది కోట్లమాటేమిటి? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి అప్పుతెచ్చుకుంటున్న డబ్బులు ఇలా దుర్వినియోగం కావడంఎంతవరకు న్యాయమో పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధిశాఖ ఇప్పటికే దేశవ్యాప్తంగా కొన్ని లక్షలకోట్ల రూపాయలు వెచ్చించింది. ఏపద్దు కింద ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకుని వారిని ఆ దుర్భర పరిస్థితుల నుంచి దాటించామని అంకెలతోసహా వివరిస్తున్నారు. దేశంలో దారిద్ర్యరేఖకు దిగువనున్నవారి సంఖ్య 25 శాతానికి మించదని ఆ విభాగం స్పష్టం చేస్తున్నది. కానీ దేశవ్యాప్తంగా ఉన్న తెల్లకార్డుల సంఖ్య చూస్తే దారిద్ర్యరేఖకు దిగువనున్నవారి సంఖ్య 70శాతానికిపైగా ఉంది. అన్ని ప్రభుత్వ విభాగాలే. ఒకదానికొకదానికి పొంతన ఉండదు. ఇందులో ఏదిసత్యం, ఏది అసత్యం అన్న విషయం పాలకులకు తెలియంది కాదు. ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు దళారుల పాలైపోతున్నాయి. ఒక్క బియ్యం పథకమే కాదు. ఏ పథకాన్ని తీసుకున్నా దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. దళారుల ఆటకట్టించలేని దౌర్భాగ్య పరిస్థితి. అప్పుడప్పుడు దాడులుచేసి చర్యలుచేపడుతున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే దళారులున్నారనేది నిజం. అలా వ్యవహరిస్తే అందుకు వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ నెలనెలా వేలాదిరూపాయల ప్రజాసొమ్మును జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారులను ఏమనాలి? వారిని ప్రోత్సహించే రాజకీయ నేతలను నిందించాలి. అప్పులు తేవడంలో ఉన్న శ్రద్ధ అవి ప్రజావసరాలకు వెచ్చించడంలో చూపాలి. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు అందరూ నడుంకడితే తప్ప ఈ లక్ష్యం నెరవేరే అవకాశాలు లేవు. మాటల్లోని సంక్షేమం, చేతల్లోకి తీసుకురావాలి. ప్రజాపాలకులు అనుకునేవారు ప్రతిపైసా ప్రజలసొమ్ముకు కాపలాదారులు అనే విషయాన్ని విస్మరించరాదు.

ఒకప్పుడు మానవుడు జీవితంలో నటన వృత్తిగా తీసుకునేవాడు. ఇప్పుడు నటనే జీవితంగా జీవిస్తున్నాడు.



అక్కినేని నాగేశ్వరరావు

మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడౌతాడు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు

### బిజెపితో పొత్తు అనర్థదాయకం!

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీకలిసి పోటీచేయాలన్న ఆకాంక్షను జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యక్తపరిచారు. అయితే రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కరించడంలో జాతీయస్థాయిలో బిజెపి అనుసరిస్తున్న విధానాలు ఏకపక్షంగా, ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి. ముఖ్యంగా రాష్ట్రంవిషయంలో మొదటినుంచి బిజెపి వ్యవహారశైలి న్యాయబద్ధంగా లేదు. అవకాశవాద, లాలూచీ రాజకీయాలతో ప్రజల్లో విశ్వాసం పోగొట్టుకున్నారు. రాష్ట్రాల్లో వాళ్ల చెప్పినట్లు ఆడే కీలుబొమ్మప్రభుత్వాలు ఉండాలన్న దుర్బుద్ధి ప్రస్ఫుటం! గతంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేకహోదా విషయంలో పాచిపోయిన లడ్డు ఇచ్చారన్న వ్యాఖ్యను ప్రజలు మరిచిపోలేదు. వైకాపా ఓ కలుపు మొక్క అయితే దానిని అన్ని విధాలా కాపాడుతున్నది బిజెపి. ఈ వాస్తవం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలుసు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సమన్యాయం ఎక్కడ?

**పలువురు** రాష్ట్రప్రభుత్వ అధికారులు కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా కోర్టుధిక్కారానికి పాల్పడుతున్నారు. ఇలా అమలు చేయని సందర్భాల్లో బాధితులుమరల కోర్టుని ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విధంగాదాఖలైన పిటిషన్‌లు ఇప్పటికే నాలుగువేలు దాటిపోయాయి. కేసుల పరిష్కారం కాదు కదా అసలున్యాయస్థానం ఆదేశించినా కోర్టు వాయిదాలకు సంబంధిత అధికారులు హాజరు కావడం లేదు. ఈ విధంగా కోర్టులను లెక్కచేయనప్పుడు ఆ న్యాయస్థానాల అవసరం ఉందా? ఇదే సామాన్యులు ధిక్కరిస్తే పర్యవసానం ఈ విధంగానే ఉంటుందా? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంతరించి అరాచక పాలన సాగుతోందని చెప్పడానికి కోర్టు ధిక్కారాలే సజీవ సాక్ష్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### తునిలో విధ్వంసం సూత్రధారులెవరు?

**కాపు** ఉద్యమానికి కాకినాడ నగర శాసనసభ్యులు ఎంతగానో సహకరించారని ముద్రగడ పద్మనాభం ఇప్పుడు నర్మగర్భంగా చెప్పారు. మరి ఆనాడు తుని పట్టణంలో జరిగిన విధ్వంసం, రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైలు దహనం సూత్రధారులు, పాత్రధారులు సహకరించినవారి వివరాలు కూడా పద్మనాభం బయటపెట్టాలి. అలాగే పద్మనాభం గారిని వెనుకనుంచిప్రోత్సహించినవారు వెన్నుదన్నుగా ఎవరెవరు నిలిచారో చెబితే జనసేన కార్యకర్తలు వారిపై ఎటువంటి విమర్శలు చేయకుండా జాగ్రత్తపడతారు. పద్మనాభం ఆపై ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### దీనావస్థలో యూనివర్సిటీలు

**ఒకప్పుడు** యూనివర్సిటీలు విద్యార్థులు, ప్రొఫెసర్స్‌లతో నిండిపోయి కళకళ లాడుతుండేవి. పరిశోధనలు చేసి గొప్ప గొప్ప మేధావులు పుట్టుకొచ్చేవారు. యూనివర్సిటీలు విద్యాబండాగారాలుగా వెలసిల్లేవి. పరిశీలనాత్మకమైన లోతైన పరిశోధనలు జరిగేవి. ఒకప్పుడు యూనివర్సిటీల్లో సీటురావడమే గొప్ప అదృష్టంగా భావించేవారు. కానీ ఇప్పుడాపరిస్థితి కనపడడంలేదు. విద్యార్థులు లేక యూనివర్సిటీలు వెలవెలబోతున్నాయి. ప్రొఫెసర్స్ లేక చాలా డిపార్ట్‌మెంట్స్ మూతపబడి పరిశోధనలు కుంటుపడుతున్నాయి. ప్రభుత్వం మాత్రం యూనివర్సిటీలకు ఖాళీ అయినవీసి, రెక్టార్‌పోస్టులను భర్తీ చేస్తోంది తప్ప ఖాళీ అయిన ప్రొఫెసర్స్ పోస్టులను భర్తీచేయడంలేదు. మునుపటిలా యూనివర్సిటీలు కళకళలాడాలంటే ప్రభుత్వంవెంటనే ఖాళీ పడి ఉన్న ప్రొఫెసర్స్ పోస్టులను వెంటనే భర్తీచేయాలి. డిగ్రీఅయిన విద్యార్థులకు యూనివర్సిటీలో చదివేలా చేసి ఉపాధి కల్పించాలి.

-దస్తగిరి, సోగనూర్, కర్నూల్

### తప్పుతున్న అంచనాలు

ప్రపంచంలో ఏ దేశానికి లేని విధంగా మన దక్షిణాది రాష్ట్రాలకు ప్రకృతి ప్రసాదించిన పెద్దవరం రుతుపవనాలు. కానీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతపెరిగినా వర్షం పడడంపై పూర్తిస్థాయి అంచనాలు వెలువరించడంలో మన శాస్త్రజ్ఞులు విఫలమవుతున్నారు. మనదేశంలో దశాబ్దకాలం క్రితం ఏర్పాటైన ప్రత్యేక మాన్సూన్ మిషన్ ప్రగతి అంతంత మాత్రంగా ఉంది. ఈ మిషన్ ద్వారా పరిశోధనలు మరింత వేగంగా విస్తృతం కావడానికి అవసరమైన నిధులు, విధులతో కూడిన కార్యాచరణ చేపట్టాల్సిన అవసరంఉంది. భారతదేశం కూడా వాతావరణానికి ప్రత్యేకంగా ఇన్‌శాట్3-డి ఉపగ్రహాన్ని అందించే పరిజ్ఞానంలో సమన్వయం కొరవడటం వల్ల పూర్తిస్థాయిలో ఖచ్చితమైన ఫలితాలు రావడం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ యేడాది వాతావరణంలో మార్పులు ఊహించని స్థాయిలో ఉండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరికి గురవుతున్నారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రిటైర్మెంట్ వయసు 58 మంచిది

**ఇటీవలకాలంలో** కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఉద్యోగస్తుల రిటైర్మెంట్ వయస్సు ఏకంగా 61 సంవత్సరాలు పెంచడం మంచిదేనా? లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేకుండా బాధపడుతుంటే రిటైర్మెంట్ వయస్సు పెంచడం మంచిది కాదు. ఉన్నవాడికే పెడతాం లేనివాడికి ఏమీ వద్దు అంటే ఎలా? ఇకనైనా ఉద్యోగస్తులకు 58సంవత్సరాలు రిటైర్మెంట్ వయస్సు ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాచైతన్యమే అసలైన పరిష్కారం!

*కొందరు సంపన్నులు భారత పౌరసత్వాన్ని వదులుకొని అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనల మేరకు డబ్బులు చెల్లించి ఆ దేశ పౌరసత్వాలను తీసుకుంటున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలనుకునేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19 మధ్యకాలంలో ఏకంగా దాదాపు ఆరులక్షల అరవైవేల మంది భారతీయులు మనదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఇటీవల పార్లమెంటులో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి ప్రకటించారు. అమెరికాలో డొనాల్డ్‌ట్రంప్ కాలంలో ఆయన వ్యవహారశైలితో కొంతవరకు తగ్గినా ఇప్పుడు బైడెన్ వచ్చిన తర్వాత పుంజుకుంటున్నది. ఇక నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది.*

**దామెర్ల సాయిబాబ**

నిజం గెలిచే మాట వాస్తవమే కావొచ్చు. గెలిచేదంతా నిజమే అనుకోవడం పొరపాటే. అలాగే కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజం అని నమ్మినా, నమ్మించినా కాలం గడిచే కొద్దీ వాస్తవాలు బయటపడక తప్పదు. అందుకే గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. బంధుప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారుకాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరి నేతలకు మనసులో ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమను ఎప్పుడూ వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే జంకు, భయం ఆనాటి నేతలకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రాజకీయాలకు ప్రధాన అర్హతల్లో ఒకటి డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం, ఆ వ్యాపారం అని కాదు. ఎక్కడ లాభాలు ఉంటే అక్కడ వాలిపోతున్నారు. వ్యాపారాలే కాదు ఏకంగా రాజకీయాన్ని కూడా వ్యాపారంగా మార్చుకున్న పెద్దలు లేకపోలేదు. ఎన్నికల్లో డబ్బు వెదజల్లి గెలవడం ఆ తర్వాత అంతకు నాల్గింతలు సంపాదించుకునేందుకు ఆరాటపడుతున్నారు. కానీ ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించడమేకాదు ప్రజాస్వామ్యాన్ని కూడా ప్రశ్నార్థకం చేస్తున్నది. పూర్వం రాజులు కూడా వ్యాపారాలు చేసిన దాఖలాలు లేవు. ప్రభువులు వ్యాపారులైతే ప్రజలు బికారులు అవుతారని ఖచ్చితంగా పాలకులు వ్యాపారాల్లోకి అడుగిడరాదని చాణక్యుడుఆనాడే చంద్రగుప్తుని ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీత దాటితే ధరలు పెంచో, కల్తీకిపాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలోపెట్టే సర్వాధికారాలున్న ప్రభువులే వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతేమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఈ ఆలోచనలతోనే ఆనాటి ప్రభువులు ఎవరూ వ్యాపారం చేసేవారు కాదు. తమ ఆ స్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్ర్యం రాకముందు రాజులు, రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారాల్లోకి దిగినట్టు కన్పించదు. వారేకాదు వారి ఆ స్థానంలోని మంత్రులు కానీ సైన్యాధ్యక్షులు కానీ మరే ఇతర ఉద్యోగులు కూడా వ్యాపారాలు చేసేందుకు సాహసించేవారు కాదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులు అయిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయ విలువలు పాటించేవారు. పదవి వస్తే ఒక బాధ్యతగా భావించేవారు. ప్రజల సొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని కూడా విస్మరించేవారు కాదు. అందుకే ఎంతోమంది ప్రజాప్రతినిధులు రెండు, మూడు సార్లు కీలకమైన మంత్రిపదవులు, ముఖ్యమంత్రి పదవులు నిర్వహించినా కేంద్ర స్థాయిలో పదవులు నిర్వహించినా చివరకు తమకంటూ ఏమీ మిగిలించుకోకుండా కీర్తిని మాత్రమే మూటకట్టుకొనిపోయారు. అలాంటి నేతలు ఎందరో ఉన్నారు. జాతీయ స్థాయిలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్ నందా లాంటి మహానుభావులు ఎందరో. మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి టంగుటూరి ప్రకాశంపంతులు, దామోదరం సంజీవయ్య లాంటివారు ముందువరుసలో ఉంటారు. ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఎలాంటి ఆరోపణలకు, అవకతవకలకు అవకాశం లేకుండా అవినీతిజిడ్డు అంటకుండా నిరాడంబరంగా జీవనం సాగించిన రాజకీయనేత ప్రకాశం పంతులు. అలాగే సంజీవయ్య కూడా నిరాడంబరతకు, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా నియమించాలని హస్తినలో ఆనాటి కాంగ్రెస్ అధిష్టాన వర్గం నిర్ణయం తీసుకున్న తర్వాత కొందరు పార్టీ సీనియర్ నేతలు సంజీవయ్య ఇంటికి వెళ్లి పూరింట్లో ఉన్న ఆయనతల్లికి ఆమె కుమారుడు ముఖ్యమంత్రి అయ్యారనే సమాచారం అందించి శుభాకాంక్షలు తెలిపితే 'మా వాడికి జీతం ఏమైనా పెరుగుతుందా అని అడిగింది' ఆ మాటలతో కాంగ్రెస్ పెద్దలు విస్తుపోయారు. మనతెలుగు రాష్ట్రాలకు సంబంధించి అంతటి స్థాయికాకపోయినా వావిలాల గోపాలకృష్ణయ్య, జువ్వాడి

**ఒక్క మాట**

చొక్కారావు లాంటి వారెందరినో ఉదహరించవచ్చు. కానీ రాను రాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారాలను నియంత్రించి, అక్రమాలను నిరోధించి ప్రజలను దోపిడీకి గురి కాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలు ఉన్న ప్రజాప్రతినిధులే వ్యాపారాల్లోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందో రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమ నిబంధనలను చట్టంలో పొందుపరిచారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులో కానీ, ఏ కాంట్రాక్టులో కానీ ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కారాదని ఎన్నికల్లో పోటీ చేయకముందే వాటన్నింటిని వదులుకోవాలని నిబంధనలు విధించారు. ఆ నిబంధనలను నేటికీ కొనసాగుతున్నాయి. కానీ ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి? నిబంధనలోని లొసుగులను ఆధారంగా చేసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏమైన ఉందంటే ముందుగా అక్కడ వాలిపోయేది రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలక పదవుల్లో ఉన్న అధికారులు కూడా ఈ వ్యాపారాల్లో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా బినామీ పేర్లతోనో, సన్నిహితుల పేర్లతోనో వ్యాపారాలు నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. అదీ ఇది అనికాదు. లాభాలు అధికంగా ఉన్న వాటిని దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులను పరిశీలించండి, గ్యాస్ డీలర్‌షిప్ తీసుకోండి, కాంట్రాక్టులు చూడండి, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు, చివరకు విద్య, మద్యం వ్యాపారాల్లో కూడా భాగస్వాములు అయిపోతున్నారు. ఇక కాంట్రాక్టు విషయం పరిశీలిస్తే కన్‌స్ట్రక్షన్ కంపెనీలు ఎవరెవరివో మామూలు ప్రజలకు కూడా తెలుసు. లాభసాటిగా ఉన్న ఏ బడావ్యాపారాన్ని అయినా తీసుకుంటే అందులో పరోక్షంగా పెద్దలపాత్ర కన్పించకపోదు. వాటిలోఎలాంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేకపోతున్నారు. దేశవ్యాప్తంగా ఎవరెవరు ఏయే కాంట్రాక్టులు చేస్తున్నారో, ఎవరికి మద్యం వ్యాపారాలు ఉన్నాయి? విద్యాసంస్థలు ఎవరివి? ఎవరి పేరుమీద ఉన్నాయి? ఎవరు నడుపుకుంటున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యం.. ఈధోరణి ఇలా పెరిగిపోతే అసలు వ్యాపారస్తులు ఉంటారా? ఉంటే పోటీలో నిలబడగలుగుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? వారి అండదండలు లేకుండా కొన్ని వ్యాపారాలు నడవని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. అధికారంలో ఉన్నవారికి దక్షిణ, తాంబూలాలు సమర్పించుకొని వారి దయను సంపాదించుకొని వ్యాపారాలు నిర్వహించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పోనీ అధికారంలో ఉన్నవారి అభీష్టం మేరకు అన్ని సక్రమంగా సమకూర్చి ప్రసన్నులను చేసుకుంటే ఎన్నికల్లో ఆపార్టీ పరాజయం అయితే మరో పార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులు చుక్కలు చూడాల్సి వస్తున్నది. వ్యాపారాలకు స్వస్తిచెప్పి ఇతర ప్రాంతాలకు తరలిపోవాల్సి వస్తున్నది. దేశవ్యాప్తంగా ఈపరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. కొందరు సంపన్నులు భారత పౌరసత్వాన్ని వదులుకొని అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనల మేరకు డబ్బులు చెల్లించి ఆ దేశ పౌరసత్వాలను తీసుకుంటున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలనుకునేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19 మధ్యకాలంలో ఏకంగా దాదాపు ఆరులక్షల అరవైవేల మంది భారతీయులు మనదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఇటీవల పార్లమెంటులో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి ప్రకటించారు. అమెరికాలో డొనాల్డ్‌ట్రంప్ కాలంలో ఆయన వ్యవహారశైలితో కొంతవరకుతగ్గినా ఇప్పుడు బైడెన్ వచ్చిన తర్వాత పుంజుకుంటున్నది. ఇక నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. ఇక రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొని ఈ అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రాజకీయాల్లో డబ్బు ప్రాధాన్యత పెరిగే కొద్దీ పరిస్థితులు దిగజారిపోతున్నాయి. ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. నోటుకు ఓటు దుస్సంప్రదాయం రూపుమాపితే తప్ప ఈపరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు. అందుకు ప్రజా చైతన్యమే ఏకైక పరిష్కారం. ●

# చైనాతో అమెరికా సయోధ్య సాధ్యమేనా?

**కనుమ ఎల్లారెడ్డి**

పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే దేశాలు చైనా, అమెరికా. రెండు దేశాలు దీటైనవే. ఈ దేశాల మధ్య సయోధ్య ఏమాత్రం లేదు. అమెరికాను నిలువరించాలనే చైనా వ్యూహం. చైనా ఎన్ని ప్రయత్నాలు చేసినా అగ్రరాజ్యంతో సయోధ్య సాధ్యం కాదు. అందు నిమిత్తమే అమెరికాయే చైనాతో సంబంధాల కొరకు ముందడుగు వేసింది. చైనాతో సంబంధాలు మెరుగుపరుచుకోవడానికి నడుం కట్టింది. సమకాలీన పరిస్థితులలో, మారుతున్న పరిణామాల దృష్ట్యా అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చైనా పర్యటన చేశారు. బీజింగ్‌లో చైనా విదే శాంగ మంత్రి క్విన్‌గాంగ్‌తో భేటీఅయ్యారు. ఐదు సంవత్సరాల తరువాత చైనాలో అమెరికా విదేశాంగ మంత్రి పర్యటించడం ఇదే మొదటిసారి. రెండుదేశాల మధ్య ఉద్రిక్తతలు పొడచూపుతున్న తరుణంలో ఆయన పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎందుకంటే విశ్వంలో ఎన్నడూ లేని ఉద్రిక్తతలు రెండు దేశాల మధ్య చోటు చేసుకున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో అవి బయటపడ్డాయి. రష్యాకు చైనా అండగా ఉంటే ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా చేసింది. ఉక్రెయిన్ ఇంత మాత్రం పోరాడుతుందంటే అది అమెరికా ఇచ్చిన ఆయుధాలతోనే. చైనా మాత్రం రష్యాకు గట్టి తోడ్పాటు అందించింది. బ్లింకెన్ పర్యటనలో ఏ అంశం చర్చకు వచ్చింది తెలియరాలేదు. కీలక అంశాలు ఏవీ చర్చించలేదు. అంత నవ్వుతూ కరచాలనంతోనే సాగింది. ఇదిలా ఉండగా అమెరికా అధ్యక్షుడు బైడెన్ మాట్లాడుతూ త్వరలో జిన్‌పింగ్‌ను కలుస్తానని, తమ మధ్యనున్న ఉద్రిక్తతలు తగ్గించుకోవడానికి సామరస్యం చోటు చేసుకోవడానికి చైనా అధ్యక్షుడిని కలుస్తానని చెప్పడంగమనార్హం. ఈ విషయంలో జిన్‌పింగ్ పెదవి విప్పకపోవడం ఆశ్చర్యం. ఎందుకంటే అమెరికా ఒక బెలూన్‌ను ప్రదర్శించింది. బెలూన్ గురించి చైనాకు అంతగా తెలియదని, దాని వలన ఎటువంటి ఉద్రిక్తతలు కాని యుద్ధ పరిణామాలుకాని జరగవని బైడెన్‌చెప్పారు. ఈ బెలూన్ విషయంపై పూర్తి అవగాహన జిన్‌పింగ్‌కు కల్పిస్తానని బైడెన్ చెప్పారు. ఇటీవల కాలంలోనే కాక సాధారణంగా కూడా చైనా, అమెరికాల మధ్య అనేక అంశాలలో వైరం పెరిగింది. రెండు దేశాలు ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్య దేశాలు. సమావేశంలో ఒకరి ముఖాలు ఒకరు చూసుకోవాల్సిందే. ఇక్కడ ప్రతిపాదన బైడెన్ తెచ్చాడుకనుక ఇద్దరూ కలుసుకొని శాంతి వాతా వరణంలోచర్చలు ఫలించాలని కోరుకుందాం. ఈ రెండు దేశాలు ఒకవేళ ఏకమైతే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మరోమలుపు తిరుగుతుంది. అప్పుడు రష్యా, ఉత్తరకొరియాతో సఖ్యతతో మసలుకోవచ్చు. అంతర్జాతీయంగా ఎప్పుడు, ఏ పరిస్థితులు పొడచూపుతా యో చెప్పడంకష్టం. చైనా అమెరికా కలిస్తే అది ఓచరిత్ర అవుతుంది. అయితే రెండుదేశాలు ఒక నిబద్ధతతో ఉండాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలని ఈ రెండు దేశాలు ఒక శాంతి సమావేశం ఏర్పాటుచేస్తే, ఆ శాంతి సమావేశంలోని నిబంధనలు రష్యా, ఉక్రెయిన్ ఒప్పుకోవాలి. అమెరికా నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లో రష్యా ఒప్పుకోదు. ఏమైనా నచ్చచెపితే చైనా చెప్పాలి. లేదా భారత్ చెప్పాలి. అప్పుడే యుద్ధం ఒక ముగింపు దశకు వస్తుంది. ●

# ఫీజుల దోపిడీని నియంత్రించలేరా?

**జివ్వాజి దిలీప్ సాహూ**

మనదేశంలో మొదటి నుండి విద్యకు అధిక ప్రాధాన్యం ఉండేది. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ప్రపంచ అవసరాలకు అనుగుణంగా, ప్రపంచంలో విద్య తన రూపాన్ని మార్చుకుంటూ కొత్తపుంతలు తొక్కతూ వచ్చింది. రోజురోజుకూ కంప్యూటర్ మీద ఆధారపడి బతకడం పెరిగిపోయి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల అవసరం పెరిగిపోయింది. దానికి అనుగుణంగానే ఇంజినీరింగ్ విద్య ప్రాముఖ్యం పెరిగిపోయి అందులోనూ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌కి మరింత ప్రాముఖ్యత పెరిగింది. అందుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందించే ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఆనాడు దేశంలో, రాష్ట్రంలో ఒకటి రెండు మాత్రమే ఇంజినీరింగ్ కళాశాలలు ఉండేవి. సామాన్యులు బీద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యను అందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వాలు ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేశారు. అయితే ఒక దశలో ప్రపంచ అవసరాలకు అనుగుణంగా కావలసిన సంఖ్యలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు ఇంజినీర్లను అందించలేకపోయాయి. ఆ సమయంలో సాధ్యమైనంత ఎక్కువ మందికి ఇంజినీరింగ్ విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో నాటి ప్రభుత్వం కొంత మంది పేరు మోసిన వ్యక్తులు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసేలా ఆలోచనను చేసింది. అదే అదునుగా ఆ ఆలోచనతోనే ఉన్న కొంత మంది పెద్ద మనుషులు ప్రైవేట్ కళాశాలలను నడిపిస్తాం అని ప్రభుత్వాన్ని సంప్రదించారు. ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలలకు వెంటనే అనుమతులు మంజూరు చేసింది. అలా ఇంజినీరింగ్ కళాశాలలు ఒక్కొక్క వృత్తాంతంతో ఏర్పటినప్పటికీ చివరికి ఇంజినీరింగ్ విద్యను అయితే అందిస్తాయి అనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అయితే ఇప్పటికీ ఇంజినీరింగ్ విద్య కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమైంది. ఆ తర్వాత ఏర్పడిన ప్రభుత్వాలు చిట్టచివరి వ్యక్తి వరకు విద్య, వైద్యం, గృహం, చదువుకోవాలనుకున్న ప్రతి విద్యార్థికి ఇంజినీరింగ్ విద్యను అందించాలనే లక్ష్యంతో వై.ఎస్ రాజశేఖరరెడ్డి ఆనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం కారణంగా లక్షలాది మంది బిసి, మైనారిటీ విద్యార్థులు, ఈబిసి విద్యార్థులు కూడా ఇంజినీరింగ్ విద్యను చదువుకోగలిగారు. ప్రపంచ అభివృద్ధిలో తమ పాత్రను పోషించే విధంగా ఈ పథకంతోసాధ్యపడింది. పాఠశాలకు వెళ్లి, నల్లపలకలను సైతం తాకలేమనుకున్న లక్షలాది మంది తమ చేతులతో కంప్యూటర్ స్క్రీన్‌లను తాకగలిగారు. ఊరి పొలిమేరలు సైతం దాటని చాలా మంది కుటుంబాల నుండి కూడా విద్యార్థులు హైటెక్‌సిటీ, సైబర్‌టవర్స్, అమెరికా, లండన్ వరకు వెళ్లగలిగారు. ఈ విషయాన్ని ఆసరాగా తీసుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో యాజమాన్యాల ధనార్జన ఆశల కారణంగా వందల కొద్ది ఇంజినీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి విద్యావ్యాపారానికి, ఇంజినీరింగ్ విద్యను అంగట్లో సరుకుగా మార్చాయి. అయినా కూడా నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందక విద్యార్థులు సతమతమవుతున్నా, విద్యా వ్యాపారం



కారణంగా ఇంజినీరింగ్ విద్యను భ్రష్టుపట్టించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల పేరుతో ఫేక్ ఆఫర్ లెటర్లను చూపిస్తూ రోజురోజుకు ఇంజినీరింగ్ విద్యపై మోజును పెంచేశారు. మొదట ప్రభుత్వం ఇచ్చే 35వేల రూపాయలకే ఇంజినీరింగ్ విద్యను బోధిస్తాం అని హామీలు ఇచ్చి, రానురాను తమకు 35వేలు సరిపోవట్లేదు అని ప్రభుత్వాలను శాసించేస్థాయికి యాజమాన్యాలు ఎదిగాయి. అంతే కాకుండా దాదాపు 40 కళాశాలలు అటానమస్ కళాశాలలుగా ఏర్పడ్డాయి. అంతేకాకుండా యాజమాన్యాలు గ్రూపులుగా విడిపోయి ఒక్కొక్క గ్రూపు ఒక్కొక్క రాజకీయపార్టీతో బంధుత్వాలు ఏర్పాటు చేసుకొని ఇంజినీరింగ్ కళాశాల దోపిడీని బి కేటగిరి సీట్ల దందాను అధికారికంగా చేయడం మొదలుపెట్టడం పట్ల రాష్ట్ర ప్రజానీకం విద్యార్థిలోకం తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు. ఒక్కో కళాశాలలో దాదాపు వెయ్యిసీట్లుంటే 300సీట్లు బి కేటగిరి పరిధిలోకి వస్తాయి. ఒక్కొక్క సీటును 10 లక్షల నుండి 20 లక్షల వరకు అమ్మితే ఒక్కో కళాశాలలో 30కోట్ల నుండి 60కోట్ల వరకు అక్రమంగా సంపాదిస్తున్నారు. కనీసం బి కేటగిరి నోటిఫికేషన్ వచ్చేవరకు కూడా ఈవ్యాపారాన్ని ఆపరు. చివరికి ప్రభుత్వాలను శాసించి, తమ కళాశాలలను ఫీజులను 35వేల నుంచి రెండు లక్షల 90వేల వరకు పెంచుకొనే స్థాయికి ఎదిగాయి. దీనికి ప్రతిఫలంగా ప్రభుత్వాలు కూడా ఒక దశలో యాజమాన్యాలతో తమ గొంతెమ్మ కోరికలను తీర్చుకునేవారు. ఇలాయాజమాన్యాలు, ప్రభుత్వాలు కలిసి ఇంజినీరింగ్ విద్యను అంగట్లో సరుకుగామార్చాయి. అయితే ఇక్కడ ప్రభుత్వం మీద కూడా అధిక ఆర్థికభారం పడడం లేదు. అదనంగా మళ్లీ విద్యార్థులపైనే అధిక ఫీజు భారంపడింది. ఈ రకంగా నాడు ఎన్నో ఉన్నత ఆశలతో ఏర్పాటు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడిచారు. అదే విధంగా నాడు ఎన్నో ఉన్నత ఆశయాలతో ఏర్పాటు చేసిన ఇంజినీరింగ్ కళాశాలలను మనీ కలెక్షన్ కేంద్రాలుగా తయారు చేశారు. యాజమాన్యాల ధనార్జన కారణంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న లక్షల మంది విద్యార్థుల జీవితాల్లో ఇంజినీరింగ్ విద్యకలగానేమిగిలింది. ఈ దోపిడీ చాలదన్నట్లు కొన్ని ఇంజినీరింగ్ కళాశాలల్లో మేము నాణ్యమైన విద్యను అందిస్తున్నామని భ్రమలను కల్పించి విద్యా వ్యాపారాన్ని అధికారికం చేశాయి. ఒక్కొక్క ఇంజినీరింగ్ కళాశాలలో ఒక్కో సిఎస్‌ఈ సీటు 10 లక్షలకు అమ్ముకోవడం ప్రారంభించారు. అటువంటి సీట్లు ఇంజినీరింగ్ కళాశాలలో 110 నుంచి 200 వరకు ఉన్నాయి. అటానమస్ పేరుతో అడ్మిషన్లు చేసుకొని తదనంతరం అటెండెన్స్ పేరుమీద, ఇంటర్నల్ మార్కుల పేరుతో ఒక్కో విద్యార్థి దగ్గర లక్షల రూపాయలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అయితే ఒక్కపక్క కళాశాలకు వెళ్లినా, వెళ్లకపోయినా అటెండెన్స్ వస్తుంది. మార్కులు వస్తాయనే ఆశతో కొంత మంది విద్యార్థుల కారణంగా ఇంజినీరింగ్ విద్యను అందలమెక్కించారు. ఇవి చాలవన్నట్లు ఇప్పుడు విద్యావ్యాపారానికి ఇంజినీరింగ్ యాజమాన్యాలు మరొక కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. అవే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు అనుమతులు లేకుండానే వేలకొద్ది అడ్మిషన్లు చేయడం, తర్వాత ప్రభుత్వాన్ని మేనేజ్ చేయడం, ఆ తర్వాత కోర్టులను ఆశ్రయించి అనుమతులు తెచ్చుకోవడం రొటీన్‌గా మారిపోయింది. ప్రభుత్వం ఇకనైనా ఇంజినీరింగ్ కళాశాలల అనుమతులు మంజూరు చేసేటప్పుడు యూజీసీ నేరుగా అనుమతులు ఇవ్వకుండా స్థానికంగా అఫ్లియేషన్ ఇస్తున్నటువంటి విశ్వవిద్యాలయ అధికారులతో చర్చించి, తమ దగ్గర ఉన్నటువంటి ప్రొఫెసర్ల ర్యాటిఫికేషన్ రిపోర్టులను, ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ రిపోర్టును చూసి సంబంధిత విశ్వవిద్యాలయ అధికారులతో చర్చిం చిన తర్వాతనే అనుమతులు మంజూరు చేయాలి. ●



## సిఎం జగన్‌ను కలుసుకున్న యుపిఎస్‌పి(సిఎస్‌ఇ)-2022 ర్యాంకర్లు

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి చెందిన 17 మంది యూపీఎస్‌పీ(సీఎస్‌ఈ)-2022 ర్యాంకర్లు శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు.వారిని ఆయన అభినందించి, భవిష్యత్తులో మంచి అధికారులుగా రాణించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.వారి కుటుంబ నేపథ్యాలను తెలుసుకున్నారు. వారి తల్లిదండ్రులను, సంరక్షకులను అభినందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలన్నారు. మంచి పరిపాలనలో భాగస్వాములై ప్రజా పాలనలో తమదైన ముద్ర వేయాలని ర్యాంకర్లను సీఎం జగన్ కోరారు. మీరంతా సామాన్య మధ్యతరగతి వర్గాల కుటుంబాలనుంచి రావడం సంతోషంగా ఉందన్నారు.మీ తరువాత తరం వారిని చదువులో ఉత్తేజితులను చేసేందుకు కృషి చేయాలని కోరారు. సివిల్ సర్వీసుల్లో సాధించడం వెనుక పూర్తి పరిశ్రమ ఉండాలన్నారు.మన రాష్ట్రం నుంచి సివిల్ సర్వీస్సుల్లో అత్యధికంగా అభ్యర్థులు మంచి ఫలితాలను సాధిస్తు న్నారన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులందరికి మంచి భవిష్యత్తును ఇచ్చేందుకు చర్యలు తీసుకుందన్నారు.విద్యారంగంలో మంచి సంస్కరణలను తీసుకుని వచ్చినట్లు వివరించారు.

జీవీఎస్ పవన్ దత్తా(తిరుపతి), ఎం.శ్రీప్రణవ్(గుంటూరు), ఎల్.అంబికా జైన్(కర్నూలు), హాబీ బుల్లా (కర్నూలు),సాహిత్య కేపీఎస్(వైజాగ్), బి.ఉమామహేశ్వరరెడ్డి(కదిరి), పి.విష్ణువర్ధ న్‌రెడ్డి (విజయవాడ), వి.లక్ష్మీసుజాత (మార్టూరు), బి.వినూత్న (ఒంగోలు), సీ.సమీర్ రాజా(ఆదోని), ఆర్.నవీన్‌చక్రవర్తి(తాళ్ళ చెరువు),వైయుఎస్‌ఎల్ రమణి( ఎదరాడ), టి,హేమంత్(చిలకలూరిపేట),పి.భార్గవ్(విజయనగరం), కె.శ్రీకాంత్‌రెడ్డి (శిరిగిరి పాడు), ఎం.సుజిత్ సంపత్(నందిగామ), ఎన్.కృపాకర్(కడప) సీఎం జగన్‌ను కలుసుకున్నారు.వారందరికి సీఎం జగన్ ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తామని తెలిపినట్లు సమాచారం.

## పవన్ రాజకీయ నాయకుడు కాలేడు: సజ్జల



**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేననాయకుడు ఓ సినిమా నటుడు మాత్రమేనని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణుడు అన్నారు.ఆయన తనకు తానుగా ప్రకటించుకున్నంత మాత్రాన ఎప్పటికి రాజకీయ నాయకుడు కాలేడన్నారు. పవన్‌లో రాజకీయ నాయకుని లక్షణాలుంటే ఎవ్వరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను అందులో ఏమీ రాసారో,తాను ఏమీ మాట్లాడు తున్నాడో తెలియకుండా వ్యవహరించడనారు.వారాహి యాత్రలో ప్రభుత్వంపై విరుచుకుపడుతొన్న జనసేన నాయకుడు పవన్‌పై సజ్జల తీవ్రస్థాయిలో స్పందించారు.శుక్రవారం ఆయన వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనంత అభివృద్ధి రాష్ట్రంలో జరుగుతం దన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమం కింద గవరె న్స్‌ను ప్రజలకు తీసుకుని వెళ్ళే ప్రయత్నం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో అభివృద్దే జరగలేదన్నట్లుగా పవన్ మాట్లాడుతున్నారన్నారు.అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని లబ్దిదారులకు కూడా పథకాలు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. టిడిపికి ఎప్పుడు ఇలాంటి ఆలోచనే చేయలేదని విమర్శించారు.చిత్తశుద్ధితో ఉండటంవల్లే ఇలాంటి ఆలోచన ముఖ్యమంత్రిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమమే చంద్రబాబుకు, పవన్ కల్యాణ్‌కు మింగుడు పడటం లేదన్నారు. గడప,గడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని ఎమ్మెల్యేలు ఆస్వాదిస్తున్నారన్నారు.



మాజీ ఎంఎల్‌ఏ ఎస్సీవీని, అనుచరులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుధీర్‌రెడ్డి

## మారుతున్న శ్రీకాళహస్తి రాజకీయ ముఖచిత్రం

### ఏకమౌతున్న 'దేశం' వర్గాలు

**శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి రాజకీయ చిత్ర ముఖ చిత్రం మారుతుంది. నాలుగేళ్ళ పాటు అధికార పార్టీకి ఎదురు లేకుండా పరిపాలన సాగింది. అయితే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు పావులు కదిపారు. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పార్టీ వర్గాలను సమ న్వయం చేసి అందరిని ఏక తాటిపై నడిపించగల నాయకుడు అందరితో కలగలపుగా వ్యవహరించే తీరుకలిగిన నాయకుడు మాజీ ఎంఎల్‌ఏ ఎస్‌సివి నాయుడు పార్టీలోకి ఆహ్వానించారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి,సత్యవేడు, సూళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో పట్టు ఉన్న ఎస్‌సివి నాయుడును పార్టీలో చేరటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎస్‌సివి నాయుడు 2019 వరకు తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారు.కానీ ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో విభేదించారు.ఈ అవకాశాన్ని వైకాపా నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గుర్తించి జగన్ సమక్షంలో పార్టీలో చేర్చుకున్నారు. అయితే సేవలను వినియోగించుకున్నారు.కానీ తరువాత పట్టించుకోలేదనే అసంతృప్తి చోటు చేసుకుంది.ఈ నేపధ్యంలో తెలుగుదేశం పార్టీలో చేర్చుకోవాలని పార్టీ వర్గాలు భావించాయి. శుక్రవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు, తెలుగురైతు నాయకుడు రెడ్డివారి గురువారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతి నాయుడు,ధనంజయులు నాయుడులు ఎస్‌సివి నాయుడు ఇంటికి వెళ్ళి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఎస్‌సివి నాయుడు రాజకీయ గమనం:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రాజకీయాల్లో తమదంటూ ఓ స్టైల్ ఉంది. అందరికి అందుబాటులో ఉంటూ ఎంతటి క్లిష్ట సమస్య అయినా పరిష్కరించగల ఎస్‌సివి నాయుడుకు తనదంటూ ఓ వర్గం ఉంది. నియోజకవర్గంలో మంచిపేరు ఉంది, ఆయన 1983లో తెలుగుదేశం పార్టీలో చేరారు.శ్రీకాళహస్తి పర్యటనకు ఎన్‌టిఆర్ వచ్చినపుడు నియోజకవర్గంలోని నాయకులు ముందుకు రాక పోగా అప్పటి విద్యార్థి దశలో ఉన్న ఎస్‌సివి నాయుడు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రత్యేక ట్రాక్టర్లు ఏర్పాటు చేసి జన సమీకరణ జరిపించారు. తరువాత పార్టీలో ఉంటూ మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సమకాలికుడుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో తనదంటూ శైలిలో వ్యవహారించే వారు. మూడు నియోజకవర్గాల్లో తమ వర్గాలను అభిమానులను సంపాదించుకున్నారు. తెలుగుగంగ ద్వారా సత్యవేడు నియోజకవర్గంలోని రైతులకు సాగునీరందించేందుకు పంట కాలువలు తవ్వించి రైతులకు అతి సన్నిహితమయ్యారు. శాసనసభ్యుడుగా ఐదేళ్ళ పాటు జనంతో మమేకమై సమస్యల పరిష్కారంలో కృషి చేసారు. నేటి రాజీవ్‌నగర్ నిర్మాణం ఎస్‌సివి నాయుడు హయాంలోనిదే. ఇలా తెలుగుదేశం పార్టీలో తమకంటూ ప్రత్యేక అభిమానులను సంపాదించుకున్నారు.

**మారుతున్న రాజకీయ పరిస్థితిలో..** మారుతున్న రాజకీయ పరిస్థితిలో 2003లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్టును ఆశించారు.కానీ 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించకపోగా ప్రతి పక్షమైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ చింతామోహన్ కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్టు ఇప్పించారు. ఆ పార్టీ టిక్కెట్టుపై పోటీ చేసి గెలిచారు. తరువాత 2009లో మళ్ళీ కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్టుపై పోటీ చేయగా తెలుగుదేశం పార్టీ నాయకుడు బొజ్జలగోపాలకృష్ణారెడ్డి చేతిలో ఓడిపోయారు.తరువాత 2014లో తన రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా సన్నిహితుల సూచనలతో తెలుగుదేశం పార్టీలో చేరారు.2019లో చివరి వరకు ఈ సారి పార్టీ టిక్కెట్టు నీకే అంటూ పార్టీ అధినేత ఊరించినప్పటికి వివిధ కారణాలతో బొజ్జల కుటుంబానికే అవకాశం కల్పించక తప్పలేదు.కానీ చంద్రబాబునాయుడు ఇరువర్గాలను సమన్వయం చేసి ఉంటే అసంతృప్తి ఉండేది కాదు. కానీ అలా చేయలేదు.ఏకపక్షంగా వ్యవహారించటంతో అలక వహించారు.ఈ అవకాశాన్ని వైకాపా అనుకూలంగా మలచుకున్నారు.ప్రస్తుతం మాతృ సంస్థలోకి వెళ్ళటానికి నిర్ణయించు కున్నారు. అందరితో సమన్వయంతో సమయస్ఫూర్తితో వ్యవహరించే ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. దాంతో తిరుపతిజిల్లాలోని తూర్పు మండలాల్లో అధికార పార్టీకి గడ్డుకాలం తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు.

## కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో చిరుతల భయం!

### దశాబ్దకాలంగా తరచూ భక్తులపై దాడులు

### కనీస జాగ్రత్తలు దిశగా కనిపించని చర్యలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఇప్పుడు, అప్పుడు కాదు....తరచుగా దశాబ్ధకాలంగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులపై చిరుతపులులు దాడులు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. కరోనా వైరస్ వ్యాప్తి..లాక్‌డౌన్ సమయంలో ఏకంగా చిరుతపులులు,ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు వంటివి తిరుమలకొండపై రోడ్లపై, ఘాట్‌రోడ్లపై సంచారం చేసి స్థానికులను భయభ్రాంతులు చేశాయి. మళ్ళీ తాజాగా గురువారం రాత్రి తిరుమల అలిపిరి నడకమార్గంలో 7వ మైలువద్ద అటవీప్రాంతాన్ని ఆనుకునే ఉన్న చోట చిరుతపులి రాత్రి మూడేళ్ళబాలుడు కౌశిక్‌ను నోటకరుచుకుని ఎత్తుకెళ్ళడం, స్థానికులు, పోలీసులు రాళ్ళ దాడితో అదృష్టవశాత్తు బాలుడ్ని గాయపరచి వదలిపెట్టడం తెలిసిందే. ఏకంగా మొదటిఘాట్‌కు ఆనుకునే ఉన్న 7వ మైలు ప్రాంతంలో చిరుతపులి రావడంతో నడకభక్తులు పరుగులుతీశారు. భయభ్రాంతులకు గురయ్యారు. ఒక్కసారిగా ఈ ఘటనతో ఆ ప్రాంతమంతా ఆందోళనకరంగా మారింది. తిరుమల శేషాచలం అటవీప్రాంతాన్ని ఆనుకునే అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాలు ఉన్నాయి. ఒక మొదటి,రెండవ ఘాట్‌రోడ్లు చాలావరకు అటవీప్రాంతంలోనే ముడిపడిఉన్నాయి. ఈ నేపధ్యంలో తరచూ ఘాట్‌రోడ్లపై వెళ్ళే ద్విచక్రవాహనదారులను వెంబడించి దాడిచేసి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. రెండేళ్ళ క్రిందట రెండోఘాట్‌లో చివరిమలుపు వద్ద తిరుమలకు చెందిన ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు ద్విచక్రవాహనంలో వెళుతుండగా వెంబడించి దాడిచేసిన ఘటన గుర్తుఉంది. అలాగే శ్రీవారి మెట్టు మార్గంలో ఏకంగా బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. మొదటిఘాట్‌లో మోకాళ్ళపర్వతం సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలో నడకదారిలో వస్తున్న భక్తులపై గత ఏడాది దాడికి ప్రయత్నించి వాహనాల రాకతో పరుగులు తీసింది. తాజాగా 7వమైలు వద్ద చిరుతపులి బాలుడ్ని నోటకంచుకుని తీసుకెళ్ళి ,గాయపరిచింది. ఈ సంఘటనతో తిరుమలకు వచ్చే భక్తులకు చిరుతల భయం పట్టుకుంది. శేషాచలం అటవీప్రాంతంలో గత ఏడాది వరకు దాదాపు 200వరకు చిరుతపులులు ఉన్నట్లు వాటి పాదాల అడుగుల ద్వారా అటవీశాఖ గణన చేసింది. ఏడాదికేడాది చిరుతల సంఖ్య పెరుగుతోంది. దీనికితగ్గట్లు ఇటీవల వర్షాలు కూడా కురిశాయి. ఆహారం కోసం అడవిలో దారితప్పి నడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై వస్తుంటాయని, ఆ సమయంలో మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని, అక్కడక్కడా ఇద్దరు ముగ్గురు వస్తుంటే దాడిచేస్తున్నాయనేది టిటిడి అధికారుల, అటవీశాఖ వర్గాల సమాచారం. నడకమార్గాల్లో చిరుతపులులు, ఏనుగుల సంచారం తీవ్రంగా ఉంది. ఇటీవల అలిపిరి నడకమార్గాన్ని వందకోట్ల పైగా వెచ్చించి పునర్మిర్మాణం చేశారు. అయితే భక్తుల భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోలేకపోయారు. అటవీప్రాంతాన్ని ఆనుకుని వున్న నడకమార్గాల్లో రక్షణగోడల చుట్టూ ఇనుపకంచె ఏర్పాటుచేస్తే ఇలాంటి ప్రమాదం ఉండదు. అయితే టిటిడి అధికారులు ఆ దిశగా దృష్టిసారించలేదనేది అర్థమవుతుంది. ఇంకా మొదటిఘాట్‌లో అధికభాగం అటవీప్రాంతానికి, నడకమార్గానికి ఆనుకునే ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భక్తుల రక్షణకు చర్యలు తీసుకుంటే తప్ప చిరుతల ప్రమాదం నుంచి భద్రత కల్పించలేరనేది భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. తిరుమలకు రోజుకు 90వేలమంది వరకు భక్తులు వస్తుంటే ఇందులో కాలినడక మార్గాల్లో సాధారణ రోజుల్లో 20వేలమందివరకు,వారాంతంలో 40వేలమంది వరకు భక్తులు వస్తుంటారు. మధ్యాహ్నం తరువాత అలిపిరి నడకమార్గంలో భక్తులు కొండకు రావడం కనిపిస్తుంది. ఇలా అర్థరాత్రి వరకు ఏకధాటిగా భక్తుల సంచారం ఉంటుంది. అయితే భక్తుల ప్రాణాల రక్షణకు టిటిడి తీసుకుంటున్న చర్యలు మాత్రం శూన్యమనే భక్తులు చెబుతున్నారు. పైగా అటవీప్రాంతానికి ఆనుకుని ఉన్న నడకమార్గాల్లో బలమైన ఇనుపకంచె వేయడం, లేక గోడలను మరింత ఎత్తు పెంచడం జరగాలని సూచిస్తున్నారు. మరీ టిటిడి అధికారులు ఆ దిశగా మరిన్ని జాగ్రత్తలకు ఉపక్రమిస్తారని ఆశిద్దాం.

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో కౌశిక్‌కు చికిత్స

### సాక్షాత్తు వేంకటేశ్వరుడే బాలుడిని కాపాడాడు: వైవి

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల అలిపిరి నడకమార్గంలో 7వ మైలువద్ద చిరుతపులి నోటకరచుకుని దాడిచేసిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన కర్నూలు ఆదోనికి చెందిన మూడేళ్ళ కౌశిక్‌కు తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో మెరుగైన వైద్యచికిత్స అందిస్తున్నారు. చిరుత దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో ఉన్న కౌశిక్‌ను శుక్రవారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పరామర్శించారు. బాలుడి తల్లిదండ్రులతో మాట్లాడారు. సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామివారే బాలుడ్నిప్రాణాలతో కాపాడారని విశ్వాసం వ్యక్తం చేశారు. బాలుడికి ఎలాంటి ప్రమాదం లేదని, క్షేమంగా ఉన్నాడని మరింత మెరు



గైన వైద్యం అందిస్తామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శ్రీవారిమెట్టుమార్గం, అలిపిరి నడక మార్గాల్లో వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా రెండువైపులా ఫెన్సింగ్ ఏర్పాటుచేస్తామన్నారు. రాత్రివేళ రెండు నడకమార్గాల్లో భక్తులనునిలిపివేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని ఛైర్మన్ తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో వైద్యుల నుంచి బాలుడి ఆరోగ్యంపై ఆరా తీశారు.

## చిరుత సంచారంతో నడకమార్గాల్లో నిబంధనలు అమలు

### అలిపిరి నడకదారిలో రాత్రి 10గంటలవరకే భక్తులకు అనుమతి

### చిరుతసంచారంపై అటవీప్రాంతంలో టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** వేసవినెల చివర్లో శేషాచలం అటవీప్రాంతంలోని తిరుమల కాలినడకమార్గంలో 7వమైలువద్ద చిరుతపులి సంచరించి కర్నూలుజిల్లా ఆదోనికి చెందిన కౌశిక్ మూడేళ్ళ బాలుడ్ని నోటకరుచుకెళ్ళి గాయాలతో వదలిపెట్టిన ఘటన తరువాత కాలినడక మార్గాల్లో భక్తుల సంచారంపై నిబంధనలు అమలులోకి వచ్చాయి. బాలుడిని నోటకరచుకుని దాడిచేసిన చిరుత ఏడాది వయసున్నది కావడంతో బాలుడికి ప్రాణాపాయం తప్పిందన్నారు. గురువారం రాత్రి దాడిజరిగిన సమయంలో భక్తులు పెద్దగా అరవడం, రిపీటర్ స్టేషన్ నుంచి లైట్లు వేయడంతో చిరుత బాలుడ్ని వదలిపరారైంది. చిరుతసంచారం చేసిన అటవీప్రాంతాన్ని శుక్రవారం ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సివిఎస్ఒ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వరరావు, డిఎఫ్ఒ సతీష్, టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాస్, విజిఒ బాలిరెడ్డితో కలసి సందర్శించారు. ఈ ప్రాంతంలో అడుగులను బట్టి ఏడాది వయసున్న పిల్లచిరుతగా గుర్తించారు. అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం నుంచి నరసింహస్వామి గుడి వరకు చిరుత సంచరిస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు. ఈ కారణంగా రాత్రి 7గంటల తరువాత అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం నుండి 200మంది భక్తులను ఒక బృందంగా కలిపి పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు. వీరితోబాటు సెక్యూరిటీగార్డులు ఉంటారని, భక్తులు గోవిందనామస్మరణ చేసుకుంటూ ముందుకు సాగుతారని చెప్పారు. చిన్నపిల్లలను బృందం మధ్యలో ఉంచుకుని వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఇఒ సూచించారు. కాలినడకమార్గానికి సమీపంలోనే అటవీప్రాంతం ఉండటంతో చిరుతను పట్టుకునేందుకు ఏర్పాట్లు చేశామని, ఇందుకోసం కెమెరా ట్రాప్స్‌కూడా సిద్ధం చేశామన్నారు. శ్రీవారిమెట్టు



మార్గంలో సాయంత్రం 6గంటల వరకు, అలిపిరి నడకమార్గంలో రాత్రి 10గంటల వరకు భక్తులను అనుమతినిస్తారని తెలిపారు. సాయంత్రం 6గంటల తరువాత ఘాట్‌రోడ్డులో వెళ్ళే ద్విచక్రవాహనదారుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలోచన చేస్తామన్నారు. ఇంకా చిరుతపులుల సంచారంనుంచి భక్తులను రక్షణకు తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకునే దిశగా చూస్తామని,భద్రతను పెంపుచేస్తామని ఇఒ స్పష్టం చేశారు.

## అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ రాకెట్‌ను ఛేదించిన పోలీసులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** అంతర్‌రాష్ట్ర గంజాయి రాకెట్‌ను ప్రకాశంజిల్లా పోలీసులు ఛేదించారు. వారి వద్ద నుంచి 264000 విలువ గల గంజాయి, కారును స్వాధీనపరుచుకున్నారు. కృష్ణా జిల్లా నక్కవాణి దారి గ్రామానికి చెందిన ముప్పళ్ళపూడి, మధురై తమిళనాడుకు చెందిన నిరంజన్ అను ఇరువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మొదటి ముద్దాయి అయిన మహేష్ ఒక కూల్ డ్రింక్ కంపెనీకి చెందిన డిస్ట్రిబ్యూషన్ తీసుకొని దానిని నడుపుతూ బాగా నష్టాలు వచ్చినట్లు, రెండవ ముద్దాయి అయిన తమిళనాడుకు చెందిన నిరంజన్ ఈ వెంట్ ఆర్గనైజర్‌గా పనిచేస్తూ తనకు ఎక్కువగా ఆర్థిక సమస్యలు ఉన్నట్లు, వీరిద్దరూ 2021 డిసెంబరులో గోవాలో కలుసుకొని అప్పటి నుంచి మంచి స్నేహితులు అయినట్లు అప్పటి నుంచి వీరు ఇద్దరు దారకొండకి చెందిన చిట్టి వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి దానిని మహేష్‌కు చెందిన కారులో చెన్నైకి ట్రాన్స్ ఫోర్ట్‌చేసి అక్కడ ఆకాష్ అనే అతనికి ఎక్కువ మొత్తానికి అమ్మి వచ్చిన లాభాలు వీరిద్దరూ పంచుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో సింగరాయకొండ సీఐ డి.రంగనాథ్, టంగుటూరు ఎస్సై కె.ఖాదర్ భాషలు టంగుటూరు గ్రామ పరిధిలో, ఎన్‌హెచ్16 రోడ్డుపై జెయుఎన్‌ఓ బేకరి ఎదురు తనిఖీలు నిర్వహించి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 22 కిలో గ్రాముల గంజాయిని, ఏపీ 39 ఎఫ్‌ఎల్ 2542 నెంబరు గల కారులను సీజ్ చేయడం జరిగింది.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మల్లికాగార్గ్

ఈ కేసుల నిం దితులను పట్టుకొనుటలో అత్యంత ప్రతిభ కనప రిచిన సింగరాయకొండ సీఐఔ డి.రంగనాధ్‌ని, దర్శి సీఐ రామకోటయ్యని, ముండ్లమూరు ఎస్సై ఎల్. సంపత్‌కుమార్‌ని, టంగుటూరు ఎస్సై ఖాదర్ భాష, సిబ్బందిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు.

## వైభవంగా ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరునాళ్లు ప్రారంభం

### ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి, జూన్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్స వాలకు శుక్రవారం అంకురార్పణ నిర్వహించారు. ఆలయ సాంప్రదాయాల మేరకు ధ్వజారోహణ కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సతీమణి బియ్యపు వాణి వారి సహచరులు హాజరుకాగా సంప్రదాయబద్ధంగా ధ్వజారోహణం నిర్వహించారు.ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,వారి సహచరులు, ఆలయ ఇఓ వికె సాగర్ బాబులు మూడు రోజుల నుంచి పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్ గురుకుల్, ధర్మరాజులస్వామి ఆలయ పూజారులు దయానందం పూజారి,పురుషోత్తం, సహాయకులు వేదపండితులు అర్థగిరిహాజరు అయి పర్యవేక్షించారు.ఆలయం తరపున డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య ఉత్స వాల ఇన్‌చార్జి వెంకటస్వామి హాజరయ్యారు.

**కన్నుల పండువగా ధ్వజారోహణం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్స వాలను ఈ ఏడాది అత్యంత వేడుకగా నిర్వహించుటకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారం రోజులుగా పర్యవేక్షించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి వివరించారు.ఇక్కడ ఏర్పాట్లను ఆర్‌డిఓ కె.యస్.రామారావు కూడా పర్యవేక్షించారు.శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఉత్స వర్లను ఊరేగింపుగా తెచ్చారు. సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఏర్పాట్లును చిన్న ఆలయాల ఇన్‌చార్జి వెంకటస్వామి పర్యవేక్షణలో ఉత్స వాలు ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏడాదిలో నెలరోజులపాటు నిర్వహించే ఈ ఉత్స వాలను ధర్మరాజుల తిరునాళ్ళుగా ప్రచారం పొందింది. ప్రతి రోజూ ఆలయం వద్ద భారతపఠనం నిర్వహించారు. 12రోజుల పాటు భారీ ఎత్తున ఉత్స వాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఆలయం వద్ద హోమాన్ని ఆలయ అర్చకులు పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాలను ఘోషిస్తుండగా ఆలయంలోని ఈశాన్యంలో గల హోమ గుండంలో హోమాన్ని వెలిగించారు. అలాగే గర్భగుడి ఎదురుగా శాస్త్రోక్తంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ కలశాలను ఏర్పాటుచేశారు.



ధర్మరాజులస్వామి ఆలయంలో ధ్వజారోహణం చేస్తున్న దృశ్యం

అర్చకులు, వేదపండితుల సారథ్యంలో పూజలు నిర్వహించారు. ఉభయదారులు జూలుగంటి కుటుంబసభ్యులు హాజరయ్యారు. పాండవ జననం, ఘట్టంతో బ్రహ్మోత్స వాలకు అంకురార్పణ జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య హాజరై కార్యక్రమాల్ని పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఉత్సవ నిర్వాహకులు టెంపుల్ ఇన్స పెక్టర్ ఇన్‌చార్జి తదితరులు పాల్గొన్నారు. భక్తులు సమర్పించిన చీరలను ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు. సుమారు మూడుగంటలపాటు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. జూలై 5 వరకు ఉత్స వాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశామని ఇఓ వికె సాగర్‌బాబు తెలిపారు. గతంలో కన్నా వైభవంగా ఈ ఏడాది ఉత్స వాల నిర్వహణకు ఆదేశించామని ఉత్సవ ఇన్‌చార్జిను నియమించినట్లు వివరించారు. ప్రధాన ఉత్స వాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ముందు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేసినట్లు ఆయన వివరించారు.ధ్వజారోహణ పూజల్ని ఆలయ ప్రధానార్చకులు అయ్యావు స్వామినాధన్‌తో పాటు వేద పండితుడు అర్థగిరి నిర్వహించగా ఉత్స వంలో ఎంఎల్‌ఏ సతీమణి బియ్యపుశ్రీవాణి,చింతామణి పాండు కొండూరు సునీత,కొండూరు నర సింహారాజు,లక్ష్మీపతిరెడ్డి, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎసిబికి పట్టుబడిన చెంచు ఆంజనేయులు, ఆయన నుంచి స్వాధీనం చేసుకున్న విలువైన వస్తువులు

## ఒంగోలులో ఎసిబి సోదాలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. గుంటూరు హౌసింగ్ బోర్డు డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహి స్తున్న చెంచు ఆంజనేయులు అనే ఉద్యోగి అవినీతి ఆరోపణలు ఎదు ర్కొంటున్న నేపథ్యంలో టంగుటూరు, ఒంగోలు నగరంలోని భాగ్య నగర్ వాటర్ ట్యాంకు వద్ద ఉంటున్న ఆంజనేయులు నివాసంలో అక్ర మాస్తులకు సంబంధించి పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. అవినీతి ఆరోపణలు, అక్రమ ఆస్తులను గుర్తించినట్లు తెలిసింది. అలాగే ఆంజనేయులకు చెందిన ఒంగోలు నివాసంతో పాటు మేదరమెట్ల, చీరాల,గుంటూరు, దైవాలరావూరులోని ఆంజనేయులకు చెందిన ఇళ్లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించి సోదాలు నిర్వ హిస్తున్నారు.విలువైన వస్తువులను పత్రాలనుస్వాధీనం చేసుకున్నారు. ఇతనుపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడని, అవి నీతికి పాల్పడు తున్నట్లు ఏసీబీ అధికారులు వద్ద తగిన సమాచారం ఉంది.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.13/VMC/CDB/2023-24, Dt.23-06-2023
GGMP, APSHCL, Roads, Drains, Steps, water supply, RCC Repairs, HDPE Pipe Line, Community Halls, Wall, Culverts, Slabs (118 works)-Est. Amount 2254.89 Lakhs
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

# ద్రావిడ విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ అధ్యాపకులకు పెరిగిన వేతనాలు : మంత్రి పెద్దిరెడ్డి



**విజయవాడ,జూలై23,ప్రభాతవార్త ప్రతినిధి:** ద్రావిడ విశ్వవిద్యాలయం అకడెమిక్ కన్సలటెంట్స్( ఒప్పంద అధ్యాపకుల)కు జీవో నెంబరు 110 అమలు చేయడం ద్వార వేతనాలను పెంచి ఇవ్వాలని ఆ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వేణుగోపాలరెడ్డిని ఆదేశించినట్లు రాష్ట్ర ఇంధన,అటవీ,పర్యావరణశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు.ఈ విషయంలో కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన సందర్భంలో ఒప్పంద అధ్యాపకులు జీవో 110ని అమలు చేయడం లేదని,అందుకు అనుగుణంగా వేతనాలు రావడం లేదని తమ దృష్టికి తీసుకుని జరిగిందన్నారు.విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకు వేతనాలు పెంచమన 2022 జూలై 6న రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబరు 110 విడుదల చేసిందన్నారు.ద్రావిడ విశ్వవిద్యాలయం 88వ పాలక మండలి సమావేశంలో ప్రభుత్వం ఇచ్చిన జీవో 110 అమలు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.ఈ నిర్ణయం ప్రకారం విశ్వవిద్యాలయం ఆగస్టు 25,2002న కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీ నివేదికను 2022 సెప్టెంబరు 2022న సమర్పించింది.

2023 ద్రావిడ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ అధికారులకు జీవో 110పై ఏర్పాటు చేసిన కమిటీ అమలు చేయాలని అధ్యాపకులు కోరారన్నారు.

అన్ని విశ్వవిద్యాలయాల్లో మాదిరి ద్రావిడ విశ్వవిద్యాలయంలోను కాంట్రాక్ట్ అధ్యాపకులుకు వేతనాలు రూ.3500 నుండి రూ.5700లకు వరకు ఇవ్వాలని ఆదేశించినట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలపారు.

# అమ్మవారి ఉత్సవ మూర్తికి ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూన్ 23, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల దేవస్థానం వేదపాఠశాలలో వేద, స్మార్త విద్యనభ్యసించుచున్న విద్యార్థులకు మే 10 నుండి జూన్ 25వరకు మంజూరు చేసిన వేసవి సెలవులు అనంతరం పాఠశాలను పునఃప్రారంభించడం జరుగుతున్నది. ఈ వేద పాఠశాలలో విద్యార్థులకు వైదిక విద్యతో



పాటు లౌకిక విద్యను ఏపి ఓపెన్ స్కూల్ ద్వారా వారి యొక్క వయసును అనుసరించి 3,5,8,10 తరగతులకు శిక్షణ అందించి పరీక్షకు పంపడం జరుగుతున్నది. పిల్లలకు వేద విద్యను అందించాలనుకునే తల్లిదండ్రులు పాఠశాల నందు సంప్రదించి దరఖాస్తు చేసుకొనవలసినదిగా, వివరములకు 8341883232 సెల్ నెంబరు నందు సంప్రదించవలసినదిగా ఆలయ ఈవో మరియు జాయింట్ కమీషనర్ దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు.

- ఆషాడం సారె : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు శుక్రవారం మచిలీపట్నం నుండి శ్రీ భ్రమరాంబిక సేవా సంఘం నుండి 100 మంది, ఉండవల్లి సెంటర్ నుండి లలితా భక్త మండలి నుండి 100 మంది, కొత్తపేట పి.ఆనంద్ బృందం 100 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ బృందాల వారు కలిపి మొత్తం 500 మంది పైగా భక్తులు రాగా ఆలయాధికారులు వారిని స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, 6వ అంతస్థులో అమ్మవారికి పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందచేయడం జరిగినది.

- అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి దంపతులు రాగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంభ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం వీరు అమ్మవారి ఖడ్గమాలార్చన సేవ మరియు బాలాలయములోని శ్రీ మల్లేశ్వర స్వామివారి అభిషేక సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప ఈవో పి.గురుప్రసాద్, సహాయ ఈవో పి.చంద్రశేఖర్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

- నిత్యాన్నదాన పథక విరాళం : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు విశాఖపట్నం, ఆగనంపూడి, శనివాడకు చెందిన గురు కృష్ణచైతన్య, సిబాని పాడి'లు రూ.1,00,000/-లు విరాళమును ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంభకు అందచేశారు. వీరికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదాశీర్వచనం చేసి ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

# పసుపు మయంగా కదిరి

## - భారీగా తరలి వచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు
## - సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపు

**కదిరి, జూన్ 23 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు రాజమహేంద్ర వరంలో ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో బస్సు యాత్రను నిర్వహించాలన్న అధినేత ఆదేశాలతో శుక్రవారం కదిరి పట్టణంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాల అనంతరం బస్సు యాత్రను ప్రారంభించారు. శ్రీవారి ఆలయం వద్ద నుంచి బస్సు యాత్ర ప్రారంభం కాగా, మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం రాయలసీమ సర్కిల్, టవర్‌క్లాక్, వేమారెడ్డి సర్కిల్ వరకు యాత్ర కొనసాగింది. సర్కిల్‌లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి టీడీపీ ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి రావడంతో కదిరి పట్టణం పసుపుమయమైంది. జై తెలుగుదేశం.. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ చేసిన నినాదాలతో కదిరి పట్టణం మారుమ్రోగింది. ఎన్టీఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో టీడీపీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. సైకో ప్రభుత్వాన్ని తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో అరాచకాలు.. అవినీతి అక్రమాలు : టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి

ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధిని విస్మరించి అరాచకాలు, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి తీవ్రస్థాయిలో వైకాపా ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. చంద్రబాబు ప్రకటించిన తొలిమేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

వచ్చే ఎన్నికల్లో అధికారం టీడీపీదే.. : బిటి నాయుడు, కాలవ శ్రీనివాసులు

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే అధికారం అని జోనల్ఇన్‌చార్జ్ బిటి.నాయుడు, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. జగన్ అప్పు చేసి సంక్షేమానికి ఖర్చు చేస్తున్నారని చంద్రబాబు సంపదను సృష్టించి పథకాలు అందజేశారన్నారు. 16వేల కోట్లు లోటుతో ఏర్పడిన రాష్ట్రాన్ని ఆదాయంతో ముందుకు తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలపై మితిమీరిన దాడులు చేస్తున్నారని ఆరోపించారు. వైకాపా అభ్యర్థులు 175 సీట్లలో ఓడిపోవడం ఖాయమని ఈ మేరకు ప్రశాంత్‌కిషోర్ టీం రిపోర్టు ఇచ్చిందన్నారు. మైనార్టీలను నిండా ముంచిన జగన్ సర్కార్ : ఎన్ఎండి ఫరూఖ్, మాజీ మంత్రి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలను నిండా ముంచేశారని జగన్ సర్కారుపై ఎన్ఎండి ఫరూఖ్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో విస్మరించారని దుయ్యబట్టారు. మైనార్టీలపైన దాడులకు పాల్పడుతున్నారని, ఇదే విషయాన్ని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. కదిరి నియోజకవర్గంలో మైనార్టీలకు అండగా ఉండే కందికుంటను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నవరత్నాలు కాదు.. నవ మోసాలు : మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప జగన్ ప్రకటించినవి నవరత్నాలు కాదు.. నవ మోసాలని హిందూపురం మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప తెలిపారు. ఢిల్లీకి వెళ్లి కేంద్ర మెడలు వంచుతామని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వివేకా హత్య కేసులో వైఎస్ అవినాశ్‌ను కాపాడేందుకు కాళ్లబేరం ఆడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని వైకాపా సర్కార్ సర్వనాశనం చేసిందని విమర్శలు గుప్పించారు. అధినేత ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి అఖండ మెజార్టీతో తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కందికుంటను అఖండ మెజార్టీతో గెలిపించాలి : పరిటాల శ్రీరామ్

కదిరిలో కందికుంటను అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. వైకాపా సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కదిరిలో టీడీపీ నాయకులు పోరాడుతున్న కృషి ఎనలేనిదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు రాష్ట్రానికి వస్తే ఈ ప్రభుత్వంలో పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయని ఆరోపించారు. సైకో పార్టీని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో వైకాపా పతనం మొదలైందని మాజీ



శ్రీవారి ఆలయం వెలుపల టిడిపి నాయకులు

మంత్రి పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా.పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రైతాంగాన్ని వైకాపా సర్కార్ నిట్టనిలువునా ముంచేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సైకో ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలి : మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రాష్ట్రంలో అన్ని వర్గాలను నిండా ముంచిన సైకో ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. గంపెడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ఏ వర్గాన్ని సంతోషపెట్టిన దాఖలాలు లేవని విమర్శిచారు. రాక్షసత్వం జగన్‌కు రాష్ట్రాన్ని పాలించే హక్కు లేదన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి అవినీతి అక్రమాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కదిరికి సీఎం నియోజకవర్గం కూతవేటు దూరంలో ఉంటుందని బడాయి మాటలు చెప్పిన ప్రజా ప్రతినిధి ఒక్క అభివృద్ధిని చేపట్టలేదని విమర్శించారు. వైఎస్ వివేకా హత్యకు కదిరిలో కదిరిలో గొడ్డలిని కొనుగోలు చేశారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన తొలి మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యతప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం కాలేజ్ సర్కిల్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమై కుటాగుల మీదుగా కదిరికుంట్లపల్లి, తలుపుల మండలంలోకి ప్రవేశించింది. అక్కడి నుంచి బస్సు యాత్ర కొనసాగుతూ తలుపుల మండల కేంద్రంలోకి ప్రవేశించింది.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని సంచార, అర్ధ సంచార, విముక్త కులాలకు ప్రత్యేక ప్రయోజనాలు కల్పించాలి

## రాష్ట్ర బిసీ కమిషన్‌కు సినీనటుడు సుమన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివాసం ఉంటున్న బీసీ వర్గాల్లోని సంచార, అర్ధ సంచార, విముక్త కులాలు, జాతుల ప్రజలను ప్రత్యేకంగా గుర్తించి వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు నిర్మాణాత్మకంగా, నిర్దిష్టంగా సూచనలను ప్రభుత్వానికి ఇవ్వాలని సినీ నటుడు సుమన్ తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సభ్యులు కిషోర్ గౌడ్, ఉపేంద్రతో సుమన్ ప్రతినిధి బృందం పలు సమస్యలను బీసీ కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు బీసీ వర్గాలకు ఎంతగానో చేయూతను అందిస్తున్నాయని సుమన్ కితాబు ఇచ్చారు. కాగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న విముక్త, సంచార, అర్ధ సంచార కులాలు, జాతుల ప్రజలకు చైతన్యరహితం కారణంగా వాటిని పూర్తిస్థాయిలో అందుకోలేకపోతు న్నారని కమిషన్‌కు వివరించారు. ఇలాంటి జాతులు, కులాల ప్రజల వాస్తవ జీవన స్థితిగతులను సమగ్రంగా అధ్యయనం చేయాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో ఓటర్ కార్డు, ఆధార్ కార్డులాంటి ప్రయోజనాలను కూడా స్థిర నివాసులుగా లేని కారణంగా పొందలేకపోతున్నారని కమిషన్‌కు తెలిపారు. ప్రధానంగా రాష్ట్ర బీసీ జాబితాలోని ఏ గ్రూప్‌లో గల సంచార, విముక్త కులాల నిమిత్తం ప్రత్యేక అధ్యయనం నిర్వహించి, వారి జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపే దిశగా రాష్ట్ర బీసీ కమిషన్ సిఫారసులు ఉండాలని సుమన్ కోరారు.

# పవన్ కల్యాణ్‌కు వెండి పూలమాల బహూకరణ




**అమలాపురం,జూన్ 23, ప్రభాతవార్త** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌కు 511 వెండి పూలతో తయారు చేయించిన పూలమాలను డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శుక్రవారం బహుకరించారు.వారాహి విజయయాత్రలో బాగంగా అమలాపురం విచ్చేసిన పవన్‌కల్యాణ్‌కు సమనసకు చెందిన మామిళ్ళపల్లి దొరబాబు వెండిపూలతో దండను తయారు చేయించి గ్రామదేవత పోలేరమ్మ తల్లి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేయించారు.పవన్‌కల్యాణ్ చేపట్టిన వారాహియాత్ర విజయవంతం కావాలని,జనసేన లక్ష్యం నెరవేరాలని,రాష్ట్ర శ్రేయస్సు,యువత భవిష్యత్‌ను కోరుతున్న తమ అభిమాననేత పవన్‌కు సకల శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఈ దండ రూపొందిచినట్లు దొరబాబు తెలిపారు.

# పిఎం ఆయుష్మాన్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 11 ఆసుపత్రుల్లో 153 కోట్లతో క్రిటికల్ కేర్' బ్లాకులు

**రాజంపేట అర్బన్, జూన్ 23 ప్రభాతవార్త** ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్టక్చర్ మిషన్ కింద రాష్ట్రంలోని 11 ఆసుత్రుల్లో క్రిటికల్ కేర్ బ్లాకులు నిర్మించేందుకు 153.70 కోట్ల రూపాయల నిధులు మంజూర య్యాయి. ఈ మేరకు ఆయా ఆసుపత్రుల్లో పనులు చేపట్టేందుకు నిధులను కేటాయించారు. అంతేగాకుండా క్రిటికల్ కేర్ బ్లాకుల నిర్మాణానికి శుక్రవారం ఎపిఎంఎస్ఐడిసి టెండరు ఉత్తర్వులను కూడా జారీ చేసింది. తిరుపతి స్విమ్స్‌లో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి 12.48 కోట్లు, వైజాగ్ ఎఎంసికి 13.10 కోట్లు, అనంతపూర్ జిఎంసికి 12.85 కోట్లు , ఒంగోలు జిఎంసికి 12.36 కోట్లు, రాజమండ్రి మెడికల్ కాలేజికి 11.62 కోట్లు, కర్నూలు కెఎంసికి 10 కోట్లు, విజయవాడ సిఎంసికి 12.61 కోట్లు, విజయనగరం మెడికల్ కాలేజికి 12.56 కోట్లు మంజూరయ్యాయి. అలాగే పిఎంఎబిహెచ్ఎం కిందనే హిందూపూర్‌లో 50 పడకల క్రిటికల్ కేర్‌బ్లాకుకు 12.70 కోట్లు, అనకాపల్లె జిల్లా ఆసుపత్రికి 11.85 కోట్లు, తెనాలిలో 100 పడకల ఆసుపత్రికి 21.57 కోట్లు మంజూరు చేశారు. తిరుపతి పద్మావతి మెడికల్ కాలేజి, శ్రీబాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ, స్విమ్స్‌లో పలు అభివృద్ధి పనులకు 76.44 కోట్ల నిధులు కేటాయించారు. ఈ నిధులతో బంకర్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

# రాష్ట్రం మీదుగా తిరిగే రైళ్లకు విద్యుత్ ఇంజన్లు

**గుంతకల్లు రైల్వే, జూన్ 23 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రైలు మార్గాలలో విద్యుదీకరణ పూర్తి కావడంతో ఈ మార్గాలలో రాకపోకలు సాగించే పలు రైళ్లకు విద్యుత్ ఇంజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. టాటా-యశ్వంతపూర్-టాటాల మధ్య తిరిగే నెంబర్ 18111/12 టాటానగర్ ఎక్స్‌ప్రెస్‌తోపాటు, యశ్వంతపూర్- జైపూర్-యశ్వంతపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 82653/54 సువిధ ఎక్స్‌ప్రెస్‌కు, శివమొగ్గ-చెన్నై-శివమొగ్గల మధ్య తిరిగే నెంబర్ 06223/24 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు బయల్దేరే స్టేషన్ నుంచి గమ్యస్థానాలకు చేరే స్టేషన్ల (ఎండ్ టు ఎండ్) వరకు పూర్తి స్థాయిలో విద్యుత్ ఇంజన్లతో నడుపుతున్నామన్నారు.



# జులై 1 నుంచి జగనన్న సురక్ష

## - లబ్దిదారుల సమస్యకి పరిష్కారం చూపటమే.. ప్రధాన లక్ష్యం : కలెక్టర్ గౌతమి

**అనంతపురం, జూన్ 23 ప్రభాతవార్త బ్యూరో** ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలను అందజేయడం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోనిమినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జడ్పి సీఈఓ భాస్కర్‌తో కలిసి పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రాధాన్యతపై పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభజంచడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు, ప్రజల సమస్యలను క్షే త్రస్థాయిలో పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతున్నందున ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇది వరకే సచివాలయ సిబ్బంది వాలెంటీర్లకు కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలో దీనిపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. దీని కోసం పట్టణ, గ్రామీణ పరిధిలో రెండు బృందాల ఏర్పాటు మండల స్థాయిలో ఎంపిడిఓ డిప్యూటీ తాహాశీల్దారు ఒక బృందం అలాగే తాహాశీల్దారు పంచాయితీరాజ్ ఈవోలతో కూడిన మరో బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే కార్యక్రమం పర్యవేక్షణకై నియోజకవర్గ మండల స్పెషల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. వాలెంటీర్లు, సచివాలయ ఉద్యోగుల, ప్రజా ప్రతినిధులు ఇళ్లను సందర్శించినప్పుడు ఒక వేళ ఆ ఇంటి యజమాని గైరార్హజర్ అయితే ఆ రజు అక్కడే జరుగుత్ను కా ంపు వద్దకు నేరుగా వెళ్లి వాలెంటీర్లతో కూడిన ఈ టీం 1902 హెల్ప్ డెస్క్ ద్వారా అవసరమైన సహాయం పొందవచ్చునని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు ఏవైనా ఉంటే తెలుసుకుని వాటి పరిష్కారం చూపించే దిశగా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

# మాజీ సెక్యూరిటీగార్డు అత్యాచారయత్నం

## ఇనుపరాడ్‌తో కొట్టి చంపేసిన బాధిత మహిళ

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జూన్ 23, ప్రభాతవార్త:** అత్యాచార యత్నానికి పాల్పడిన మాజీ సెక్యూరిటిగార్డును ఓ మహిళ వాటర్ పైప్‌లైన్ ఇనుం రాడ్‌తో కొట్టి హత్యచేసిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు కథనం ప్రకారం.. బుద్వేల్‌లోని చాకలి బస్తీలో జయమ్మ అనే మహిళ నివాసం ఉంటున్నది. కాగా అదే బస్తీకి చెందిన కట్ల శ్రీనివాస్(46) మాజీ సెక్యూరిటీ గార్డు. అతడికి కల్లు తాగే అలవాటు ఉంది. తాగిన మైకంలో శుక్రవారం తెల్లవారుజామున నిందితుడు శ్రీనివాస్ జయమ్మ ఇంటి తలుపులు తట్టాడు. తలుపులు తీయగానే ఆమెపై అత్యాచారయత్నానికి ప్రయత్నిం చాడు. బాధిత మహిళ ప్రతిఘటించి తనను తాను కాపాడుకోవటానికి వాటర్ పైపులైన్ ఇనుప ముక్కతో శ్రీనివాస్‌పై కొట్టింది. దాంతో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ తర్వాత జయమ్మ తన భర్త బాలయ్యతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిలొంగిపోయింది. సమాచారం అందుకున్న పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకుని మృతిచెందిన శ్రీనివాస్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# తిరుపతి ఐఐటిలో నేడు ఓపెన్ హౌస్

## - జెఇఇ విద్యార్థులతో ముఖాముఖి

**ఏర్పేడు (శ్రీకాళహస్తి రూరల్)జూన్ 23 ప్రభాతవార్త :** ఏర్పేడు వద్ద ఉన్న తిరుపతి ఐఐటిలో నేడు 'ఓపెన్‌హౌస్'కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు డైరెక్టర్ సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని హంగులతో విద్యానైపుణ్యాలతో దిన దినాభివృద్ధి చెందుతున్న ఐఐటి చక్కగా రూపుదిద్దుకుంటుంది. విద్యాప్రమాణాలతో పాటు మౌళిక సదుపాయాలు, ప్రశాంత వాతావరణం,చక్కటి లాబ్‌లు,గ్రంధాలయాలతో రూపకల్పన చేసారు.ఇప్పటికే ఇక్కడ విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు.ఈ నేపథ్యంలో ఇటీవల జెఇఇ అడ్వాన్సు ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో శనివారం జెఇఇ అడ్వాన్సులో విజయం సాధించిన విద్యార్థులకు 'ఓపెన్ హౌస్'



కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.గురువారం సాయంత్రానికి అందిన సమాచారం మేరకు రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులు 100 మంది వారితో పాటు తల్లిదండ్రులు వస్తామని రిజిస్టర్ చేసుకున్నట్లు సమాచారం. అంతేకాక రిజిస్టర్ చేసుకోకుండా మరో వంద మంది రావచ్చునని భావిస్తున్నారు.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఇక్కడకు వచ్చే విద్యార్థులకు ఐఐటి అందిస్తున్న సదుపాయాలు, విద్యాప్రమాణాల గురించి వివరిస్తారు. అంతేకాక ఇక్కడ హాస్టల్ సదుపాయాలు గురించి వివరిస్తారు. ఉదయం 10గంటలకు డైరెక్టర్,డీన్స్,హెచ్ఓడిలు,ఇక్కడి సీనియర్ విద్యార్థులతో ఇంటిరాక్టు ఏర్పాటు చేసారు.11.30గంటలకు క్యాంపస్ టూర్ ఉంటుందని పేర్కొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపు జగన్ ప్రభుత్వానికి ప్రతికూలమే

## - రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల ఉద్బోధ

**జగ్గయ్యపేట, జూన్ 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అధికారం వచ్చిన నాటి నుండి విద్యుత్ ఛార్జీలను దారుణంగా పెంచిందని, ఇందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని బిల్డింగ్ వర్కర్స్ రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శనివారం సిపిఐ జగ్గయ్యపేట పట్టణ సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్, స్థానిక నాయకులు జూనెబోయిన శ్రీనివాసరావు, అంబోజి శివాజీ, ఎం రమేష్‌బాబు, నీలకంఠ శివప్రసాదు తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తపర్చారు. జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రజలకు ప్రతికూలంగా వున్నాయని, రాబోవు ఎన్నికల్లో వీరికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.



బిల్డింగ్ వర్కర్స్ రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ప్రసంగిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, సిపిఐ నాయకులు.

ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తూ, నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్, పెట్రోల్-డీజిల్ ధరలు తగ్గాలంటే రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించటమే లక్ష్యమని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్‌లో శుక్రవారం రాష్ట్ర భవిష్యత్తు టిడిపితోనే గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశకిత పథకంతో మహిళలకు భరోసా కలుగుతుందని, వారి జీవితాలు పొగబారిపోకుండా, దీపం పథకం ద్వారా గతంలోనే చంద్రబాబు మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ సిలెండర్లు అందించారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో రూ.250 వున్న గ్యాస్ సిలెండర్ నేడు రూ.1,250లకు పెరిగిందన్నారు. 18 ఏండ్ల నుండి 59 ఏండ్ల వయసుగల ప్రతి మహిళకు, ఒక ఇంటిలో ఎంతమంది మహిళలు ఉంటే అంతమందికి కూడా నెలకు రూ.1,500ల వంతున ఆర్థిక సాయం చెయ్యాలని చంద్రబాబు నిర్ణయించారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం ద్వారానే రాష్ట్రంలో కుప్పకూలిన వ్యవస్థలన్నీ తిరిగి పునర్జీవం చెందుతాయని, రాష్ట్ర భవిష్యత్తుకోసం తెలుగుదేశం అధికారంలోకి రావటం అనివార్యమని అన్నారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ టిడిపి మహానాడు వేదికగా అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన తొలి విడత మ్యానిఫెస్టో గురించి ఆయన ప్రచారం చేశారు. ఈమ్యానిఫెస్టో నూతన ఉరవడిని సృష్టిస్తోందని, పూర్ టూ రిచ్‌లో భాగంగా ఆరు సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆదుకోవటం జరుగుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో జగన్మోహనరెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పటం తథ్యమన్నారు. కాగా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కౌన్సిలర్లు మేకా వెంకటేశ్వర్లు, ఎం రాధాకృష్ణ, వేదులాపురి అలేఖ్య, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, సామినేని మనోహర్, ఎన్ వెంకట్, ఇ నరసింహారావు, వేదులాపురి సైదా, మొగిలి శ్రీను, గెల్లా వైకుంఠరావు, కె నాగేశ్వరరావు, కె అనిల్, ఎం కోటేశ్వరరావు, పున్నా ఉపేంద్ర, చిలుకూరి కార్తీక్, విజయలక్ష్మి, ఓర్సు పెద్ద వీరన్న, జాఫర్, శివ, కోటి, మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, గ్రామ సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్, జాన్‌బాసా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య

## తల్లికి అనారోగ్యమే కారణమా?

**పెనుబల్లి, జూన్ 23, ప్రభాతవార్త:** తల్లి అనారోగ్యం ఆ కుటుంబానికి శాపంగా మారింది. అనారోగ్యానికి గురైన భార్యకు ఏమవుతుందో అని భర్త, కూతురు ముగ్గురు కలిసి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెనుబల్లి మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం ఆత్మహత్యా సంఘటనకు దగ్గరలోని పొలాల తాలూకు రైతులు గుర్తించి గ్రామస్థులకు తెలియజేయడంలో ఈ విషయం తెలిసింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పోట్రు వెంకట కృష్ణారావు (40), భార్య పోట్రు సుహాసిని (35), కూతురు పోట్రు అమృత (16)లు కలిసి గ్రామంలోని మామిడితోటలో ఒకే చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన పోట్రు వెంకట కృష్ణారావు భార్య సుహాసినికి కొంతకాలంగా అనారోగ్యంగా ఉండటంతో మందులు వాడు తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గురువారం ఉదయం భార్య, కూతురితో కలిసి కృష్ణా జిల్లా, తిరువూరు వెళ్లారని, పొద్దుపోయేంత వరకు రాకపోవడంతో కుమా రుడు కార్తీక్ తిరువూరు వెళ్లి వచ్చారని తెలిపారు. రాత్రి మొత్తం ఇంటికి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఉదయం గ్రామస్థులు గాలింపు చేపట్టగా ఈ నేపథ్యంలో గ్రామ శివారున గల మామిడితోటలో ఉరేసుకుని ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మృతులు తిరువూరు వెళ్ళి తమ వెంట పీటలు, తాళ్లు, కూల్‌డ్రింక్స్‌తో సహా తీసుకువచ్చి బలవన్మరణానికి పాల్పడ్డారు. కుమారుడు కార్తీక్ బెంగళూరులో బీటెక్ పూర్తయింది. తల్లి సుహాసిని అనారోగ్యానికి గురవ్వడం మూలంగానే ఈ ఘాతుకానికి పాల్పడిఉంటారని, ఎటువంటి ఆర్థిక సమస్యలు కాని, కుటుంబ కలహాలు కాని లేవని గ్రామస్థులు తెలిపారు. ఘటనా స్థలాన్ని వియం. బంజర్ రూరల్ సిఐ హనూక్, ఎస్ఐ సూరజ్‌లు సందర్శించి మృతదేహాలను పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలను తరలించి కేసు నమోదు చేసుకున్నారు.



శుక్రవారం పాట్నాలో విపక్ష సమావేశానికి హాజరైన రాహుల్‌ను ఆహ్వానిస్తున్న నితీష్ కుమార్

# 17 విపక్షాల ఉమ్మడి పోటీ

≫యించినట్లు నితీష్ వెల్లడించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ తదుపరి కూటమి సమావేశం వచ్చేనెలలో హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో జరుగుతుందని ప్రకటించారు. ముందుకు పోయేందుకు వీలుగా ఒక సమిష్టి సమైక్య అజెండాను రూపొందించి వచ్చే సమావేశంలో చర్చిస్తామని మల్లిఖార్జున్ ఖర్గే తెలిపారు. ప్రతిరాష్ట్రానికి వేరువేరు ప్రణాళికలతో ముందుకువెళుతునానమని, దీనివల్ల కేంద్రంలో బిజెపిని గద్దెదించడం సులువవుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ మామధ్య అభిప్రాయబేధాలున్నప్పటికీ కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, కొన్ని సడలింపులతోపాటు మా సిద్ధాంతాలను విస్మరించని విధానంలోనే ముందుకుపోతున్నట్లు తెలిపారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ పాట్నాలో చేపట్టిన మొదటి సమావేశం ఏదైనా సరే జాతీయ స్థాయి ఉద్యమాలకు పునాదులు వేసిందని మేమంతా సమిష్టి కృషితో బిజెపికి వ్యతిరేకంగాపోరాడేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆర్జెడి నేత లాలూప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు సమైక్యంగా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకనానరని తెలిపారు. ప్రజల మద్దతుతోనే తాము బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లతో పోరాటానికి తెగించినట్లు తెలిపారు. దేశం సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే ప్రధానిమోడీ అమెరికాలో మంచిగంధం పంపిణీచేస్తున్నారని ఇపుడు నేను ఆరోగ్యంగా ఉన్నానని,మోడీపై పోరాటానికి సిద్ధమేనన్నారు.

**ఆర్డినెన్స్‌పోరాటంపై కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేయాలి: ఆప్ కేజ్రీవాల్**

ఢిల్లీప్రభుత్వంలోని పాలనా వ్యవస్థపై అధికారుల బదలీలు, మార్పులకుసుప్రీం తీర్పునకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై పోరాటానికి కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేయాలని ముఖ్యమంత్రి కేజ్రీవాల్; పంజాబ్ సిఎం భగవంత్‌మాన్‌లు స్పష్టంచేసారు. భవిష్యత్తులో ఐక్యకూటమి నిర్వహించే సమావేశాలకు ఆమ్ ఆద్మీపార్టీ హాజరుకాబోదని కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేసేంతవరకూ తాము కూటమికి దూరంగానే ఉంటామని చెప్పారు. కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌ను బ్లాక్ ఆర్డినెన్స్‌గా నిర్ణయించి రాజ్యసభలోని 31 మంది ఎంపిలు తమకు మద్దతిస్తే తప్ప తాము కూటమి సమావేశాల్లో పాల్గొనలేమని అన్నారు. మోడీ ప్రభుత్వంతో వెళుతుందా లేక ఢిల్లీ ప్రజలతోనా అన్నది కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకోవాలని అన్నారు. కాగా శుక్రవారం నాటి సమావేశంలో ఎక్కువమంది నాయకులు ఆర్డినెన్స్‌ను తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేసారు. కాంగ్రెస్ మౌనం అనుమానాలకు తావిస్తోందని, కాంగ్రెస్ ఈ బిల్లుపై ఓటింగ్‌పై స్పష్టత ఇవ్వకపోతే ప్రజాస్వామ్యంపైనే మరింత దాడి జరుగుతుందని ఇద్దరు సిఎంలు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ ఇలాంటి అంశాలప్రస్తావనకు ఈ సమావేశం వేదిక కాదని, పార్లమెంటు సమావేశాల సమయంలోనే ఈబిల్లుపై చర్చిస్తామని స్పష్టంచేసారు. మద్దతివ్వాలా వద్దా అన్నది బయట నిర్ణయించకూడదని, పార్లమెంటులోనే నిర్ణయించాలన్నారు. పార్లమెంటు సమావేశాలకు ముందు అన్ని పార్టీలు కూడా ఏఏ అంశాలు లేవనెత్తాలని, సమిష్టిగా ఎదుర్కొనాలని నిర్ణయిస్తాయని ఖర్గే పేర్కొన్నారు. అఖిలపక్ష సమావేశాల్లో పార్టీ నేతల ప్రస్తావిస్తారన్న అంశం వారికికూడా తెలుసని అన్నారు.

# జగనన్న సురక్ష

≫మాట్లాడారు. ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తు న్నామన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలుకు అర్హులందరికి ఉండాలన్నారు.వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచి చేయడమూ జగనన్న సురక్ష తీసుకొచ్చామన్నారు. అర్హత ఉండి కుడా, చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్ళకు లబ్ది చేకూరుస్తామన్నారు.'నవరత్నాలు "ద్వారా రూ.2,16 కోట్లు మందికి లబ్ది అందించామన్నారు.సంక్షేమ పథకాల లబ్దిని నేరుగా బటన్ నొక్కి అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేసామన్నారు.పేదవాడికి మంచి జరగాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. పేదల పట్ల ప్రేమ చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు.లంచాలకు తావులేకుండా 600 రకాల పౌర సేవలు అందిస్తున్నామన్నారు. అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ,వార్డు సచివాలయాల్లో నెల రోజులపాటు ' జగనన్నకి చెబుదాం' కార్యక్రమానికి కొనసాగింపుగా జగనన్న సురక్ష జరుగుతుందన్నారు.ప్రతి సచివాలయంలోను క్యాంప్ నిర్వహించే విధంగా ఏర్పాటు చేసామన్నారు.దీని కోసం 1902 హెల్ప్‌డెస్క్ కుడా ఏర్పాటు చేసామన్నారు.సమస్యలేమైనా ఉంటే ఈ నెంబర్‌కు డయల్ చెయవచ్చున్నారు. జూలై 1వ తేది నుంచి ఈ క్యాంపులు జరుగుతున్నాయన్నారు.ఈ ప్రత్యేక క్యాంపుల్లో ప్రధానంగా 11 సేవలు, ధ్రువీకరణ పత్రాలు జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని నిర్ణయం తీసుకున్నామన్నారు.నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ముందుగా మనం ప్రకటించినట్లే ఈ నెల 24 నుంచే వాలంటీర్లతో పాటుగా సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్ళి ఈ కార్యక్రమాన్ని వివరిస్తారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు(కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు, చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్(భూకొనుగోలు అనంతరవం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు. సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతిపౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమంటున్నారు.ఈ క్యాంపు ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయనుందన్నారు. రాష్ట్రంలోని 1,6కోట్ల కుటుంబాల వద్దకే అధికారులు వెళ్ళనున్నారు.ఈ సురక్షా క్యాంపులు, 15వేల సచివాలయాల్లో నిర్వహిస్తామని సీఎం జగన్ పునరుద్ఘాటించారు.ముందుగా గుర్తింపబడిన పత్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు.100 శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమూ ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్ళి సమస్యలు పరిష్కరిస్తారు.ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికారులు,26 మంది ప్రత్యేక అధికారులు పాల్గొంటారు.వారంతా ఇంటింటిని సందర్శించనున్నారు. 2.6లక్షలకుపైగా వాలంటీర్లు,7.5 లక్షలకు పైగా గృహాసారధులు,సచివాలయ కన్వీనర్లు,1.6కోట్లు కుటుంబాలను కలువనున్నారు.మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు.75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరించనున్నారు.క్యాంపులు జరుగుతున్నప్పుడు ఎంఎల్ఏలు వాటిని సందర్శిస్తారన్నారు.అన్ని క్యాంపుల్లో కుడా జరిగే సేవలపై జిల్లా కలెక్టర్లు రోజు వారి సమీక్షలు చేస్తారన్నారు.వారానికి ఒక రోజు సీఎంవో,చీఫ్ సెక్రటరీల మానిటరింగ్ చేస్తారు. సచివాలయాల్లో క్యాంపులో నిర్వహించేటప్పుడు సదుపాయల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్యాంపులు జరుగుతున్నప్పుడు కచ్చితంగా ఎమ్మెల్యేలు సందర్శించాలన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన సమస్యలను ఇదే కార్యక్రమంలో మిళితం చేసి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, పురపాలకశాఖా మంత్రి ఆది మూలపు సురేష్, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి డీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్ సమక్షంలో ఇటీఎస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పంద దృశ్యం

# ప్రపంచ స్థాయిలో పాఠశాల విద్యార్థులు

≫ అందుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగం మారబోతుందన్నారు.ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతిభను కనబర్చిన 22,710మంది విద్యార్థులను సత్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పెత్తందార్ల చేతిలో బందీ అయిన విద్యా వ్యవస్థలో ప్రస్తుతం తమ ప్రభుత్వం మంచి మార్పులు తెచ్చిందన్నారు.రూ.లక్షల్లో విద్యార్థులనుంచి డబ్బులు గుంజే కార్పొరేట్ పాఠశాలల కన్నామిన్నగా పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ బడుల్లో వసతలు కల్పించిందన్నారు. ఇంగ్లీషు మీడియం తీసుకొచ్చి, డిజిటల విద్యను ప్రవేశపెట్టి మెరుగైన విద్యనందిస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబం నుంచి ఒక డాక్టర్,ఒక ఇంజినీర్, ఒక కలెక్టర్, ఒకసైంటిస్ట్, ఒక ఎంటర్‌ప్రైన్యూర్, ఒక లీడరు వంటి ఆణిముత్యాలు రావాలన్న తపన, తాపత్రయంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో బైజూస్ సంస్థతోచేసుకున్న ఒప్పందం ద్వారా కరిక్యులమ్‌లో బైజూస్ కంటెంట్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ డైరెక్టర్ అలాన్ డామస్ మాట్లాడుతూ ఏపీలో విద్యారంగ స్వరూపాన్ని మార్చే కార్యక్రమం ఇదన్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో నైపుణ్యాల వృద్ధికి ఈటీఎస్ 75 ఏళ్ళగా పని చేస్తోందన్నారు. విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్,సర్వశిక్షాభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టరష్ నిధి మీనా, ఎస్సీఈఆర్‌టీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# ప్రభుత్వం మారాలి

≫నాయకుడిగా ఉంటే అందరూ బాధ్యతగా పనిచేస్తారన్నారు.కోనసీమలో నూతనంగా ఏర్పడిన జిల్లాకు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పేరు పెట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించక పోవడంతో ఎంతో మంది యువత భవిష్యత్ నాశనమయ్యిందన్నారు.యువతులు,మహిళలను హత్యలు, మానభంగాలు చేసేవారిని ఉదాశీనంగా వదిలిపెట్టి కోనసీమలో జరిగిన అల్లర్లలో పాల్గొన్నారని సుమారు 250 మంది యువకులపై అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు.అల్లర్లు,అరాచకం చేసినట్లు నిరూపితమైతే తప్పకుండా శిక్షించాలని,అక్రమంగా యువకులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని కోరారు.వైసీపీ ప్రభుత్వం గంజాయిని ప్రోత్సాహిస్తుందని,గంజాయికి గేట్‌వేగా' కాకినాడ' విరాజిల్లుతోందని ఆరోపించంచారు.అధికార పక్షం అండగా లేకుంటే గంజాయి వ్యాపారం జరగదన్నారు.గంజాయిని అరికట్టే బాధ్యతను తీసుకున్న నిజాయితీ కలిగిన పోలీస్ అధికారులను బదిలీల బాట పట్టించారన్నారు.దళితులకు మేనమామగా చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దళితులకు చెందిన ఎన్నో పథకాలను ఎందుకు రద్దు చేసారని ప్రశ్నించారు.డాక్టర్ బి.అర్.అంబేడ్కర్ విదేశీ విద్యగా ఉన్న పేరులో అంబేడ్కర్ పేరును తొలగించి జగనన్న విదేశీ విద్యగా పేరు పెట్టుకున్నారన్నారు.అంబేడ్కర్ కంటే గొప్పవాడివా నువ్వు ..అంటూ సీఎంను ప్రశ్నించారు.రాష్ట్రంలో కుల వివక్ష కంటే మహిళా వివక్షే అధికంగా ఉందని,యువతులు,మహిళలకు ప్రాణ,మాన రక్షణలేకుండా పోయిందన్నారు.దశల వారీగా మద్యపానంను నిషేదిస్తానని,సొంత బ్రాండ్‌లతో నాసిరకం మద్యంను అధిక ధరలకు అమ్మకుంటున్నారని ఎద్దేవా చేసారు. కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్‌ను చాలెంజ్‌గా తీసుకుంటానని,ఒక్కసారి జనసేన పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు.సీపీఎస్‌ను రద్దు చేస్తానని ఉద్యోగులను నిలువునా మోసం చేసారన్నారు.సీపీఎస్ రద్దుకు జనసేన కృషి చేస్తుందన్నారు.ఆరుగాలం కష్టించి పంటలు పండించే అన్నదాతలను కన్నీళ్ళు పెట్టిస్తున్నారని,రైతు బరోసా కేంద్రాలను రైతులకు భద్రత కల్పించే కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని పవన్‌కల్యాణ్ తెలిపారు.యువత అలోచించి ఓటు వేయాలని కోరారు.

# మాలిక..అమెరికా

≫భావజాలంపై చర్చను తాను అర్థంచేసు కుంటానని, ప్రనపంచంలోనే రెండు ప్రజాస్వామ్య వ్యవస్థ బంధాన్ని గౌరవించడానికి మీరంతా ఇలా రావడం సంతోషంగా ఉందన్నారు. ఆలోచనల్లో మీ మధ్య పోటీ ఉన్నా దేశంకోసం మాట్లాడే సమయంలో అందరూ ఏకం కావాలని మోడీ సూచించారు. ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి వంటిదని భారత్ అమెరికాలు ప్రపంచానికి మంచి భవిష్యత్తును ఇవ్వడంతోపాటు భవిష్యత్తు తరాలకు మంచి ప్రపంచం అందిస్తాయని అన్నారు. గత ఏడాది భారత్ 75వ స్వాతంత్ర్య దినోతవం జరుపుకుందని గుర్తుచేసారు. 2500 రాజకీయ పార్టీలు, 22 అధికారిక భాషలు, వేల మాండలీకాలు ప్రతి వం దమైళ్లకు మారిపోయే ఆహారపు అలవాట్లు ఉన్నా ఇప్పటికే మేం ఒకే స్వరంగా మాట్లాడతామన్నారు. ప్రపంచంలోని అన్ని మతాలకు భారత్ పుట్టినిల్లు వంటిదన్నారు. గత పదేళ్లలో భారత్‌మూలాలున్న వందమంది సభ్యులు సేవలు అందించారు. ప్రతి ఒక్కరూ భారత అభివృద్ధి, ప్రజాస్వామ్యాన్ని వైవిధ్యాన్ని అర్థంచేసుకోవాలని కోరారు. భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశమని, తాను తొలిసారి అమెరికాకు వచ్చేనాటికి భారత్ పదో ఆర్తిక వ్యవస్థగా ఉందని, ఇపుడు ఐదో స్థానానికి పెరిగిందన్నారు. భారత్ ఎదిగితే ప్రపంచం మొత్తం పెరుగుతుందన్నారు. భారత్‌లో మహిళలు వేగంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని దేశ త్రివిధ దళాల్లోపనిచేయడంతోపాటు వైమానికరంగంలో అత్యధిక మహిళా పైలట్లు ఉన్నారన్నారు. భారత్ చేపట్టిన అంగారక యాత్రకు మహిళే నాయకత్వం వహించిందని, మహిళారంగాన్ని బలోపేతంచేస్తే దేశంలో సమూల మార్పులు వస్తాయన్నారు. ఐరోపాలో యుద్ధం బాధాకరమని మోడీ అనానరు. పేద దేశాలు ఈ యుద్ధం తాకిడికి తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సార్వభౌమత్వాలను, ప్రాదేశిక సమగ్రతలను గౌరవించాలని సూచించారు. ఇండోపసిఫిక్‌లో దౌర్జన్యాలు, ఘర్షణలు చీకటి మేఘాలు కమ్ముతున్నాయన్నారు. ఈప్రాంత సుస్థిరత్వమే ఇండియా అమెరికా భాగస్వామ్యానికి కేంద్రంగా ఉందని అన్నారు. అమెరికా చట్టసభల్లో ప్రవాస భారతీయుల సంఖ్య మరింతగాపెరగాలని అవకాశాలను అందిపుచ్చుకోవాలనిసూచించారు.

## వారం - వర్జ్యం

**24-6-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర

షష్ఠి సా.06-32; పుబ్బ పూర్తి

వర్జ్యం మ.01-36 ల 03-21

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# కత్తులతో పొడిచి వైఎస్సార్సీ కార్యకర్త హత్య

≫ దాన్ని మనసులో ఉంచుకొని ప్రత్యర్థులు కాపుకాచి శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో శ్రీనివాసులురెడ్డి సంధ్యా సర్కిల్‌లో ఓ జిమ్‌కు వెళ్లి ఇంటికి వెళ్లడానికి మొదటి అంతస్తులో నుంచి కిందికి వస్తుండగా బురకాలో వచ్చిన నలుగురు వ్యక్తులు దారుణంగా పొడిచారు. ఈ ఘటనలో శ్రీనివాసులురెడ్డి అక్కడికక్కడే కుప్పకూలి తీవ్ర రక్తస్రావంతో పడిపోగా నిందితులు పారిపోయారు. అయితే తుది శ్వాసతో కొట్టుమిట్టాడుతున్న శ్రీనివాసులురెడ్డి హత్య చేసిన వారు పారిపోతుండడం చూసి లేచి కొద్దిదూరం నడిచి కుప్పకూలిపోయాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అతని భార్య మౌనిక హత్య జరిగిన ప్రాంతానికి చేరుకొని స్థానికులు, పోలీసుల సహాయంతో రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి రిమ్స్‌లోని మృతదేహాన్ని పరిశీలించి హత్య జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి హత్యచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొనే విధంగా ఆదేశించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే గతంలో శ్రీనివాసులురెడ్డితో కలిసి భూ దందాలు, సెటిల్ మెంట్‌కు పాల్పడిన అదే పార్టీకి చెందిన అతని వర్గానికి చెందిన వారిలో ఇరువురు ఈ హత్యకు ప్రధాన పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. రాజారెడ్డివీధికి చెందిన ఇతని సన్నిహితుడు, అలాగే దేవుని కడపకు చెందిన మరో వ్యక్తి కూడా ఈ హత్యకు ప్రధాన సూత్రదారులుగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీనివాసులురెడ్డి, మరికొందరు రిమ్స్ పరిధిలో సి.కె.దిన్నె మండలం పబ్బాపురం, సిద్దవటం మండలం భాకరాపేట తదితర ప్రాంతాల్లో ఈ భూ కబ్జాలకు పాల్పడి సెటిల్‌మెంట్‌లు, దందాలకు పాల్పడినట్లు హత్య జరిగిన తీరును బట్టి రిమ్స్ మార్చురీ వద్ద వల్లూరు గ్రామానికి చెందిన కొందరు చర్చించుకోవడం గమనార్హం. సమాచారం తెలుసుకున్న కడప వన్‌టౌన్ సీఐ నాగరాజు, ఎస్సై మధుసూదన్‌రెడ్డి, వారి సిబ్బంది అక్కడికి చేరుకొని స్థానికంగా ఉన్న సీసీ పుటేజీని పరిశీలించి జిమ్ సెంటర్, ఇతర ప్రాంతాల్లో హత్య జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే కడప డీఎస్పీ షరీఫ్ ఘటనా స్థలానికి చేరుకొని సీఐతో చర్చించి ముద్దాయిలతను త్వరలో అదుపులోకి తీసుకొనేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీనివాసులురెడ్డికి 16సంవత్సరాల క్రితం ఖాజీపేట మండలం తిప్పాయపల్లెకు చెందిన మౌనికతో వివా హం జరిగింది. శ్రీనివాసులురెడ్డికి భార్య మౌనికతో పాటు కుమారులు పెద్ద మహదీప్‌రెడ్డి, ప్రభాస్‌రెడ్డి అనే ఇద్దరు కుమారులున్నారు. మహదీప్ 9,ప్రభాస్‌రెడ్డి 7 తరగతి చదువుతున్నారు. సమాచారం రిమ్స్ మార్చురీ వద్ద భార్య, తల్లి, బంధువుల రోధనలు మిన్నంటాయి.

**శ్రీనివాసులురెడ్డి హత్యకు నారా లోకేష్ కుట్ర:** శ్రీనివాసులురెడ్డి హత్యలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాత్ర ఉన్నట్లు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు. ఇటీవల కాలంలో జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన కడప నగరంలో తన కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ హత్యకు కుట్ర జరిగినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఆలయ నిర్మాణాలకు రూ.120కోట్లు

≫ రు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణా, తమిళనాడు,పాండిచ్చేరి రాష్ట్రాలలో 139కోట్ల రూపాయలతో పురాతన ఆలయాల పున:నిర్మాణం చేశామని తెలిపారు. 2,273ఆలయాలు, గోశాలలు, భజనమందిరాలు నిర్మాణానికి 227కోట్లు కేటాయించామని చెప్పారు. రాజకీయ ఆరోపణలు తప్ప ఒక్క దాతకూడా విరాళాలపై ఆరోపణలు చేయలేదన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఆరోపణలుచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీవాణి ట్రస్ట్ నిధుల వ్యవహారంపై కొందరు పీఠాధిపతులు, విహెచ్‌పి నేతలు తనను కలిసినపుడు అన్ని పత్రాలు, బ్యాంకు ఖాతాలు, బ్యాలెన్స్ మొత్తం వివరాలు చూపినట్లు తెలిపారు. ఎవరైనా నిరాధార ఆరోపణలు చేసే ముందు లక్షలాదిమంది భక్తుల మనోభావాలు దృష్టిలో ఉంచుకోవాలని ఇఒ ధర్మారెడ్డి కోరారు.

## వారఫలం

**మేషం:** ప్రశాంతత కరువవుతుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కర్కాటకం:** వ్యాపారులకు శ్రమ అధికం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** చోర భయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**తుల:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**వృశ్చికం:** ప్రశాంతత కరువవుతుంది. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**ధనుస్సు:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**కుంభం:** ఉన్నతాధికారం లభిస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. సామాన్య ధన లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:23/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 745243
2nd Prize Rs.7000/- 61474
3rd Prize Rs.3500/-
23794 29476 47498 49533 61268
68720 72328 77826 79915 80286
4th Prize Rs.200/-
0932 1131 1174 1767 2479 3942 4143
6064 7817 9299
5th Prize Rs.100/-
1056 1203 5590 6470 7913 8110 8292
8399 8716 8853
6th Prize Rs.50/-
0293 1206 2563 4796 6015 7208 9180
0360 1243 2757 4888 6033 7267 9499
0482 1330 2920 5002 6109 7614 9535
0500 1336 2932 5026 6151 7683 9733
0571 1399 2970 5044 6180 8059 9763
0604 1454 3099 5073 6293 8089 9796
0648 1506 3935 5148 6370 8141 9819
0660 1691 4153 5406 6378 8168 9889
0668 1975 4189 5456 6446 8261 9953
0816 2020 4414 5481 6473 8301 9997
0843 2022 4520 5594 6895 8375
0921 2027 4534 5651 6984 8537
0941 2358 4565 5689 7035 8653
1106 2386 4587 5981 7041 8677
1114 2431 4726 5997 7148 8765

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 531729
2nd Prize Rs.7000/- 25993
3rd Prize Rs.3500/-
12213 17094 29417 30151 37457
57130 69478 75293 88046 99166
4th Prize Rs.200/-
2110 2591 3348 4124 4172 4181 6936
8201 8308 9420
5th Prize Rs.100/-
0015 0669 0860 2562 4082 5314 5849
6547 7851 8481
6th Prize Rs.50/-
0005 1493 3578 4785 5975 7330 8601
0086 1540 3806 4805 6024 7444 8650
0221 2283 3892 4906 6129 7520 8761
0298 2288 3903 4970 6236 7681 9014
0305 2311 3981 5008 6323 7820 9100
0390 2741 3983 5041 6362 7843 9231
0453 2747 3992 5315 6774 7869 9235
0641 2773 4148 5417 6818 7921 9260
0846 2919 4209 5438 6901 8116 9927
0894 2933 4230 5579 6925 8176 9934
1129 3001 4448 5637 7060 8328
1206 3026 4539 5657 7065 8382
1336 3227 4601 5697 7162 8450
1337 3437 4614 5737 7167 8477
1389 3517 4668 5901 7291 8551

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:23/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 455497
2nd Prize Rs.7000/- 91669
3rd Prize Rs.3500/-
08393 27092 39887 48669 67632
73781 79537 80317 86845 99578
4th Prize Rs.200/-
1536 2992 3097 3529 3600 5007 5310
6730 6734 7187
5th Prize Rs.100/-
0770 2442 2813 3953 3988 4822 5014
5186 5927 9224
6th Prize Rs.50/-
0201 2128 3932 4981 6499 7591 8734
0293 2147 4019 5147 6546 7615 8757
0747 2225 4072 5485 6781 7697 8977
0902 2248 4132 5531 6810 7716 9241
1024 2648 4185 5637 6867 7804 9371
1126 2775 4328 5742 6875 7837 9396
1262 2847 4339 5833 6889 7838 9492
1399 2874 4383 6021 6935 7865 9592
1401 2963 4390 6208 7007 7946 9652
1705 3231 4465 6244 7111 8289 9960
1869 3478 4506 6320 7168 8464
1883 3557 4540 6369 7344 8554
1953 3662 4566 6382 7430 8660
2017 3742 4880 6397 7501 8688
2127 3913 4890 6418 7583 8724

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 689861
2nd Prize Rs.7000/- 27340
3rd Prize Rs.3500/-
03878 04331 05472 17604 49080
51607 69284 79961 81519 88570
4th Prize Rs.200/-
0162 0325 1656 1837 3302 4875 6419
7105 8636 9142
5th Prize Rs.100/-
0031 0744 1124 1776 2566 5865 7121
9028 9202 9756
6th Prize Rs.50/-
0038 1629 3340 4848 6951 7961 9226
0101 1658 3492 4985 7004 8196 9227
0329 1702 3590 5297 7040 8360 9257
0354 1792 3663 5324 7250 8424 9269
0572 1926 3707 5486 7304 8452 9323
0585 2176 3730 5569 7306 8477 9655
0653 2225 3828 5843 7374 8543 9672
0757 2550 3979 6038 7394 8568 9716
0828 2743 4069 6058 7508 8582 9788
1247 2856 4159 6364 7513 8695 9804
1360 2973 4288 6456 7543 8870
1442 3138 4460 6493 7657 8934
1490 3182 4659 6526 7842 9058
1496 3267 4675 6669 7851 9113
1510 3300 4733 6823 7861 9192

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:23/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 327358
2nd Prize Rs.7000/- 76478
3rd Prize Rs.3500/-
32042 38591 50425 51337 58477
70646 73747 75831 97727 97817
4th Prize Rs.200/-
0010 0516 1124 1927 1941 3014 3554
3733 4487 9639
5th Prize Rs.100/-
1480 1685 1930 2110 2389 2598 6877
6931 8627 9463
6th Prize Rs.50/-
0006 1405 3135 4480 5963 7499 9319
0033 1472 3388 4718 6031 7511 9433
0133 1486 3400 4765 6055 7536 9445
0504 1629 3414 4858 6248 7637 9561
0513 1735 3567 4934 6563 7685 9682
0616 1908 3586 5025 6709 7708 9711
0934 1915 3629 5079 6741 7838 9885
0935 1926 4037 5196 6905 7880 9906
1032 2123 4131 5411 6990 7979 9936
1147 2261 4190 5634 7095 8340 9951
1237 2270 4223 5643 7215 8758
1310 2643 4277 5736 7278 8761
1322 2691 4346 5854 7312 9034
1351 2931 4379 5890 7339 9085
1356 2933 4393 5930 7373 9288

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 175150
2nd Prize Rs.7000/- 39056
3rd Prize Rs.3500/-
06966 29169 31190 33038 36817
36980 50699 51575 57781 77643
4th Prize Rs.200/-
0931 2476 2645 3571 3947 4583 6530
7536 8455 9961
5th Prize Rs.100/-
0059 1843 2502 2540 2852 4105 5113
6327 6367 8284
6th Prize Rs.50/-
0005 1348 2838 4704 6189 7584 8885
0070 1381 2847 4753 6416 7706 8887
0227 1625 2870 4829 6460 7758 8954
0599 1663 2896 4833 6528 7870 9022
0670 1764 2945 5084 6853 7938 9290
0693 1920 3164 5278 6900 7993 9341
0702 1930 3303 5346 6910 8144 9355
0764 2007 3679 5442 6972 8283 9755
0800 2020 3864 5624 7011 8312 9882
0823 2152 4058 5763 7227 8320 9981
0828 2281 4131 5909 7254 8378
0994 2486 4307 5915 7307 8408
1001 2559 4322 6002 7313 8593
1119 2684 4625 6093 7337 8764
1250 2758 4691 6145 7532 8772

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:23/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 113918
2nd Prize Rs.7000/- 17962
3rd Prize Rs.3500/-
11162 30152 38320 49778 54341
62492 82817 83588 90000 96299
4th Prize Rs.200/-
0915 1878 3284 3667 3909 4755 5830
7565 9315 9376
5th Prize Rs.100/-
0530 0739 2984 3041 3541 5995 7017
8509 9649 9859
6th Prize Rs.50/-
0013 1109 2403 4707 5808 6894 9306
0017 1305 2901 4802 5873 7097 9400
0055 1326 3003 4931 5930 7637 9594
0154 1361 3127 4970 5981 7660 9674
0169 1396 3165 4998 6023 7907 9691
0289 1557 3230 5033 6030 8377 9749
0577 1643 3403 5109 6153 8451 9808
0646 1752 3488 5243 6184 8578 9844
0672 1788 3659 5269 6195 8753 9855
0913 1830 3736 5288 6232 8799 9885
0958 1861 3897 5318 6250 9012
0960 1986 4070 5434 6555 9014
0995 2150 4253 5528 6607 9052
1042 2309 4271 5548 6764 9111
1108 2310 4638 5801 6847 9270

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 783243
2nd Prize Rs.7000/- 33047
3rd Prize Rs.3500/-
06146 16930 21387 46078 51645
54511 57594 75878 77173 87348
4th Prize Rs.200/-
0354 1714 3058 5080 5887 7372 7633
8217 8660 9771
5th Prize Rs.100/-
0722 3600 4065 4854 5043 5098 7333
9223 9226 9313
6th Prize Rs.50/-
0018 1313 2745 4868 6321 8249 9350
0134 1551 2800 4890 6447 8295 9429
0218 1593 2861 4969 6460 8454 9516
0269 1772 2921 4991 6794 8523 9585
0327 2089 2980 5004 6865 8593 9632
0378 2152 3009 5026 6866 8606 9672
0439 2241 3071 5066 6871 8721 9709
0475 2263 3549 5295 6957 8757 9748
0701 2266 3793 5343 7084 8768 9826
0703 2277 3993 5604 7216 8780 9900
0870 2390 4040 5626 7334 8799
1076 2424 4089 5683 7374 8856
1103 2473 4120 5815 7664 9115
1156 2481 4640 6010 7802 9164
1242 2592 4770 6013 7942 9253

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:23/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 638374
2nd Prize Rs.7000/- 58421
3rd Prize Rs.3500/-
01261 02763 13654 20532 46648
68607 69552 76496 87844 94568
4th Prize Rs.200/-
0467 0579 0870 1379 1586 2056 4727
5100 5178 9279
5th Prize Rs.100/-
1514 1885 3022 3148 3776 5507 5759
6277 7560 8386
6th Prize Rs.50/-
0384 2462 3860 5075 6276 8024 9186
0689 2728 3970 5145 6340 8106 9262
0954 2814 4065 5157 6398 8113 9300
1329 2851 4195 5320 6549 8202 9354
1351 2881 4299 5531 6610 8321 9447
1370 2915 4340 5657 6637 8444 9768
1465 2923 4348 5719 6788 8569 9787
1705 3163 4516 5848 6832 8709 9834
1777 3207 4586 5898 6963 8891 9863
1860 3241 4624 5920 7178 8960 9880
1912 3293 4702 6090 7248 8970
2053 3376 4750 6093 7272 9044
2221 3672 4751 6157 7385 9090
2296 3708 4821 6193 7570 9143
2315 3847 5000 6219 7935 9176

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 145603
2nd Prize Rs.7000/- 32414
3rd Prize Rs.3500/-
17732 28026 32860 34690 38722
43501 44057 64629 77981 83058
4th Prize Rs.200/-
0695 3172 4195 4396 4670 5441 5565
5684 5930 7424
5th Prize Rs.100/-
1780 3777 4303 5259 5536 6394 6679
6830 6973 8240
6th Prize Rs.50/-
0053 1613 2835 4756 6856 7708 8856
0214 1617 2941 4769 6893 7741 8962
0219 1666 3141 5057 6911 7748 9026
0355 1728 3191 5230 6937 7830 9143
0372 1767 3287 5304 6971 7860 9235
0406 2043 3571 5461 7205 7892 9397
0565 2161 3599 5508 7387 7994 9658
0601 2266 3818 5600 7430 8105 9695
0696 2302 4329 5785 7464 8145 9770
0702 2304 4437 5992 7494 8150 9935
0730 2326 4461 6132 7531 8153
1080 2417 4491 6318 7594 8262
1157 2465 4518 6360 7595 8357
1292 2647 4569 6568 7696 8604
1339 2726 4704 6688 7706 8847

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:23/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 258449
2nd Prize Rs.7000/- 69832
3rd Prize Rs.3500/-
14419 25370 36518 47230 58934
69601 71420 71835 82234 93120
4th Prize Rs.200/-
0486 0604 1534 1536 1691 5078 5482
6321 6565 7131
5th Prize Rs.100/-
1358 3528 6407 7279 7309 8062 8482
8804 9336 9654
6th Prize Rs.50/-
0163 1321 2734 4158 5929 7272 8981
0166 1440 2766 4362 5939 7274 9013
0184 1475 2771 4398 6159 7295 9017
0225 1533 2805 4575 6293 7384 9379
0281 1551 3081 4911 6553 7563 9490
0334 1621 3474 4918 6557 7824 9507
0428 1715 3501 5137 6564 8030 9536
0672 1806 3522 5211 6574 8048 9658
0813 1917 3577 5555 6643 8236 9803
0898 2038 3644 5569 6932 8461 9932
0951 2077 3685 5659 7008 8491
1016 2151 3884 5766 7048 8583
1026 2612 3887 5775 7078 8606
1104 2636 3927 5840 7106 8790
1143 2717 3942 5841 7235 8894

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 824434
2nd Prize Rs.7000/- 79125
3rd Prize Rs.3500/-
13813 24710 35403 46552 57783
68602 79664 81557 92221 92923
4th Prize Rs.200/-
0665 0951 1066 2133 2376 3268 4057
6559 7166 8342
5th Prize Rs.100/-
0418 1347 1449 1546 1771 1973 3722
6436 8976 9753
6th Prize Rs.50/-
0330 2083 3650 4634 5689 7411 8569
0621 2235 3746 4642 5857 7419 8816
0681 2255 3753 4721 5875 7436 8831
0763 2390 3760 4745 5896 7457 9051
0830 2417 3824 4754 5976 7861 9314
0848 2437 4091 4858 6013 7883 9532
0885 2638 4133 5096 6032 8182 9605
0973 2653 4156 5176 6190 8205 9748
1065 2687 4246 5245 6318 8254 9898
1129 2723 4348 5337 6348 8322 9982
1270 2872 4373 5434 6462 8339
1407 2879 4380 5446 6498 8408
1977 2998 4421 5456 6653 8419
2009 3106 4448 5464 6826 8437
2036 3216 4507 5647 6900 8483

# బోయపాటిరాపో..రిలీజ్ డేట్ పోస్టర్

బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్‌మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బోయపాటిర్యాపో ముగింపు దశకు చేరుకుంది.. మాసీవ్ ఎనర్జీ మందుగానే థియేటర్లలోకి రానుంది... దసరా సందర్భంగా అక్టోబర్ 20న విడుదల చేయాలని భావించిన ఈ చిత్రం సెప్టెంబర్15న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లోరామ్ వైట్ అండ్ వైట్ సూపర్ చార్మింగ్‌గా కన్పిస్తున్నారు.



తెల్లటి చొక్కా, లుంగీ ధరించి.పొలంలో కాఫీని ఆస్వాదిస్తూ విశ్రాంతి తీసుకుంటూ కని పించారు.. ఈచిత్రంలో రామ్ గుబురు గడ్డంతో రగ్గడ్ లుక్‌లో ఉన్నారు. రామ్‌ను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో బోయపాటి ప్రజెంట్ చేస్తున్నారు.. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల రామ్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది.. రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ థండర్‌కు మంచి స్పందన వచ్చింది.. తమన్ సంగీతం అందిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.

# వర్మ 'వ్యూహం' టీజర్ విశేషాలు

సంచలన దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ పొలిటికల్‌గా ఎక్కువగా ఆసక్తి కనబరుస్తూ ఆ తరహా సినిమాలను తెరకెక్కిస్తున్నారు.. అలా తాజాగా ఆయన అనౌన్స్ చేసిన మరో చిత్రం 'వ్యూహం'. ఈచిత్రం కూడ ఎపి రాజకీయాలకు సంబంధించి నేపథ్యలోనే తెరకెక్కించారని తెలిసింది..



ఈసినిమాపై వర్మ మార్క్ బజ్ ఏర్పడింది.. ఇపుడు లేటెస్ట్‌గా ఈసినిమా టీజర్‌కు ఆయన డేట్ అండ్ టైంను అనౌన్స్ చేశారు. టీజర్‌ను జూలై 24న ఉదయం 11 గంటలకు రిలీజ్ చేయనున్నట్టు ప్రకటిం చారు. ఓ పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ పోస్టర్‌తో ఈ అనౌన్స్‌మెంట్ అందించారు.. ఈచిత్రంలో మెయిన్ లీడ్‌గా అజ్మల్ అమీర్ నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ నిర్మాణం వహిస్తున్నారు.

# తరుణ్‌భాస్కర్ 'కీడా కోలా'...



తన తొలి రెండు చిత్రాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందించిన యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ దాస్యం తన మూడో చిత్రంగా సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ కీడా కోలా చేస్తు న్నారు. విజి సైన్మా బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతోంది.. ఈచిత్రాన్ని భరత్‌కుమార్ , శ్రీపాద్ నందిరాజ్, ఉపేంద్రవర్మ, శ్రీనివాస్ కౌశిక్, సాయికృష్ణ గద్వాల్, విజయ్‌కుమార్ నిర్మిస్తు న్నారు. తాజాగా ఈచిత్రం నుంచినాయుడుగా తరుణ్‌భాస్కర్ లుక్‌ను రివీల్ చేశారు. చేతిలో గన్ నోట్లో సిగరెట్‌తో వైలెంట్‌గా కన్పించిన తరుణ్ భాస్కర్ లుక్ సర్‌ప్రైజ్ చేసింది. బ్యాగ్రౌండ్లఓ శ్వాస మీద ధ్యాస అనే క్యాప్షన్‌ఆసక్తికరంగా ఉంది.. దీంతోపాటు ఈచిత్రం టీజర్ రిలీజ్ డేట్‌ను ప్రకటిం చారు. జూన్ 28న కీడా కోలా టీజర్‌ను విడుదల చేస్తున్నారు. అలాగే తరుణ్‌భాస్కర్ ' ఈ నగరానికి ఏమైంది?' చిత్రం ఐదేళ్లుపూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 29న ఎంపిక చేసిన థియేటర్లు, క్లబ్స్‌లో రీరిలీజ్ చేస్తున్నారని అన్నారు..

## ఓటిటి ముచ్చట్లు

# డిజిటల్ ప్రీమియర్‌కు 'విమానం' రెడీ



విలక్షణ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటించిన 'విమానం' చిత్రం ఇటీవల థియేటర్లలో విడుదలైంది.. ఈచిత్రం విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది..తాజా సమాచారం మేరకు ఈసినిమా డిజిటల్ ప్రీమి యర్‌గా ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమైంది.. జూన్ 30న జీ6లో ప్రసారం చేయటానికి 'విమానం' అందుబాటులోకి వస్తోంది.. ఇందుకు సంబంధించిన అధికారికప్రకటన రావాల్సి ఉంది.. ఈచిత్రం జూన 30 నుంచి జీ5లో ప్రసారం అయ్యే అవకాశంఉందని తెలిసింది..

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా 'శ్రీదేవి శోభన్‌బాబు'

టాలీవుడ్ యంగ్ నటుడు సంతోష్ శోభన్ హీరోగా, గౌరిజీ కిషన్ హీరోయిన్‌గా దర్శకుడు ప్రశాంత్‌కుమార్ దిమ్మల దర్శకత్వంలో తెరకెక్కింది.. రొమాంటిక్ కామడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది.. గోల్డ్ బా క్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై విష్ణు ప్రసాద్,సుసిమత కొణిదెల నిర్మిం



చారు. ఈచిత్రానికి కమ్రాన్ సంగీతం అందించారు. ఈచిత్రం థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది.. ఈచిత్రం ఇపుడు బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి సిద్ధం అవుతోంది.. 'స్టార్‌మా'లో ఈ ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం కానుంది.



# మధుర క్షణాలను మర్చిపోలేను: రామ్‌చరణ్

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, ఉపాసన దంపతులకు జూన్20న పాప పుట్టిన సంగతి తెలిసిందే.. అపోలో వైద్యుల పర్యవేక్షణలో తల్లీ,బిడ్డక్షేమంగా ఉన్నారు. పాప పుట్టిన మూడవ రోజున హాస్పిటల్ నుంచి ఉపాసన డిశ్చార్జ్ అయి., మెయినా బాద్‌లోని తనతల్లి ఇంటికి పయనం అయ్యారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. రామ్ చరణ్ మాట్లాడుతూ, పాప జూన్ 20న తెల్లవారు జామున పుట్టిన సంగతి తెలిసిందే అన్నారు. ఉపాసన, పాప రికవరీ కావటంతో హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్తున్నామని అన్నారు. డాక్టర్ సుమన, డాక్టర్



రుమ, డాక్టర్ లత, డాక్టర్ సుబ్బా రెడ్డి, డాక్టర్ అమితా ఇంద్రసే, తేజస్విగారు సహా ఎంటైర్ టీం అపోలో టీమ్‌కి థాంక్స్ అన్నారు. చాలా బాగా చూశారని అన్నారు. మేమెంతోలక్కీ అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఉపాసన, పాప ఇద్దరూ క్షేమంగా ఉన్నారని, ఇంత మంచి డాక్టర్స్ టీం కుదిరారని కాబట్టి ఎలాంటి భయం లేద న్నారు.. అలాగే మా అభిమానుల ప్రార్థనలు, వాళ్ల చేసినపూజల గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. వాళ్లను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. ఇంతకన్నా వాళ్ల నుంచి నేనేం అడుగుతాను అని అన్నారు. అలాగే అన్నిదేశాల నుంచి శ్రేయోభిలాషులు, ఇతరులు ఆశీస్సులు అందించారని తెలిపారు. ఇంత కన్నా మధుర క్షణాలను మర్చిపోలేనని, మీ అభిమానం చూస్తుంటే మాటలు రావటం లేదన్నారు.ఈ అభిమనం , మా పాపకూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని అన్నారు. 21వ రోజు పాపకు పేరు పెడదామని అనుకుంటున్నానని, నేను, ఉపాసన ఓ పేరు అనుకున్నామని, తప్పకుండా అది అందిరికీ తెలియజేస్తానని అన్నారు. చాలా సంవత్సరాలుగా మేం ఎదురుచూస్తున్న మంచి సమయం ఇది అన్నారు. అందరం చాలా సంతోషంగా ఉన్నామని ,దేవుడు ఆశీస్సులు మాకు దొరికాయని తెలిపారు. చెప్పలేనంత ఆనందంగా ఉందని, మళ్లీ అందరికీ థాంక్స్ అన్నారు.


# 'అర్థమైందా అరుణ్‌కుమార్' ట్రైలర్

దేశంలో ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా'.జీవితంలో ఏదో సాధించాలనే లక్ష్యంతో ఓచిన్న పట్టణ ప్రాంతం నుంచి మహానగరంలోకి ఇంటర్న్‌షిప్ ఉద్యోగిగా అడుగుపెట్టిన అరుణ్ కుమార్ అనే యువకుడి కథే 'అర్థమైందా అరుణ్‌కుమార్'..ప్రేక్షకులకు నచ్చేలా ఆలోచింపజేసేలా ఈసిరీస్‌ను ఆహా రూపొందించింది.. జూన్ 30 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానున్న ఈసిరీస్ ట్రైలర్‌ను విడుదల




చేశారు. ఇంటర్న్‌గా ప్రయాణం చేసే క్రమంలో తకు ఎదురయ్యే అనేక అనుభవాలను ఇందులో చూపించే ప్రయత్నం చేశారు. అందులో ప్రేమ, కష్టనష్టాలతో పాటు ఏదో సాధించాలనుకునే ఆ యువకుడు సవాళ్లను ఎదుర్కొని తనదైన స్థానాన్ని ఎలా సంపాదించుకున్నాడనే విషయాలను చక్కగా చూపించారు. ఈ వెబ్‌సిరీస్ జూన్ 30నుంచి ప్రేక్షకులను మెప్పించనుంది.

# 'కింగ్ ఆఫ్ కోథా' విశేషాలు



జీ స్టూడియోస్, నేఫిరర్ ఫిల్మ్స్ కింగ్ ఆఫ్ కోథా మరో ఎక్సయిటింగ్ మాస్ ఎంటర్‌టైనర్ అవుతుందని భరోసా ఇచ్చింది.. లక్షలాది అభిమానుల ఉత్సాహాన్ని ఇస్తూ ఎడ్జీ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోను మేకర్స్ విడుదలచేశారు.. క్యారెక్టర్ అనౌన్స్‌మెంట్ వీడియో సినిమాలోని కీలకపాత్రలను ఇంట్ర స్టింగ్ స్కెచ్ ఫార్మాట్‌లో పరిచయం చేస్తుం ది.. దుల్కర్ సల్మాన్ కింగ్ పాత్రలో రిఫ్రెష్‌గా ఇంటెన్సివ్‌గా తనదైన ముద్ర వేశారు.. ఈచిత్రంలో దుల్కర్ సల్మాన్‌తో పాటు డ్యాన్సింగ్ రోజ్, ప్రసన్న, ఐశ్వర్యలక్ష్మి, నైలా ఉష, చెంబన్ వినోద్, గోకుల్ సురేష్, పమ్మి తిలకన్, శాంతికృష్ణ, వడ చెన్నై శరణ్, అనిఖా సురేంద్రన్ వంటి ప్రముఖ తారాగణం ఉంది.. ఈ చిత్రాన్ని ఈ ఏడాది ఓనం పండుగకు విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. అభిలాష్ జోషి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. షాన్ రెహమాన్, బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. జూన్ 28న టీజర్‌ను మేకర్స్ విడుదల చేయ నున్నారు. జీస్టూడియోస్, నేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈచిత్రం యూనిక్ కంటెంట్, ఎంటర్‌టైన్ మెంట్‌తోప్రేక్షకులను అలరించనుందని మేకర్స్ తెలిపారు.

# 'గేమ్ ఛేంజర్' రిలీజ్‌పై తాజా సమాచారం




గ్లోబల్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్‌గా ప్రముఖ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్‌ఇండియా మూవీ 'గేమ్ ఛేంజర్' తెలిసిందే.. గట్టి అంచనాలు ఉన్న ఈసినిమా షూటింగ్ గతంలో ప్లాన్ ప్రకారం ఫాస్ట్‌గానే సాగింది.కానీ ఇపుడు మాత్రం ఆలస్యంఅవుతోందని తెలిసింది. ఈ సినిమా రిలీజ్ ఎపుడా అన అంశం కూడ మరింత ఉత్కంఠ రేపుతోంది.. దీనిపై తాజాగా బజ్‌వన్పిస్తోంది.. ఈ సినిమా వచ్చే ఏడాది మళ్లీ ఇదే సమ యానికి షిఫ్ట్ అయిపోయినట్టు రూమర్స్ విన్పిస్తున్నారు. అంటే వచ్చే ఏడాది జూన్ లేదా జూలైలో ఈచిత్రం రిలీజ్‌కావచ్చనే టాక్ ఉంది.. అయితే, దీనిపై మేకర్స్ నుంచి మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

# 30 అవార్డులు గెల్చుకున్న 'ఎస్కేప్'

బాణాల క్రియేటివ్ వర్క్స్ బా ్యనర్‌పై నిర్మించిన 'ఎస్కేప్' చిత్రానికి బెస్ట్ స్టో ్టరీ, బెస్ట్ యాక్ట్రెస్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ కాస్ట్యూమ్స్, డిజైనర్, బెస్ట్ కెమెరామెన్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ ఫిమేల్ సింగర్..ఇలా దాదాపు30 జాతీయ, అంతర్జాతీయ అవార్డులు గెలుచుకుంది.. ఈసందర్భంగా టీం మీడియాతో మాట్లాడింది.. హీరోయిన్ శ్రుతి పులారి మాట్లాడు తూ మొదటి సినిమాకే ఇంత మంచి హీరోయిన్ క్యారెక్టర్ అందులోసింగిల్ క్యారెక్టర్ మూవీ చేసే అవకాశం రావటం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఈసినిమా 5 భాషల్లో విడుదల అవుతోందని, సనిమా విడు దలకు ముందే ఇలా ఎన్నో అవార్డు లు గెలుచుకోవటం అద్భుతంగా ఉందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ శ్రీధర్, బాణాలకు ధన్య వాదాలు అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతమ్‌కుమార్. సిప మాట్లా డుతూ, ఎస్కేప్ సినిమా కొత్త తరహా షూటింగ్‌విధానంలో కేవలం పది రోజుల్లో షూటిం గ్ పూర్తిచేసుకుని త్వరలోరిలీజ్‌కు సిద్ధంగా ఉందన్నారు. ఈ సినిమాను చాలా ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేశామని తెలిపారు. అలాగే ఈసినిమాకు పనిచేయటం మంచి అనుభూతి అని, తనకే ఈ అవకాశం ఇచ్చినందుకు దర్శకుడు శ్రీధర్‌కు థాంక్స్ అన్నారు. కార్యక్రమలో కెమెరామెన్ అభిషేక్ మాతురి, ఎడిటర్ భాస్కర్‌సాయి, కోడైరెక్టర్ సురేష్ కుశనపెల్లి, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్య నారాయణ తదితరులు మాట్లాడారు.



# మోహన్ కృష్ణ 'గ్యాంగ్‌లీడర్'

జై యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి క్రియేషన్స్ సమర్పణలో యస్.యం.కె ఫిల్మ్స్ పతాకంపై మోహన్‌కృష్ణ, సౌజన్య, హరిణిరెడ్డి హీరో, హీరోయిన్లుగాశ్రీలక్ష్మణ్ దర్శకత్వంలోసింగూలూరి మోహన్ రావు నిర్మించిన చిత్రం మోహన్‌కృష్ణ గ్యాంగ్ లీడర్... అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని జూలై 7న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగాయూనిట్ మీడియాతో మాట్లాడింది.. సీనియర్ హీరో సుమన్, ప్రొడ్యూసర్ కౌనిసల్ సెక్రటరీ ప్రసన్నకుమార్,నిర్మాత తుమ్మల పల్లి రామసత్యనారాయణ, దర్గా చిన్నా (పహిల్వాన్), తెలంగాణ ఫిలిం చాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ , నిర్మాత లక్ష్మీపతి, దిల్ రమేష్, గీతా సింగ్, సింగ్ సాంగ్ సూర్య, జగదీశ్వర్, మమత తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సీనియర్ హీరో సుమన్ మాట్లా



డుతూ, మా అమ్మగారు ఎంతోమంది పేద విద్యార్థులకు తన సొంత ఖర్చుతో చదువు చెప్పిందన్నారు. మా తల్లి దండ్రులు చేసిన పుణ్యం ఒక ఎత్తయితే , నన్ను నమ్మి నాకు సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతల పుణ్యమే నన్ను ఇండస్ట్రీలో నిలబెట్టేలా చేసిందన్నారు. ఈచిత్ర దర్శకుడు కథ చెప్పగానే నాకు చాలా బాగా నచ్చిందన్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్న ఒక బర్నింగ్ టాపిక్‌పై నా క్యారెక్టర్ ఉంటుందన్నారు. రైతు పాత్రలో నటించటం ఆనందంగా ఉందన్నారు. రైతు లేనిదేదేశం లేదన్నారు. చిరంజీవి అభిమాని అయిన మోహన్‌కృష్ణ ఇందులో హీరోగా నటించాడని అన్నారు. మంచి కాన్సెప్ట్‌తో తీసిన ఈసినిమాను అందరూఫ్యామిలీతో వచ్చి చూసేవిధంగా తీయటం జరిగిం దన్నారు. చిరంజీవి నటించిన గ్యాంగ్‌లీడర్ టైటిల్‌తో వస్తున్నఈచిత్రాన్ని మెగా అభిమానులు , పవన్ అభిమానులు అందరూ కూడ ఈసినిమాను చూసి బిగ్‌హిట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో హీరో మోహన్‌కృష్ణ, చిత్ర దర్శకుడు శ్రీలక్ష్మణ్, దర్గా చిన్నా, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్‌అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్య నారాయణ, నటుడు ప్రసన్నకుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గిరి, నటి మమతా రెడ్డి మాట్లాడారు.

# 'నారాయణ అండ్ కో' ట్రైలర్



యంగ్ హీరో సుధార్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారాయణ అండ్‌కో.. జూన్30న విడుదల కానుంది.. చిన్నా పాపిశెట్టి దర్శకత్వం వహిస్తు న్నారు..పాపిశెట్టి ఫిల్మ్స్ ప్రొడక్షన్స్ , సుఖ మీడియా బ్యానర్ల పై పాపిశెట్టి బ్రదర్స్ తోకలిసి సుధా కర్ కూడ ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. ఈ సినిమా ట్రైలర్‌ను హీరో విశ్వక్ సేన్ విడుదల చేశారు.. నారాయణ కుటుంబంలోని పాత్రలన్నీ చాలా వినోదాత్మకంగా తీర్చిదిద్దారు . ట్రైలర్ లో చెప్పినట్టు నారాయణ అండ్ కో అన్ లిమిటెడ్ ఫన్ అందించింది.. ట్రైలర్ చివర్లో పిల్లి బొమ్మ చుట్టూ నడిపిన సన్ని వేశాలు హిలేరియస్ కామెడీని అందించాయి. సుధాకర్ కోమాకుల తనదైన టైమింగ్‌తో ఆకట్టు కున్నారు. దేవి ప్రసాద్, ఆమని పాత్రలు కూడ మంచి వినో దాన్ని పంచాయి.

## భారత్-అమెరికా మధ్య సద్దుమణిగిన వాణిజ్య వివాదాలు

**వాషింగ్టన్, జూన్ 23:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరు దేశాల మధ్య ఉన్న ఆరు ప్రధాన వాణిజ్య వివాదాలకు పరిష్కారం దొరికింది. ఈ మేరకు ఉభయ దేశాల మధ్య సయోధ్య కుదిరినట్లు అగ్రరాజ్య వాణిజ్య ప్రతినిధి కేథరిన్ టాయ్ స్వయంగా ప్రకటించారు. దీన్ని ‘ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటిఒ)’ కు నివేదిస్తే పరిష్కార ప్రక్రియ పూర్తవుతుంది. మరోవైపు అమెరికా నుంచి దిగుమతి అవుతున్న 28 వస్తువులపై గతంలో విధించిన ‘ప్రతీకార సుంకాన్ని’ కూడా తొలగించేందుకు భారత్ అంగీకరించినట్లు టాయ్ ప్రకటించారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే స్టీల్, అల్యూమినియంపై అగ్రరాజ్యం 2018లో జాతీయ భద్రత పేరిట వరుసగా 25శాతం, 10శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. దీనికి ప్రతిగా భారత్ 2019 జూన్‌లో అమెరికా నుంచి భారత్‌కు వచ్చే 28 వస్తువులపై సుంకం మోపింది. శనగలు, కొన్ని రకాల పప్పులు, బాదం, అక్రోటుకాయలు, యాపిల్, బోరిక్ యాసిడ్, వైద్య పరీక్షల్లో వినియోగించే రీఏజెంట్ల వంటివి భారత్ సుంకం విధించిన వస్తువుల జాబితాలో ఉన్నాయి. సుంకాన్ని తొలగించాలన్న భారత్ నిర్ణయం వల్ల అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు విస్తరిస్తాయని కేథరీన్ అన్నారు. కొన్ని అంశాల్లో రెండేళ్లుగా నెలకొన్న ద్వైపాక్షిక వాణిజ్య సమస్యలకు తాజా సయోధ్యతో పరిష్కారం లభించినట్లయిందని పేర్కొన్నారు. ఫలితంగా ఇరు దేశాల ఆర్థిక, వాణిజ్య బంధాలు బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని అవకాశాల కోసం భారత్‌తో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. భారత్ నుంచి కొన్ని హాట్-రోల్డ్ కార్బన్ స్టీల్ ఫ్లాంట్ ఉత్పత్తులపై కౌంటర్‌వైలింగ్ చర్యలు, సోలార్ సెల్‌స, మాడ్యూల్స్‌కు సంబంధించిన అంశాలు, పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించిన చర్యలు, ఎగుమతి సంబంధిత చర్యలు, ఉక్కు-అల్యూమినియం ఉత్పత్తులపై చర్యలు, అదనపు సుంకాలు వంటివి తాజాగా పరిష్కారమైన ఆరు కీలక వాణిజ్య వివాదాల్లో ఉన్నాయి. భారత్ ఎగుమతుల రంగానికి ఊతమిస్తూ తీసుకున్న పలు చర్యలపై అమెరికా డబ్ల్యూటిఒలో ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన డబ్ల్యూటిఒ వివాద పరిష్కార ప్యానెల్, భారత్ విధానాలు అంతర్జాతీయ వాణిజ్య నిబంధలతో పొసగడం లేదని చెప్పింది. వాణిజ్యం విషయంలో ఏదైనా సభ్యదేశం తీసుకున్న నిర్ణయం అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు భావిస్తే డబ్ల్యూటిఒలో ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది. అక్కడ వెలువడిన తీర్పుతో ఏదైనా పక్షం సంతృప్తి చెందనట్లయితే, డబ్ల్యూటిఒ అప్పిలేట్‌కు వెళ్లొచ్చు. కానీ సభ్యదేశాల్లో వివాదాల కారణంగా గత కొన్నేళ్లుగా అప్పిలేట్ బాడీ పనిచేయడం లేదు. ఇప్పటికే పలు వివాదాలు ఇక్కడ పెండింగ్‌లో ఉన్నాయి.

## మైనార్టీ హక్కులపై మోడీకి యుఎస్ మీడియా ప్రశ్న!

**వాషింగ్టన్, జూన్23:** అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ శ్వేతసౌధంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్యం, మైనారిటీ హక్కులు, భావప్రకటన స్వేచ్ఛ ఈ సమయంలో చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా యూఎస్ మీడియా అడిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో ద్వైపాక్షిక చర్చల అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీకి మీడియా నుంచి ప్రశ్న ఎదురైంది. మైనారిటీల హక్కులను మెరుగుపరచడానికి భారత్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది? అని ఓ పాత్రికేయుడు ప్రశ్నించారు. దానికి ప్రధాని బదులిస్తూ మీరు అడిగిన ప్రశ్న నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మనమంతా ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ప్రజాస్వామ్యం మన రక్తంలో నిండిపోయింది. దానినే మనం శ్వాసిస్తున్నాం. అది మన రాజ్యాంగంలోనే ఉంది. మానవ విలువలు, హక్కులు లేకపోతే ప్రజాస్వామ్యం అనేదే ఉండదు. మనం ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నప్పుడు వివక్ష అనే ప్రశ్నే ఉండదు అని ప్రధాని స్పష్టం చేశారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదం మీదే తమ ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. మతం, కులం, వయసు, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. శ్వేతసౌధం సమావేశానికి ముందు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా మైనారిటీ హక్కుల గురించి మాట్లాడారు. నేను ప్రధాని మోడీతో మాట్లాడితే భారత్‌లోని మైనారిటీ హక్కుల గురించి ప్రస్తావిస్తాను. వారి హక్కులను పరిరక్షించలేకపోతే భారత్ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉంది. మోడీతో సమావేశమైన వేళ బైడెన్ ప్రస్తావించడానికి అర్హమైన అంశమిది అని అన్నారు. ఈ సందర్భంగా ఒబామా మరో వ్యాఖ్య కూడా చేశారు. మిత్రదేశాలతో మానవహక్కుల అంశం గురించి మాట్లాడటం క్లిష్టతరమని అన్నారు.



## వైట్‌హౌస్‌లో నీతా అంబానీ చీరకట్టులో ప్రత్యేక ఆకర్షణ

**వాషింగ్టన్, జూన్23:** భారత ప్రధాని నరేంద్రమోడీ అమెరికా పర్యటన సందర్భంగా వైట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన స్టేట్ డిన్నర్‌కు ఇరు దేశాల ప్రముఖులు హాజరయ్యారు. బిజినెస్, టెక్, ఫ్యాషన్, వినోద రంగాలకు చెందినవారు అందులో ఉన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భారత్, అమెరికాల మధ్య ఉన్న స్నేహ బంధాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు భారత ప్రధాని నరేంద్రమోడీ. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్. మరోవైపు భారత అపరకుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, ఆయన సతీమణి నీతా అంబానీలు అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా చీరకట్టులో హాజరైన అందరి దృష్టిని ఆకర్షించారు నీతా అంబానీ. వారిపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ముకేశ్ అంబానీతో పాటు వైట్‌హౌస్‌కు వెళ్లిన నీతా అంబానీ తన సంప్రదాయ చీరతో పాటు, మల్టీ లేయర్ ముత్యాల నెక్లెస్ ధరించారు. వైట్‌హౌస్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా హాజరైన అంబానీ దంపతులపై ప్రశంస జల్లు కురుస్తోంది. భారతీయ రోల్ మోడల్స్ అంటూ ఓ ట్విట్టర్ యూజర్ రాసుకొచ్చారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్ ప్రధాని గౌరవార్థం వైట్‌హౌస్‌లో సౌత్‌లాన్ పెవిలియన్‌లో స్టేట్ డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముకేశ్ అంబానీ దంపతులతో పాటు ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్, ఆయన సతీమణి అంజలి పిచాయ్ హాజరయ్యారు. వ్యాపార దిగ్గజాల్లో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ ఉన్నారు. భారతీయ అమెరికన్ చట్టసభ సభ్యులు ప్రమీలా జయపాల్, శ్రీ తానేదార్, రో ఖన్నా, అమీబెరా, రాజా కృష్ణమూర్తి కూడా హాజరయ్యారు. అలాగే అతిథుల జాబితాలో మానవహక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్‌కింగ్ 3, టెన్నిస్ లెజెండ్ బిల్లీ జీన్ కింగ్, చిత్ర నిర్మాత ఎం.నైట్ శ్యామలన్, ఫ్యాషన్ డిజైనర్ రాల్ఫ్ లారెన్, గ్రామీ అవార్డు గ్రహీత జాషువా బెల్ హాజరయ్యారు. ఈ స్టేట్ డిన్నర్‌లో బైడెన్ కుటుంబ సభ్యుల్లో హంటర్ బైడెన్, యాష్లే బైడెన్, నవోమీ బైడెన్ నీల్ హాజరయ్యారు. భారత ప్రధాని మోడీకి లంచ్ ఏర్పాటు చేయనున్న అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలాహ్యారిస్ హాజరయ్యారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్, విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు.



## ప్రధానిమోడీతో షేక్‌హ్యాండ్‌కు అమెరికా ఎంపిల పోటీ

**వాషింగ్టన్, జూన్23:** అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు భారత ప్రధాని నరేంద్ర మోడీతో కరచాలనం చేసేందుకు పోటీ పడ్డారు. ప్రధాని అమెరికన్ చట్ట సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. సభలోకి వస్తున్న క్రమంలో దారి పొడవునా సభ్యులు నిలుచుని మోడీతో చేతులు కలిపారు. ప్రధాని ఎంతో ఉత్సాహంగా ప్రతి ఒక్కరికీ షేక్‌హ్యాండ్ ఇచ్చి నవ్వుతూ పలకరించారు. ఏ క్షణంలోనూ ప్రధానిలో ఎనర్జీ తగ్గలేదు. అనంతరం కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రధాని చేసిన ప్రసంగానికి సభ్యుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. భారతీయ మూలాలు కలిగిన సంతతి అమెరికాలో గణనీయంగా ఉండడం వల్ల ప్రధాని కొనియాడారు. అమెరికాలో లక్షలాది మంది మూలాలు భారత్‌తో ముడిపడి ఉన్నాయి. అందులో కొందరు ఈ సభలో ఆసీనులై ఉన్నారు అని ప్రధాని పేర్కొన్నారు. సభాధ్యక్ష స్థానం పక్కనే కూర్చున్న అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ గురించి ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు.
కమలాహ్యారిస్ సాధించిన గొప్ప విజయాన్ని గుర్తు చేస్తూ భారతీయ మూలాలు కలిగిన అమెరికా ఉపాధ్యక్ష స్థానాన్ని అలంకరించిన తొలి మహిళగా పేర్కొన్నారు. సమోసా కాకస్ ఇప్పుడు ఈ సభలో పరిమళిస్తోంది. ఇది ఇంకా వృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను. భారతీయ వంటల పూర్తి వైవిధ్యాన్ని ఇక్కడకు తీసుకురావాలి అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. భారతీయ మూలాలు కలిగిన అమెరికన్ చట్ట సభ్యుల బృందాన్ని సమోసా కాకస్ అని పిలుస్తుంటారు.



## భారత్‌లో చొరబాటుకు యత్నం

### నలుగురు మిలిటెంట్లను మట్టుబెట్టిన భద్రతా దళాలు

**జమ్మూ,కశ్మీర్, జూన్23:** పాక్ ఆక్రమిత కశ్మీర్ నుంచి భారత్‌లోకి ప్రవేశించేందుకు యత్నించిన నలుగురు ఉగ్రవాదులను నేడు భద్రతా దళాలు మట్టుబెట్టాయి. కుప్వారా వద్ద జరిగిన ఈ ఆపరేషన్‌ను భారత సైన్యంలోని చినార్ కోర్ దళాలు, జమ్ముకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించాయి. దాదాపు వారం వ్యవధిలో ఇదే ప్రాంతంలో జరిగిన రెండో ఆపరేషన్ ఇది. ఈ ఎన్‌కౌంటర్ సరిహద్దుకు అత్యంత సమీపంలో మచిల్ సెక్టార్ వద్ద చోటు చేసుకుంది. సరిహద్దుకు అవతల ఉగ్రవాదుల కదలికలను గుర్తించడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. ముష్కరులు భారత్‌లోకి ప్రవేశించేందుకు యత్నించే క్రమంలో కాలా జంగిల్ వద్ద ఎన్‌కౌంటర్ మొదలైంది. ఈ ఘటనలో నలుగురు ఉగ్రవాదులు మరణించారు. జూన్ 16న ఇదే జిల్లాలోని జుమగుండ వద్ద జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అయిదుగురు ఉగ్రవాదులను సైన్యం మట్టుపెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఇక్కడ రోజుల వ్యవధిలోనే తొమ్మిది మంది ఉగ్రవాదులను సైన్యం హతమార్చినట్లయింది.

## పిఎం ఆవాస్‌యోజన దళితుల ఇళ్లు కూల్చివేత

### ధర్నాకు దిగిన ఎంపి మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్

**భోపాల్, జూన్ 23:** బిజెపి హయాంలో దళితులపై అరాచకం మరింతగాపెరిగిపోయిందని, దళితుల ఇళ్లను ధ్వంసంచేసారని ఎఐసిసి ప్రదాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ధ్వజమెత్తారు. కుటుంబాలు కూలిపనులకువెళ్లిన సమయంలో వారిఇళ్లను ఎలాంటి ముందస్తు సమాచారంలేకుండాధ్వంసంచేసారని పిఎం ఆవాస్‌యోజన కింద నిర్మించిన ఇళ్లను కూడా కూల్చివేసారని ఆమె ఆరోపించారు. మధ్యప్రదేశ్‌ప్రజలు బిజెపి ప్రభుత్వానికి ఈకుట్రలు, ఘోరాలపై సరైన సమాధానం చెపుతారని, రాష్ట్రంలో దళితులు, గిరిజనులు నిరుపేదలపై దాడులు పెరిగిపోయాయని ఆమె ఆరోపించారు. ముందురోజు మధ్యప్రదేశ్ ప్రభుత్వం సాగర్ జిల్లాలో పది ఇళ్లను కూల్చివేసింది. మొత్తం పదిఇళ్లలో ఏడు ఇళ్లను పిఎం ఆవాస్ యోజన కింద నిర్మించినవే ఉన్నాయి.



అధికారులు మాత్రం వీటిని అటవీ భూముల్లోనిర్మించారని చెపుతున్నారు. రాజ్యసభ ఎంపి దిగ్విజయ్‌సింగ్ ప్రభుత్వ చర్యలకు నిరసనగా ధర్నాకు దిగారు. దీనితో సాగర్ జిల్లా కలెక్టర్ దీపక్ ఆర్య, ఎస్‌ఫి అభిషేక్ తివారి ఇతర అధికారులు విధిగా క్షమాపణలు చెప్పాలని, కూల్చివేసిన బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయం ఏమిచెపుతారని ఆరోపించారు. బుల్‌డోజర్లసాయంతో ఈ పదిఇళ్లను కూల్చివేసినట్లు తనకు సమాచారం అందిందని, పోలీసుల రక్షణతో రాపూరా గ్రామంలో అధికారులు ఈదుశ్చర్యకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఏచట్టంపరిధిలో ఈ ఇళ్లను పిఎం ఆవాస్‌యోజన కింద నిర్మించినవాటిని కూల్చివేసారని ఆరోపించారు. దళితుల ఇళ్లను కూల్చివేయడంపై బిఎస్‌పి అధినేత్రి మాయావతి కూడా ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్‌లో బుల్‌డోజర్ రాజకీయాలు ప్రారంభం అయ్యాయని, ఇళ్లు, పాఠశాలలను టార్గెట్‌చేసుకున్నారని, నిరుపేదల ఇళ్లను ఇపుడు కూల్చివేయడంప్రారంభించారన్నారు. పిఎం స్కీంలో నిర్మించిన ఇళ్లనే కూల్చివేయడం ఎంతో సిగ్గుచేటని ఆమె పేర్కొన్నారు.

# ‘టైటాన్’ అన్వేషణ విషాదాంతమే!



## జలాంతర్గామి విచ్ఛిన్నంతో ఐదుగురు సాహసయాత్రికులూ మృతి

**బోస్టన్, జూన్ 23:** టైటానిక్ శిథిలాల సందర్శనకు కొందరు ఔత్సాహికులు చేసిన సాహసం విషాదాంతమైంది. కొన్ని గంటల్లోనే తిరిగి వస్తామని భావించిన ఆ ప్రయాణికుల కల చెదిరిపోయింది. వేల అడుగుల లోతులోకి వెళ్లిన ఐదుగురు సాహసప్రియులు, జలాంతర్గామి విచ్ఛిన్నం కావడంతో తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ఇది ఎలా జరిగిందో ఒక సారి పరిశీలిస్తేసముద్ర గర్భంలో సుమారు 13వేల అడుగుల లోతులో ఉన్న టైటానిక్ శిథిలాలను చూసి వచ్చేందుకు టైటాన్ మినీ జలాంతర్గామికి సుమారు ఏడు గంటలు పడుతుంది. బ్రిటన్ కాలమాన ప్రకారం ఆదివారం ఉదయం 8 గంటలకు టైటాన్ తన ప్రయాణాన్ని ప్రారంభించాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరింది. అలా వెళ్లి 1.45 గంటల తర్వాత ఉపరితలంపై ఉన్న కమ్యూనికేషన్ వ్యవస్థతో టైటాన్ తన సంబంధాలను కోల్పోయింది. సాయంత్రం 7 గంటల వరకు నీటి ఉపరితలానికి తిరిగి చేరుకోవాల్సి ఉండగా అలా జరగలేదు. ఈ ప్రయాణాన్ని పర్యవేక్షిస్తున్న ఉపరితలంపై ఉన్న పోలార్ ప్రిన్స్ నౌక, టైటాన్ ఆచూకీ లభించడం లేదనే విషయాన్ని రాత్రి 9.30 గంటలకు అమెరికా కోస్ట్ గార్డుకు తెలియచేసింది. దీంతో యుఎస్ కోస్టుగార్డ్ ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ మొదలైంది. సోమవారం ఉదయం రంగంలోకి దిగిన అమెరికా, కెనడా విమానాలు, నౌకలతోపాటు ఇతర ప్రైవేట్ నౌకలు కూడా రెస్క్యూలో పాల్గొన్నాఇయ. సోనార్ బాయిస్ల సహాయంతో నీటి అడుగున అన్వేషణ కొనసాగించాయి. 4వేల మీటర్ల లోతులో పర్యవేక్షించే సామర్థ్యం వీటికి ఉంది. మంగళవారం మధ్యాహ్నం తాము కడూఆ రెస్క్యూలో సాయం చేస్తామని ఫ్రాన్స్ ప్రకటించిది. అత్యంత లోతుకు వెళ్లగలిగే అటలాంటే రోబో దోహదపడుతుందని తెలిపింది. అదే రోజు సముద్ర గర్భంలో కొన్ని శబ్దాలను కెనడా ఎయిర్‌క్రాఫ్ట్ గుర్తించింది. ప్రతి 30 నిమిషాలకు ఒకసారి ఇవి వినిపిస్తున్నట్లు చెప్పింది. బుధవారం రెస్క్యూ ఆపరేషన్ మరింత ముమ్మరమైంది. అమెరికా కోస్ట్‌గార్డ్‌తో పాటు యుఎస్ నేవీ, కెనడా కోస్ట్ గార్డ్, ఓషన్‌గేట్ సిబ్బంది కూడా ఆపరేషన్‌పై పట్టుసాధించాయి. అదే రోజు సముద్రగర్భంలో మళ్లీ కొన్ని శబ్దాలు వినిపిస్తున్నట్లు గుర్తించారు. ఆ ప్రాంతానికి ఆర్‌ఒవిను తరలించి గాలింపు చేపట్టారు. అదే రోజు సాయంత్రం ఫ్రాన్స్ రోబో కూడా రెస్క్యూట ప్రదేశానికి చేరుకుంది. గురువారం ఉదయానికి రెస్క్యూ ఆపరేషన్ కీలక ఘట్టానికి చేరుకుంది. మినీ జలాంతర్గామిలో ఉన్న ఆక్సిజన్ కొన్ని గంటలకే సరిపడా ఉండడంతో ప్రపంచమంతా ఈ ఆపరేషన్‌పై ఉత్కంఠ నెలకొంది. మధ్యాహ్నం 12 గంటలకు రెండు ఆర్‌ఒవిలను రంగంలోకి దించారు. కొంత సేపటికి రెస్క్యూ ప్రాంతానికి వైద్యుల బృందంతో కూడిన కెనడా నేవీ నౌక చేరుకుంది. సెర్చ్ చేస్తున్న ప్రాంతంలోనే శకలాలు కనుగొన్నామని 3.48 గంటలకు అమెరికా కోస్ట్‌గార్డ్ వెల్లడించింది. అనంతరం మరికొన్ని గంటలకు మీడియా సమావేశం నిర్వహించి, టైటాన్ విచ్ఛిన్నం కావడంతో అందులోని ఐదుగురు ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని ప్రకటించింది.
మినీ జలాంతర్గామి తోక భాగంతో పాటు ల్యాండింగ్ ఫ్రేమ్‌లు లభ్యం కావడంతో అది విచ్ఛిన్నమైందనే నిర్ధారణకు వచ్చామని తెలిపింది. అయితే అందులో ఐదుగురి శరీర భాగాలకు సంబంధించి మాత్రం ఎటువంటి ఆచూకీ లభించలేదు. టైటాన్ మినీ జలాంతర్గామిలో ఓషన్‌గేట్ సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి స్టాక్టన్ రష్, ఆయనతో పాటు వెళ్లిన షెహ్‌జాదా దావూద్, సులేమాన్ దావూద్, హామీష్ హార్డింగ్, పాల్ హెన్రీలు ప్రాణాలు కోల్పోయినట్లు ‘ఓషన్‌గేట్ ఎక్స్‌పెడిషన్స్’ కూడా ప్రకటించింది.

## 2050 నాటికి 130 కోట్ల మందికి డయాబెటిస్!

**న్యూఢిల్లీ, జూన్ 23:** ప్రపంచవ్యాప్తంగా 2050 నాటికి మధుమేహంతో బాధపడుతున్న వారి సంఖ్య రెట్టింపు అవుతుందని పరిశోధకులు తెలిపారు. ఫలితంగా లక్షలాది మందికి ప్రమాదకర రుగ్మతల ముప్పు పెరగనుందని పేర్కొన్నారు. 2021లో 52.9 కోట్ల మంది డయాబెటిస్ బాధితులు ఉన్నారని లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన కథనంలో పరిశోధకులు తెలిపారు. ఈ సంఖ్య 2050 నాటికి 130 కోట్లు దాటుతుందని అంచనా వేశారు. వీరిలో చాలా మంది అధిక బరువుతో సంబంధం ఉన్న టైప్-2 డయాబెటిస్‌తో బాధపడతారని తెలిపారు. ‘అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య’ అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి పది మంది వయోజనుల్లో ఒకరు డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. 2021లో ఈ రుగ్మత కారణంగా 67 లక్షల మరణాలు సంభవించాయి. డయాబెటిస్ నివారణ కోసం పటిష్ట చర్యలు చేపట్టకపోతే, ప్రపంచంపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని పరి శోధనలో కీలక



పాత్ర పోషించిన యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌కు చెందిన పరిశోధకుడు కెన్యిన్ లియేన్ ఓంగ్ తెలిపారు. జాతి వివక్ష, ఆర్థిక అసమానతలకు పరిష్కారం కనుగొనడం డయాబెటిస్ నివారణలో చాలా కీలకమని లాన్సెట్‌టలో ప్రచురితమైన మరో వ్యాసంలో పరిధకులు పేర్కొన్నారు. అల్ప, మధ్యాదాయ దేశాల్లో ఈ రుగ్మతతో బాధపడే వారి సంఖ్య అత్యధికంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. దీనికి కచ్చితమైన పరిష్కారమేమీ లేదని ఓంగ్ పేర్కొన్నారు. డయాబెటిస్ సమస్య ఎప్పటికీ ఉంటుందని, త్వరలో గుర్తించి సరైన జాగ్రత్తలు తీసుకోవడంపైనే రుగ్మతను నియంత్రించడం ఆధారపడి ఉంటుందని తెలిపారు.



## దావూదీ బోహ్రా ముస్లింలతో మోడీకి ప్రత్యేక బంధం

### ఈజిప్టు కైరోలోని మసీదు సందర్శన అంతరార్థం ఇదే!

**కైరో, జూన్ 23:** ఈజిప్టుపర్యటనలోభాగంగా ప్రధానిమోడీ వెయ్యేళ్ల చరిత్ర కలిగిన ఇమామ్ ఆల్ హాకీమ్ బి అమిర్ అల్లా మసీదును సందర్శించడం భారత్‌లోని దావూదీ బోరా ముస్లింలతో ఉన్న సంబంధాలను స్పష్టంచేస్తుందని అంతేకాకుండా భారత్‌లో ముస్లింలతో ఉన్న బంధాన్ని స్పష్టం చేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈజిప్టు ప్రభుత్వ పర్యాటకశాఖ ప్రకటన ప్రకారం ఈ మసీదు ఆధునీకరణ పనులు ప్రారంబించారు. ఆరేళ్ల సమయం పడుతుందని ప్రభుత్వం ప్రకటించింది. కైరో ఇస్లామిక్ పవిత్ర ప్రాంతాలకు పర్యాటకులను ఎక్కువ ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. ఈ పనులు దావూదీబోరా తెగకు చెందిన ముస్లింలే నిధులు సమకూరుస్తున్నారు. ఈ తెగకు చెందిన ముస్లింలనే భారత్‌లో ప్రధానిమోడీ కలుసుకుని వారికి ధన్యవాదాలు తెలిపారు. శాంతికాముకులని, గుజరాత్‌ఎన్నికల్లో ఇతోధిక సాయం అందించారని, చట్టాలను గౌరవించే ప్రముఖులని మోడీ వారిని కొనియాడారు. దావూదీ బోరా ముస్లింలకు ఈ మసీదును ఎంతో పవిత్రంగా భావిస్తుంటారు. భార్‌లోని గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, సైరత్‌ప్రాంతాల్లో వీరు ఎక్కువగా ఉన్నారు. దావూదీ బోరా ముస్లింలతో మోడీకి సుదీర్ఘ బంధం ఉంది. 2011లో గుజరాత్ సిఎంగా ఉన్న సమయం లోనే ఈ తెగకు చెందిన నేతలను ఆహ్వానించి సత్కరించారు. స్యేద్నా బుర్హనుద్దీన్ శతజయంతి వేడుకల్లో వీరిని సత్కరించారు. అలాగే ముంబ యిలోని సైఫీ అకాడమీని ప్రారంభించారు. ముంబయ నగరంలోని మారోల్‌ప్రాంతంలో ఈ అకాడమీ దావూదీ బోహ్రా ముస్లింలు ఏర్పాటుచేసారు.

## ఇప్పటికీ మించిపోలేదు.. పెళ్లిచేసుకో నాయనా!!

### రాహుల్ గాంధీకి ఆర్జేడీ లాలూప్రసాద్ హితోక్తులు

**పాట్నా,జూన్ 23:** విపక్ష మహాకూటమితొలిభేటీలో ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. సమావేశానికి వచ్చిన ఆర్జేడీ సుప్రీమో లాలూప్రసాద్‌యాదవ్ రాహుల్ గాంధీనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. పెళ్లిచేసుకోండి అంటూ సూచన ఇచ్చారు. దీనిపై రాహుల్ గాంధీ పెద్దగా నవ్వి ఊరుకున్నారు. నామాట వినండి పెళ్లిచేసుకోండి, మీ తల్లిగారు మీరు పెళ్లిచేసుకోకపోవడంపై ఆందోళనగా ఉన్నారని రాహుల్‌తో లాలూ ప్రసాద్ అన్నారు. ఒక తండ్రి తరహాలో గాంధీని సున్నితంగా మందలించిన లాలూ అనేకసార్లు తాను పెళ్లిచేసుకోమని రాహుల్‌కు చెప్పానని ఆయన మాట వినడంలేదని, ఆయన తల్లి సోనియాగాంధీ రాహుల్ పెళ్లిచేసుకుంటే చూడాలని ఎంతో ఉత్కంఠగా ఉన్నారని అన్నారు. రాహుల్ లాలూ వ్యాఖ్యలకు స్పందిస్తూ ఇపుడు మీరు చెప్పారు. ఇక అయిపోతుంది లెండి అంటూ నవ్వారు. దీనితో సమావేశంలో పాల్గొన్న నేతలందరూ కూడా ఘొల్లున నవ్వారు. మీ పెళ్లి బారాత్‌లో పాల్గొనాలని ఎంతో ఆసక్తితో చూస్తున్నట్లు లాలూ ప్రసాద్ పేర్కొన్నారు. మోడీ కుర్తాకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పొట్టిచేతుల చొక్కాలు వేసుకోవడం అభినందనీయమని అన్నారు. భారత్‌జోడో యాత్రను నిర్వహించిన రాహుల్‌గాంధీని లాలూప్రసాద్ యాదవ్ ప్రశంసలతో ముంచెత్తారు. కాలినడకన దేశం చుట్టివచ్చిన రాహుల్‌ప్రజల సమస్యలతో మమేకం అయ్యారని పేర్కొన్నారు.




## బైక్‌ను ఢీకొన్న వాహనం ఐదుగురు అక్కడికక్కడే మృతి

**లక్నో, జూన్ 23:** ఉత్తరప్రదేశ్‌లో శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. షాజహాన్‌పూర్ జిల్లాలోని షాజహాన్ పూర్-లక్నో రహదారిపై ఓ బైక్ అకస్మాత్తుగా జారిపడిపోయింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న ఓ వాహనం బైక్‌పై వెళ్తున్న ఇద్దరు చిన్నారులతో సహా ఐదుగురిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. షేరా మౌ సౌత్ ప్రాంతంలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రఘువీర్ తన భార్య, మేనకోడలు, ఇద్దరు పిల్లలతో పాటు ఒక వివాహానికి హాజరై, తిరిగి వారందరినీ బైక్‌పై ఎక్కించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా, ఒక్కసారిగా బైక్ స్కిడ్ అయి అదుపుతప్పింది. షాజహాన్ పూర్-లక్నో రహదారిపై పడిపోవడం, అదే సమయంలో ఎదురుగా వస్తున్న వాహనం ఐదుగురిపై నుంచి దూసుకెళ్లిందని సిఒ అమిత్ చౌరాసియా తెలిపారు. ఆసుపత్రికి చేరుకునేలోపే.. ప్రమాదం జరిగిన వెంటనే వాహనం డ్రైవ్ చేస్తున్న డ్రైవర్ గాయపడిన వారిని అక్కడికక్కడే వదిలేసి పరారయ్యాడు. ప్రమాదాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందారని వైద్యులు చెప్పారు. మృతులు రఘువీర్ (34), అతని భార్య జ్యోతి(30), మేన కోడలు జూలీ, పిల్లలు అభి, కృష్ణగా గుర్తించినట్లు సిఒ అమిత్ చౌరాసియా తెలిపారు.

## ఒడిశా దుర్ఘటన - ఐదుగురు అధికారులపై రైల్వే బోర్డు వేటు

**భువనేశ్వర్, జూన్ 23:** ఇటీవలే ఒడిశాలో ఘోర ప్రమాదం చోటు చేసుకున్న విషయం విదితమే. బహనాగ వద్ద మూడు రైళ్లు ఒక్కదానినొకటి ఢీకొనడంతో పెను ప్రమాదం జరిగింది. ఇక ఈ ప్రమాదంలో వందల సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందారు. కాగా ఈ ప్రమాద ఘటనపై కుట్ర కోణంలో సిబిఐ విచారణ జరుపుతున్న విషయం విదితమే. ఇదిలా ఉండగా, ప్రమాదం జరిగిన మూడు వారాల తర్వాత అధికారులపై రైల్వే బోర్డు చర్యలకు తీసుకుంది. ఈ నేపథ్యంలో సౌత్ ఈస్టర్ రైల్వేస్‌కు చెందిన ఐదుగురు ఉన్నతాధికారులపై బోర్డు వేటు వేసింది.



సిగ్నలింగ్, ఆపరేషన్స్, సెఫ్టీ విభాగాలను చూసే ఈ అధికారులను ఇతర ప్రాంతాలకు బదలీ చేసింది. ఇక వేటుపడిన వారిలో ఖరగ్‌పూర్ డివిజనల్ రైల్వే మేనేజర్ శుజాత్ హష్మీ, ఎస్ఇఆర్ జోన్ ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ పిఎం సిక్దర్, ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ చందన్ అధికారి, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ డిబి కేసర్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎండి ఒవైసి ఉన్నారు. అయితే ఇది సాధారణ బదిలీల్లో భాగమేనని అధికారులు వెల్లడించారు. మరోవైపు ఒడిశా రైలు ప్రమాదం తర్వాత భారతీయ రైల్వేస్‌లో సిగ్నల్ జూనియర్ ఇంజినీర్‌గా పని చేస్తున్న అమీర్ ఖాన్, అతని కుటుంబం కనిపించకుండా పోయాడు. ఈ క్రమంలో సిబిఐ అధికారులు హడావిడిగా అతను ఉంటున్న ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఇంటికి తాళం ఉన్నది గమనించక, సీల్ వేసి మరీ వెళ్లడం విశేషం. ఆపై సోరోలోని తెంటెయ్ ఛక్‌లో ఉన్న బాహానాగా స్టేషన్ మాస్టర్ ఇంటికి సైతం సిబిఐ బృందం వెళ్లింది. అయితే ఈ వ్యవహారంలో మరో ఆసక్తికరమైన విషయం ఇప్పుడు బయటకు వచ్చింది. సిగ్నల్ జెఇ అయిన అమీర్ ఖాన్ బాలాసోర్ ప్రమాద ఘటన జరిగిన రీజియన్‌లోనే పని చేస్తున్నాడు. జూన్ 2వ తేదీ రాత్రి బాలాసోర్ రైలు ప్రమాద ఘటన జరగ్గా, రంగంలోకి దిగిన సిబిఐ సిగ్నల్ జెఇని రహస్య ప్రదేశంలోకి తీసుకెళ్లి మరీ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దర్యాప్తు సంస్థకు అతనిపై అనుమానాలు ఉన్నాయి. అందుకే నిఘా వేసింది. ఆ తర్వాతే అతను కుటుంబంతో సహా కనిపించకుండా పోయాడు.

## మాల్దీవుల మాజీ అధ్యక్షుడు రాజీనామా

**మాలే,జూన్ 23:** మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మహ్మద్‌నషీద్ అధికార పార్టీనుంచి వైదొలిగారు. ప్రభుత్వంతో ఏర్పడిన తీవ్రస్థాయి వివాదం నేపథ్యంలో కొంత మరోపక్క సెప్టెంబరులో రానున్న అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో నషీద్ అధికార పార్టీనుంచి వైదొలిగినటు ప్రకటించారు. మాల్దీవుల డెమొక్రాటిక్‌పార్టీకి తాను రాజీనామా చేసినట్లు స్పష్టం చేసారు. అయితే తాను పార్లమెంటు స్పీకర్‌గా మాత్రం కొనసాగుతానని తెలిపారు. ప్రస్తుత అధ్యక్షుడు ఇబ్రహీమ్ మహ్మద్ సోలీ చేతుల్లో ఓటమి తతర్వాత నషీద్ ఎండిపిని తరచూ విభేదిస్తూనే ఉన్నారు. దేశంలో సెప్టెంబరు 9వ తేదీ అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. నషీద్ మద్దతుదారులు ఒక కొత్త పార్టీని స్థాపించారు. డెమొక్రాట్స్ పేరిట ఏర్పాటుచేసిన ఈపార్టీ సోలిని అధ్యక్ష ఎన్నికల్లో సవాల్ చేస్తుందని అంచనా. 2018 అధ్యక్ష ఎన్నికల్లో సోలీ నషీద్‌ను ఓడించి పదవిని చేపట్టారు. ఉగ్రవాదంకేసులో శిక్ష కారణంగా నషీద్‌ను ఆఎన్నికల్లో బహిష్కరించారు. సోలీ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ కూడా నషీద్ ఆయనతో విభేదిస్తూ వచ్చారు. అధ్యక్ష ఎన్నికల కోసం ప్రాథమిక ప్రచారం ప్రారంభించిన సమయంలో నషీద్ సోలిపై ఘాటు విమర్శలు చేసారు. ఎన్నికల్లో రిగ్గింగ్‌చేసి గెలిచారని ఆరోపించారు. 2021లో నషీద్‌పై హత్యాయత్నం కూడా జరిగింది. దీనితో ఆయన జర్మనీలో చికిత్సకోసం ఐదునెలలు గడిపారు. మిలిటరీ తిరుగుబాటులో 2021లో ఆయన పదవిని కోల్పోయారు. ఉగ్రవాదం అభియోగాలపై 13 ఏళ్లపాటు జైలుశిక్ష విధించారు.
ఆ తర్వాత ఆయన వైద్య పరీక్షలనిమిత్తం బ్రిటన్‌కు వెళ్లి అక్కడే ఆశ్రయం పొందారు. 2018లో సోలీ ఎన్నికైన తర్వాత ఆయన మళ్లీ మాల్దీవులకు వచ్చారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.